


# మంగళ్ దీప్‌లో విమల్ వారి తొమ్మిది అతి చక్కని విమల్ చీరలు

విమల్ వారి నవరత్నాలు

సిల్క్ గ్రేస్
సిల్క్ క్రౌన్
సిల్క్ ఫెంటసి
సిల్క్ బ్రీజ్
సిల్క్ హేట్రిక్
సిల్క్ వేవ్
సిల్క్ రోజ్
సిల్క్ సైనషూర్
సిల్క్ జాయ్

VIMAL ®
A RELIANCE PRODUCT

**మంగళ్‌దీప్**

కోఠి, హైదరాబాద్. ఫోన్ 45786

ఆంధ్ర ప్రదేశ్‌లో అన్నిటికన్నా
పెద్దదైన విమల్ షోరూం

® is the registered trademark of Reliance Textile Industries Ltd.

Mudra/RTI/ 777 TEL

# మనలో మాట

ఆంధ్ర సచిత్ర వారపత్రిక నిర్వహించిన "విద్యార్థి లోకం' వ్యాసరచన పోటీ'కి అనుకున్న దాని కన్నా చాలా ఎక్కువ సంఖ్యలో వ్యాసాలు వచ్చాయి వాటన్నిటినీ పరిశీలించి ఫలితాలని వెలువరించడానికి కొంత ఆలస్యం అనివార్యం అయింది.

వ్యాసరచన పోటీలో ఎంతో ఉత్సాహాన్ని, ఆసక్తిని ప్రదర్శిస్తూ అసంఖ్యాకంగా విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనటం మిక్కిలి సంతోషకరమైన విషయం వారందరికీ మా కృతజ్ఞతాభినందనలు

పోటీకి వచ్చిన వ్యాసాల సంఖ్య నేటి విద్యార్థిలోకం ఎదుర్కొంటున్న సమస్యల తీవ్రతని సూచిస్తున్నదంటే అతిశయోక్తి కాదు

ఈ పోటీలో 5 వ తరగతి చదివే బాల బాలికల నుంచి వృత్తి కళాశాలల్లో ఉన్నత విద్య నభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులవరకూ పాల్గొని తాము ఎదుర్కొంటున్న సమస్యలని తమ రచనలలో చక్కగా ప్రతిబింబింప చేశారు నేటి విద్యా విధానంలోని అవకతవకలు, డొనేషన్‌లు, రిజర్వేషన్‌లు, విద్యాలయాలలో ముఖ్యమైన వసతులు లేకపోవటం, పరికరాల కొరత, కొంతమంది ఉపాధ్యాయుల నిర్లక్ష్యం, పాఠ్యపుస్తకాల కొరత, హాస్టళ్ళలోని అస్తవ్యస్త పరిస్థితులు, విద్యార్థులపై రాజకీయాల ప్రభావం, బోధనా సిబ్బంది కొరత, ప్రభుత్వ విధానాలవల్ల ఏర్పడే సమస్యలు మొదలైన ఎన్నో విషయాలని గురించి తమ వ్యాసాలలో చక్కగా చర్చించారు కొందరు విద్యార్థినీ విద్యార్థులు ఆ సమస్యలకి సరైన పరిష్కారాలు సూచించ లేకపోయినప్పటికీ మొత్తం మీద పోటీలో పాల్గొన్న వారంతా తమ సమస్యల పట్ల చక్కని అవగాహనని ప్రదర్శించారనే చెప్పవచ్చు అయితే అందరికీ అన్ని బహుమతులూ యివ్వడం సాధ్యంకాదు కాబట్టి వచ్చిన వాటిలో మూడింటికి మొదటి, రెండవ, మూడవ బహుమతులని, మరో 25 వ్యాసాలకి ప్రత్యేక బహుమతులని, అందజేయడం జరిగింది ఈ పోటీలో పాల్గొన్న వారందరికీ "ప్రత్యేక కానుక" ని పంపే ఏర్పాటు చేస్తున్నాము అది త్వరలోనే ఆయా రచయిత(త్రు)లకి అందుతుంది.

బహుమతి పొందిన వ్యాసాల ప్రచురణ ఈ వారం నుంచే ప్రారంభిస్తున్నాము వ్యాస రచయితల పేర్లని ఈ సంచికలోనే వేశాము

ఈ సంచికలో మొదటి బహుమతి పొందిన వ్యాసంతోపాటు మూడు ప్రత్యేక బహుమతులు పొందిన వ్యాసాలని వేస్తున్నాము

పై వారం రెండవ బహుమతి పొందిన వ్యాసాన్ని, ఆ పై వారం మూడవ బహుమతి నందుకున్న వ్యాసాన్ని ప్రచురిస్తాము ప్రత్యేక బహుమతులందుకున్న మిగిలిన వ్యాసాలని వీలువెంబట్టి వారానికి కొన్ని చొప్పున ప్రతివారం వేస్తాము

ఈ వారం దసరా సంచిక కాబట్టి మామూలు శీర్షికలతో పాటు దసరా ప్రత్యేక కార్టూన్‌లు, శక్తి ఆరాధనకి సంబంధించిన ప్రత్యేక వ్యాసం, ఫొటోలు, సినిమా శీర్షికలో ప్రత్యేక ఇంటర్వ్యూ, ఛాయా చిత్రాలు ప్రచురించాము.

**మా పాఠకులు, రచయిత (త్రు) లు, ఏజంట్లు, ప్రకటన కర్తలందరికీ దసరా శుభాకాంక్షలు అందజేస్తున్నాము.**


**ఆంధ్రసచిత్రవారపత్రిక**

వ్యవస్థాపకులు :
*దేశోద్ధారక కాశీనాధుని*
*నాగేశ్వరరావు పంతులుగారు*
స్థాపితం : 1908
**శివలెంక శంభుప్రసాద్**
సంపాదకుడు
[1938 1972]
శుక్రవారం 5-11 82
దుందుభినామ సం నిజాశ్వయుజ బ చవితి
*సంపుటము 75 సంచిక 10*
సంపాదకుడు :
**శివలెంక రాధాకృష్ణ**
*
ఆరు మాసాల చందా రు 42-90
పోస్టులో ఏడాది చందా రు 85 80
*ఆంధ్రపత్రిక కార్యాలయము*
**గాంధీనగరం, విజయవాడ-520 003**


## విషయానుక్రమణిక




## మనవి

సకాలంలో అందని కారణంగా ఈ వారం 'న్యూఢిల్లీ లేఖ' ప్రచురించలేకపోతున్నాము

విద్యార్థిలోకం వ్యాసరచన పోటీలో ప్రత్యేక బహుమతులు పొందిన సత్యవోలు శ్రీనివాసరావు (విశాఖపట్నం) కుమారి డి వి ఎస్ ఎన్ ఎస్ లక్ష్మి (హైదరాబాదు) తమ ప్రస్తుత చిరునామా వెంటనే తెలియజేయవలసిందిగా కోరుతున్నాము

— సం

## ధర్మోరక్షతి రక్షితః

8 10 82 సంచికలోని ధర్మోరక్షతి రక్షితః సీరియల్‌లోని విషయాలపై జయకుమార్ గారి ఉత్తరం, దానికి రచయిత సమాధానం చదివాక ఈ విషయంపై మరింత వివరణ తెలియవలసిన అవసరం ప్రతిపాఠకుడికీ ఉంది. రచయిత ఏ ప్రయోజనాన్ని ఆశించి ఈ నవల రాస్తున్నారో జ్ఞానం ఉన్న ప్రతిపాఠకుడు గమనించగలడు. 3000 సంవత్సరాల నుండి బ్రాహ్మణులు ఇతర వర్ణాలపై తాము సంపాదించిన ఆధిక్యతను ప్రస్తుతం కొంచెం కొంచెంగా కోల్పోవడం రచయితకు కన్నెర్ర కల్గించినట్లుగా ఉంది. వారు "సనాతన ధర్మపునరుద్ధరణ" అనే "ప్రతిక్రియాంశం"తో ఈ రచన చేస్తున్నట్లున్నారు. అందులో భాగంగా హరిజనులని బలిపశువులుగా వాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఏడుకొండలకి 50 మార్కులతో ఉద్యోగం వస్తే 70 శాతం వచ్చినా బ్రాహ్మణుడైన శ్రీరామ్‌కి ఉద్యోగం లేదని అంకెలగారడీ చేసి చూపించారు రచయిత. రచయితనే కాదు, హరిజనోద్ధరణ అని చెప్పుకునే ప్రతినాయకుడిని నేను అడుగుతున్న సూటి ప్రశ్న ఇది! 3000 సంవత్సరాల అగ్రవర్ణాల దోపిడీకి గురైన హరిజనులు 40 సంవత్సరాల రిజర్వేషన్‌ల చరిత్రలో వాళ్ళు సాధించిన ప్రగతి ఏమిటి? రిజర్వేషన్‌ల వలన వాళ్ళ అంటరానితనం ఎంత నిర్మూలించబడింది? పోనీ రిజర్వేషన్‌ల ద్వారా వాళ్ళ ప్రగతి గమనించుదాం. భారతదేశంలోని 22 రాష్ట్రాలు, 9 కేంద్ర పాలిత ప్రాంతాలలోనూ ఎంతమంది హరిజనుల ముఖ్యమంత్రులుగా ఉన్నారు? ఎంత మంది గవర్నర్‌లుగా ఉన్నారు? అంతెందుకు హరిజనోద్ధరణ తన ప్రధానధ్యేయం అని చెప్పుకొనే శ్రీవరిగంధి

# విద్యార్థిలోకం వ్యాసరచన పోటీ ఫలితాలు!

## మొదటి బహుమతి రు. 1000

కుమారి సులోచన ( కోడంగల్ )

## రెండవ బహుమతి రు. 750

శ్రీ పాట్నీడి నరేష్ కుమార్ ( కాకినాడ )

## మూడవ బహుమతి రు. 500

శ్రీ ఎం ఎస్ భాస్కర్ ( అల్లిగి )

### ఒక్కొక్కటి రు 150 వంతున 25 ప్రత్యేక బహుమతులు

1 కుమారి పర్వతనేని అన్నపూర్ణ ( మచిలీపట్నం )
2 కుమారి ఎస్ అనసూయాబాయి ( నిమ్మలపల్లి )
3 కుమారి కె అపర్ణ ( హైదరాబాదు )
4 కుమారి భండారు కృష్ణవేణి ( హైదరాబాదు )
5 కుమారి జి కవిత ( గన్నవరం )
6 శ్రీ ఎన్ ఎస్ కృష్ణ ( కడప )
7 కుమారి డి గాయత్రి ( విశాఖపట్నం )
8 కుమారి కాట్రగడ్డ తనూజ ( వేమూరు )
9 కుమారి ఎస్ నళిని ( గుంటూరు )
10 కుమారి ఇనగంటి పద్మావతి ( విజయనగరం )
11 శ్రీ ఎ బాలసుబ్రమణ్యం ( అనంతపురం )
12 కుమారి బి మధుబాల ( హైదరాబాదు )
13 కుమారి రాజామణి ( మంగళగిరి )
14 శ్రీ బి రాంబాబు ( భీమవరం )
15 కుమారి డి వి ఎస్ ఎన్ ఎస్ లక్ష్మి ( హైదరాబాదు
16 కుమారి జి వసుధ ( కోట, నెల్లూరు )
17 శ్రీ గాలిదేవర వర్రప్రసాద్ ( కాకినాడ )
18 శ్రీ ఎమ్ వి వంశీధర్ ( ఇల్లందు )
19 శ్రీ సి హెచ్ వెంకటరమణ ( గోదావరి ఖని )
20 కుమారి ఆర్ వైజయంతి ( హైదరాబాదు )
21 శ్రీ సత్యవోలు శ్రీనివాసరావు ( విశాఖపట్నం )
22 శ్రీ ఎం వి సుబ్రహ్మణ్యం ( విశాఖపట్నం )
23 శ్రీ జి శ్రీనివాసరావు ( బెల్లంపల్లి )
24 కుమారి జె సూర్యకుమారి ( రాజమండి )
25 కుమారి కె సీతామహాలక్ష్మి ( విజయవాడ )

అందరికీ మా అభినందనలు — సం

మంత్రివర్గంలో ఎంతమంది హరిజనులుకి ముఖ్యమైన మంత్రిత్వశాఖలను అప్పగించారు ? ఒకవేళ ఉన్నత స్థానాలలో హరిజనులు ఉంటే వాళ్ళను పదవిలో కొనసాగనిస్తున్నారా ? జగజ్జీవన్‌రాం ప్రధాని కాకుండా లోక్‌సభని రద్దు చేసింది ఎందుకు ? ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా దామోదరం సంజీవయ్యను కొనసాగకుండా చేసిన పరిస్థితులు ఏమిటి ? పై నా ప్రశ్నలకి నేను మీనుండి కాని, మరెవరి నుండికాని సమాధానం ఆశించడం లేదు ఎందుకంటే పై ప్రశ్నలకి కారణం 'హరిజనులు' కావడమే మీ నాలుగు గోడల మధ్య కూర్చొని అదే ప్రపంచం అని తలచి మీ ఇష్టం వచ్చినట్లుగా పుస్తకాలు రాసుకొని, వాటికి మీ ఇష్టం వచ్చిన రీతిలో పేర్లు పెట్టుకొని పంచములుగా, శూద్రులుగా ముద్రవేసి వాటిని చదవరాదని ఆంక్షలుపెట్టి, వాళ్లను నిరక్షరాస్యులుగా తయారుచేసి మీ పబ్బం గడుపుకొన్నారన్నది చారిత్రక సత్యం మీ బ్రాహ్మణ ఆధిక్యత సహించలేకేకదా, తమిళనాడులో ద్రవిడ ఉద్యమం మహోధృతంగా కొనసాగింది ! సూర్యనారాయణగారూ, చివరిగా ఒకమాట "భూమిలోంచి శివలింగాలు" "కొబ్బరికాయల్లో దేవుళ్ళు" "చెట్లు తొర్రల్లో అమ్మవార్లు" ఈ రచనలు ప్రస్తుత సభ్య సమాజానికి అవసరంలేదు జాతీయ సమైక్యతఒక్కటే ఈ దేశప్రగతికిఉపకరించేది అనే సత్యాన్నిగుర్తించుకొని రచనలు సాగించండి అప్పుడే మీరు రచయితగా పదిమందికీ గుర్తుంటారు

# ఉత్తరాలు

పి వి ఎస్ కృష్ణబాబు (మద్రాసు)

* * *

8 10 82 వార్త పత్రికలో ధర్మోరక్షతి రక్షిత సీరియల్ నవలా సందర్భమున శ్రీ జి డి ఎస్ విజయకుమార్‌గారి లేఖకు రచయిత శ్రీ ఆకెళ్ల వెంకటసూర్యనారాయణగారు వ్రాసిన సమాధానము చదివిన తరువాత యీ ఉత్తరము వ్రాయలేకుండా ఉండలేక పోతున్నాను

కుమార్‌గారి ఉత్తరమునకు రచయితగారి సమాధానం సమంజసంగలేదు ఏ రచయితలయిన ఏలాటి విమర్శలనైన సహృదయముతో స్వీకరించాలి ఒక రచయితగా పాఠకుని లేఖను దృష్టిలోనికి తిసికొనలేదు బాధ్యతగల రచయితగా సమాధానమివ్వలేదు

'రిజర్వేషన్' ప్రస్తావనతో శ్రీ కుమార్‌గారు ఆంధ్ర యూనివర్సిటీలో హరిజన విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాలను రచయిత దృష్టికి తేగా, యిదిదర్పమని రచయితచాలదుడుకుగ సమాధానమిచ్చు అదిఎలా అసందర్భమవుతుంది ?

"రచనకరవమార్గం విప్లశ్రేయస్సు కాని, కులాల మధ్యఅంతరాలు పెంచడముగాద"ని రచయిత సెలవిస్తూ మాల మాదిగ కులములను ప్రాంచి వారిద్దరికి పుష్ప బేధాభిప్రాయాలను పెంచి, రెచ్చగొట్టేటట్లు జవాబివ్వడము ఏ శ్రేయస్సుకో మరి వారే సమాధానమివ్వాలి

తరువాత రచయిత 'రిజర్వేషన్' ద్వారా పైకి వచ్చిన అధికార్లు లక్చరర్లు, సంపన్నులు తిరిగి తమ కుమారుడికులపాత్రిపదిక మీదనేఉద్యోగ ప్రయత్నాలు చేస్తూ, మరో వెనుకబడినవారినోరు కొడుతున్నారని చల జాలి చూపించారు సంతోషము కాని మాల, మాదిగలు యింత ఉన్నత ఉద్యోగాలలోఉన్నప్పటికి, మంత్రి పదవులేలినప్పటికి, వారినో సహాయము పొందేటపుడు వారి కులాలను మరిపోం, ఆ తరువాతవారినే తోటి మానవులుగగౌరవంగ చూడలేని నీచప్రవృత్తి గలిగిన కులదాంధులు ఉన్నంతకాలము కులప్రాతిపదిక మీదే ఆధారపడవలసి ఉంటుందనేది నగ్నసత్యం

ఈ రచయిత నల రాసేముందు కొందరు వ్యక్తుల్ని కలుసుకున్నా వారి బాధలు, వాదనలు విని యిక్కడ పొందుపరచటానికి ప్రయత్నించాను అని వ్రాశారు కా రచయిత వాదనన బట్టి రచయిత కేవలము శ్రీహసాస్త్రులాటి వారినే కలుసుకున్నట్లు విదితమవుతోంది

మాల మాదిగ కులములలో చీలిక తేవాలనే కుళ్ళు రాజకీయాలు, స్వార్ధపరుల మాటలతో ఈ కులాలకు కీడేకాని మేలు జరుగదు జాతిప్రగతి గురించి రకరకాల వాదనలు వినిపిస్తూన్నా యున్నారు వాదనలు, ప్రతివాదనలు ఎలావున్నా ఈ దేశములో కులముపేరుతో అధికులమనుకొనే కులమదాంధులు, అవకాశవాదులు, సాటివారిని సమదృష్టితో చూడలేని సంస్కారహీనులు ఉన్నంతకాలము ఈ 'రిజర్వేషన్ల' శరణు తప్పదు

రాజారావు (నారాయణపేట)



# శ్రీ సి.డి. దేశ్‌ముఖ్

ప్రఖ్యాత ఆర్థిక శాస్త్రవేత్త, మహామేధావి, పరిపాలనాదక్షుడు శ్రీ చింతామణి ద్వారకానాథ్ దేశ్‌ముఖ్ అక్టోబరు 2వ తేదీ రాత్రి హైదరాబాదులోని ఆంధ్ర మహిళా నర్సింగ్ హోంలో తమ అంతిమ శ్వాస విడిచారు శ్రీ దేశ్‌ముఖ్ బ్రిటిష్ వారి పాలనలో రిజర్వు బాంకి గవర్నర్‌గా నియమింపబడిన తొలి భారతీయుడు నెహ్రూ మంత్రివర్గంలో ఆర్థికమంత్రిగా పనిచేశారు ప్రభుత్వంలో ఉన్నత పదవులనెన్నిటినో సమర్థవంతంగా నిర్వహించారు

నఖశిఖ పర్యంతం పాశ్చాత్య నాగరికత పులికి పుచ్చుకున్నట్లు కన్పించే శ్రీ దేశ్‌ముఖ్‌కి భారతీయ సంస్కృతిపట్ల ఎనలేని విశ్వాసం ఉండేది సంస్కృతంలో ఆయన చక్కని పండితుడు, గ్రంథకర్త ఆయన సతీమణి శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మరణానంతరం ఆంధ్ర మహిళా సభ అధ్యక్షుడుగా ఆ సంస్థకి సేవ చేశారు హైదరాబాదులోని తమ నివాస గృహం



'రచన'ని ఆంధ్ర మహిళా నర్సింగ్‌హోంకి కానుకగా యిచ్చారు శ్రీ దేశ్‌ముఖ్ మరణంతో దేశం ఒక మహామేధావిని కోల్పోయింది

డబ్బును ఆదా చేసుకొందామని ఇంట్లో బట్టలుతికి నడుం విరగగొట్టుకొంటున్నారా అయితే!



# యూని-వాష్ గురించి తక్షణమే ఆలోచించండి

## మీ ఊహలకు అతీతమైన ఆదా* కలదని నిరూపించుకొన్న ఏకైక వాషింగ్ మెషీన్

1 ఆశ్చర్యం కలిగించే పొదుపు
మీలాగే ప్రతి గృహిణి ఇంట్లో బట్టలు ఉతుక్కుంటే డబ్బును ఆదాచేసుకొనవచ్చని అభిప్రాయపడుతుంది కాని యూనివాష్ వలన ఆదాచేసుకొనే దాంట్లో ఇదిసగంమాత్రమే డిటర్జెంట్ వాడకంలోనే మీకు ఈఆదా కన్పింపచేస్తుంది.


2 సాటిలేని సామర్థ్యం:
భారతదేశంలో యూనివాష్‌ను మించిన వాషింగ్ మెషీన్ తయారుకాలేదు అనడంలో అతిశయోక్తిలేదు ఉదాహరణకు 'నిర్మల్ మోడల్‌ను తీసుకొనండి ఇదొక్కటే ఉతకటం, పిండడం, సెంట్రీఫ్యూగల్‌ద్వారా అరబెట్టడం అన్నిపనులను 12 ని॥లలో పూర్తిచేయును


3 అపురూపమైన పనితనం
యూనివాష్ ఉతకలేని బట్టలంటూ లేవు ఉన్ని సిల్కు సింథటిక్స్ బ్లెండ్స్ కాటన్‌లలో ఎదైనాసరే నిమిషాలలో మురికిని పోగొట్టి సెంట్రీఫ్యూగల్‌ద్వారా అరబెట్టును

4 చూడముచ్చటైన ఆకారం:
ఉత్తమ అభిరుచులుగలవారి గురించి తయారుచేయబడిన యూనివాష్, ఫైబర్‌గ్లాస్‌తో తయారుచేయబడి ముచ్చటగొలుపుతూ మీదుస్తుల బటన్స్ పోకుండా విరుగకుండా జాగ్రత్తతో కాపాడును. దీనివలనకూడా మీకు ఎంతోపొదుపు

5 ఎంపికకు ఎన్నో రకాలు:
ఒక్క 'నిర్మల్ మాత్రమే కాకుండా తక్కువధరలో ఒట్టి వాషింగ్, రిన్సింగ్ యూనిట్లుఉన్న ధవళ్ మరియు ఒట్టి సెంట్రీఫ్యూగల్ ద్వారా అరబెట్టడానికి నిర్జల్ మోడల్స్ వున్నాయి ఇవన్ని ఫైబర్‌గ్లాస్‌తో తయారుచేయబడి సరసమైన ధరలలో లభించును.

1 సంవత్సరము గ్యారంటీ
అమ్మకంతర్వాత నైపుణ్యమైన సర్వీస్



| మీరు ఒప్పుకోవలసిన నిజం | | | |
|---|---|---|---|
| బట్టలు | డ్రైక్లీనింగ్* | ఇంటి ఉతుకు* | యూని వాష్* |
| ఒకషర్టు | 1-00 | 0 45 | 0 35 |
| ఒక చీర | 1 75 | 0 80 | 0 55 |
| డబుల్ బెడ్‌షీట్ | 2 00 | 1-30 | 0 85 |

* ఈఖర్చు స్టాండర్డ్ డిటర్జెంట్స్ వాడుకనుబట్టి ఇస్త్రీఖర్చు చేర్చలేదు

# యూని-వాష్
## వాషింగ్ మెషీన్

ఇంట్లో సుఖంగా ఉతుక్కొనడానికి ఎల్లప్పుడు అన్ని విషయములలోను

associated/UA/237/T

# పండుగలొస్తున్నాయి జాగ్రత్త

ఎస్.ఎన్.లక్ష్మి

ఆరోజు అందరిలా తనకు మామూలుగా తెల్లవారతదని, ఒక అద్భుతం జరగబోతోందని తెలియని సీతామాలక్ష్మి మామూలుగానే ఉదయం ఐదుగంటలకి లేచింది

అలవాటు ప్రకారం లేస్తూనే మంగళ సూత్రాలు కళ్ళకద్దుకుంది కళ్ళుతెరిచి భర్త ముఖం చూడ్డానికని పక్కకు చూచి ఒక్కసారిగా తెల్లబోయింది ఎనిమిదిగంటలు దాటే దాకా కలో కూడా మంచందిగని సీతామాలక్ష్మి భర్త సాయిశ్రీరామచంద్రమూర్తి పక్కమీదతడు లేడు

మనసుకేదో సర్దిచెప్పుకుని పశ్చాత్తాపయంగా రామచంద్రుడి ఫోటో కేసి చూసి చిరునవ్వునవ్వి మంచంమీంచి కాళ్ళుదించి దినచర్యలోకి అడుగుపెట్టింది సీతామాలక్ష్మి

తొమ్మిదిన్నరకి గడియారం వులిక్కిపడింది సరిగ్గా రోజు ఆ సరికల్లా పీటమీద కూర్చుని ఆవిర్లు చిమ్మే వేడివేడి వంటకాలని వూదుకుంటూ ఆదరా బాదరా తినే భోజన కార్యక్రమంలో వుండవలసిన రామచంద్రుడి అయిపూ అజా లేదింతవరకూ!

సీతామాలక్ష్మి రామచంద్రుడి గురించి కంగారు పడుతూ ఎదురుచూస్తూనే వంట పూర్తిచేసింది అతనికి ఆఫీస్‌కి టైం అయిపోతోందే అని కంచం, పీట, మంచినీళ్ళు సిద్ధం చేసింది నేతిగిన్నె వెచ్చబెట్టింది ఇంకా రాకపోయేసరికి కమ్మటి పెరుగుఅన్నం టిఫిన్ బాక్స్‌లో సర్ది ఆ రోజు వండిన రెండు గుత్తొంకాయలు వేసి రెడీ చేసి పెట్టింది అయినా రాకపోయేసరికి వీధి అరుగుమీద కొచ్చి ఎదురుచూస్తూ నిలబడింది

అలా వీధి స్తంభాని కానుకుని మరో స్తంభంలా నిలబడిపోయిన సీతామాలక్ష్మి చీకటి పడ్డాక ఇంట్లోకి నడిచి లైటువేసింది మంచినీళ్ళకని వంటిట్లో కడుగు పెట్టేసరికి అక్కడ వుదయమనగా పెట్టిన కంచం, టిఫిన్ బాక్స్ వెక్కిరించాయి వండిన వంట గిన్నెలు ఆమె వంక బరువుగా చూసాయి.

ఇక అక్కడ క్షణంకూడా నిలబడలేక సరాసరి బెడ్‌రూంలో కెళ్ళి నిలువునా వైఫోమ్ బెడ్‌మీద పడిపోయి భోరుమని ఏడవడం మొదలు పెట్టింది

'లవ్‌ఫర్‌లవ్' అని అందంగా ఎంబ్రాయిడరీ చేయబడ్డ సాటిన్ గలీబుదిండు బోల్డంత జాలిపడ్డా సీతామాలక్ష్మి కన్నీళ్ళు తుడవడం తప్ప ఏం చెయ్యలేకపోయింది

'స్వీట్ డ్రీమ్స్' అన్న గలీబుతొడుక్కున్న మరో దిండు మాత్రం 'నలుడు, గౌతమబుద్ధుడు మొదలైన మహాపుణ్య పురాణ పురుషుల్లా ఈ సాయిశ్రీరామచంద్రమూర్తి సీతామాలక్ష్మిని నిద్రలో వదిలి ఎక్కడికెళ్ళినట్టు? ఎందుకెళ్ళినట్టు?' అని ఆలోచిస్తూ వుండిపోయింది

రామచంద్రుడు చాలా అందంగావుంటాడు పైగా బోల్డుమంచివాడు సీతామాలక్ష్మి కూడా చాలా అందంగా వుంటుంది బోల్డు మంచిది ఇద్దరూ చదువూ సంస్కారం గల ఆదర్శవ్యక్తులు

'లవ్‌లీ పెయిర్' 'మేడ్ ఫర్ ఈచదర్' లాంటి కాంప్లిమెంట్స్‌ని స్వంతం చేసుకున్న జంట పెళ్ళిచూపులనాడు మొదలయిన వారి ప్రేమ పెళ్ళయిన తరువాత రెండునిండు చందమామల వెన్నెలంత వెలుగును వెదజల్లడం మొదలు పెట్టింది

ఒకేమాట ఒకేబాటగా నవ్వుల నదిలో పువ్వుల పడవలా సాగుతోంది సంసారం పెసరట్టు ఉప్మాలా, ద్విపదల్లా, జంటకవుల్లా, పానకం బిందెల్లా [పానకం బిందెలంటే గుర్తొచ్చింది, వాళ్ళకి పెళ్ళయి ఆర్నెల్లే అయింది] ఇంకా చాలా చాలాలా ఆఫీసు టైంలో తప్ప ఒకరినొకరు విడిచి వుండలేరు, అలాంటి రామచంద్రుడు ఆమెకి దూరమై 16 గంటలు దాటుతోందప్పుడే

తెల్లారితే దుర్గాష్టమి దేశమంతా పెళ్ళివారిల్లులా కలకలలాడే దసరా పండుగలు!

'దసరా శలవులు ఎలాగడపాలి?' అనే విషయం మీద ఎంత వుత్సాహంగా చర్చించుకున్నారని నిన్నరాత్రి! 'ఆఫీసారుడి బారినుండి ఈ మూడు రోజులూ తప్పించుకుంటున్నందుకు ఎంత సంబరి పడిపోయారు! ఆ ఆనందంలో రెండు దాటేవరకూ నిద్రపోలేదిద్దరూ ఆ తరువాత తనకు ఒళ్ళుతెలియని నిద్ర పట్టడం ఆయన మాయమవడం తనతో మాట మాత్రమైనా చెప్పకుండా సీతామాలక్ష్మి మళ్ళా బావురుమంది

'దేవతలారా! నా భర్తను నాకు దక్కించండి ఎక్కడున్నాసరే వెంటనే క్షేమంగా ఇంటికిరప్పించండి కోటిదేవుళ్ళకు మొక్కుకునిఎప్పుడో అలాఅలా నిద్రలోకి జారిపోయింది

వేకువనే లేచి కలువ రేకుల్లాంటి కళ్ళు విప్పి ఆశగా చూసింది కాదుసుమా కలకాదు సుమా అంటూ రామచంద్రుడి పక్క ఖాళీగానే ఉండడంతో కళ్ళు తుడుచుకుంటూ ఆలోచనలో పడిపోయింది

"పోలీసుకి రిపోర్టు ఇవ్వడమా? తన తండ్రికి టెలిగ్రాం ఇవ్వడమా?"

ముందుకొస్తే నుయ్యి వెనక్కొస్తే గొయ్యి!

ఆలోచించి చివరికి టెలిగ్రాం ఇవ్వడానికే నిశ్చయించుకుంది టెలిగ్రాం అందగానే ఒక రోజు బస్‌లోను, మరో రోజు రైల్లోనూ పడి వచ్చే తన తండ్రి క్షేమం కోసం, ఇల్లు వదిలి వెళ్ళిన రామచంద్రుడి క్షేమం కోసం తను ఘోరతపస్సు చెయ్యడానికి నిర్ణయించుకుంది

ఆ రోజే దుర్గాష్టమి


ఎవరి ఆనందంలో వాళ్ళు ముక్కుదాకా మునిగి తేలుతున్నారు

సీతామాలక్ష్మి టెలిగ్రాం ఇచ్చివచ్చి తలారా స్నానం చేసింది నెమలికంఠం రంగు పట్టుచీర, చిలకముక్కు రంగు జాకెట్ వేసుకుంది పసుపు రాసుకున్న ముఖంలో అస్తమించడం తెలియని రవిలా కుంకుమ బొట్టు ఎర్రగా మెరిసిపోతోంది

అచంచల దీక్షతో దేవుని గదిలో కడుగు పెట్టింది.

సర్వాలంకార శోభితులై స్టేజి మీద ప్రేజయిన పౌరాణిక పాత్రల్లా ఆ గదిలోని సర్వదేవతలు పెద పెద్ద కళ్ళేట్టుకుని రెప్ప వాల్చకుండా చూస్తున్నారామెని

దేవుళ్ళముందు కూర్చున్న సీతామాలక్ష్మి ఒక స్విచ్ ఆన్ చేసింది వెంటనే జిగ్ జిగ్




జిగ్ మంటూ కరెంటు ప్రవాహంలో దీపం గాలికి రెప రెప లాడుతున్న ఆవునేతి దీపంలా వెలగడం మొదలు పెట్టింది ఆ దేవుళ్ళ ముందు [అది రామచంద్రుడికి పెళ్ళిలో స్నేహితుడు ప్రెజెంట్ చేసాడు] సీతామాలక్ష్మి మరో స్విచ్ ఆన్ చెయ్యగానే "ప్రాణేశ్వరీణా" అంటూ ఘంటసాలగారి గొంతు కంచు గంటలా మ్రోగిపేవు తిరగడం మొదలు పెట్టింది

సీతామాలక్ష్మి నిశ్చలంగా కళ్ళు మూసుకుని, చేతులు జోడించి కూర్చుంది భగవన్నామ స్మరణ చేస్తూ.

దుర్గాష్టమి గడిచిపోయింది ఘంటసాల, శ్రీనివాస్, రఫీల భక్తిగీతాలతో అయినా ఒక్క దేవుడి మనసూ కరగలేదు 'సీత క్వీ' అనే రామచంద్రుడి ప్రేమ పూరితమైన గొంతు వినిపించనే లేదారోజు

నిజానికి ఆ రోజు ఘంటసాల గారి గొంతు విన్న ఆడదేవుళ్ళు నంటుకాలలు విడిచొచ్చి

## ✻ లోకంపోకడ — ఊమెక ✻




# పండుగలొస్తున్నాయి ...

చేతులు కొంగులకి తుడుచుకుంటూ 'నాథా ' అని ఏదో చెప్పబోయేంతలో 'పండగ పూట వంటా గింటా మాని ఆ ఘంటసాల పాటకు పరవశులై భూలోకమున కేగి ఆమెకు వరమిచ్చెదరా ?! నోరుమూసుకుని చెవులు కూడా మూసుకుని వంట పూర్తిచేసి మా కింత పిండం పడేసి పాతివ్రత్యమును నిలుపుకొండని ఆయా పతి దేవుళ్ళు తమ సతులను కూకలెయడంతో చేసేదిలేక ఆడదేవుళ్ళు వంటిళ్ళలోంచే చూస్తుండిపోయి, తర్వాతా మాటే మర్చిపోయారు

ఆ రోజు మహార్నవమి

సీతామాలక్ష్మి కూర్చున్న చోటు నుండి లేవకుండా ఘోరతపస్సు చేస్తూనే వుంది కరెంటు ప్రమిదలో దీపం జిగ్ జిగ్ జిగ్‌మని వెలుగుతూనే వుంది అలసిపోయిన మగ గాయకులో పక్కనపడిపోయారు

ఆ రోజు సుబ్బులక్ష్మి, లీల, సుశీలల భక్తి గీతాలు టేప్ రికార్డర్‌లోంచి వచ్చి గుట్టలు పడుతుంటే దేవుళ్ల పీఠాలు గజ గజ వణకడం మొదలెట్టాయి

భోల శివుడు తటాలున లేచి జింకచర్మం లంగీ గట్టిగా బిగించుకుని ఆమటునే బయలుదేరబోతుండగా పార్వతీదేవి అడ్డు తగిలి 'నాథా నేను, సరస్వతీదేవి, లక్ష్మీదేవి కలిసి భూలోకమున కేగుచున్నాము' అంది 'ఏ సినిమాకి' అన్న శివుడి ప్రశ్నకు పార్వతి నవ్వుకుని 'మీ రెంత అమాయకులు స్వామీ! ఇవి దసరా పండగలు కదా మా భక్తురాండ్రు బొమ్మల కొలువులు పెట్టుకుని భక్తితో మమ్మల్ని పూజిస్తుంటే ఒక్కపూటయినా పేరంటానికెళ్ళకపోతే ఏం బాగుంటుంది? నే వచ్చే వరకూ గణపతిని, కుమారస్వామిని, ఇంటిని జాగ్రత్తగా చూస్తుండండి ఈ వేళ్టికి రాగానే శనగలు కరివేపాకేసి పోపు పెడతాను'' అంది


అక్కడ సీతామాలక్ష్మి గదిలోంచి దీనమైన పాట దుఃఖ భారంతో, బొంగురు పోయిన గొంతుతో ఇక్కడ శివుడి చెవుల్లో రింగవుతుండగా చటుక్కున పార్వతి చెయ్యి పట్టుకుని 'పారూ ' అనగానే గంగమ్మ ఆయన నెత్తిమీద సుతారంగా మొట్టి 'త్రినాథ్ . ఆమెను వెళ్ళనీయండి మీతో


మీ దినచర్య
టాన్‌టెక్స్®
తోనే ప్రారంభించండి
పగలు మొదలు రాత్రి వరకు టాన్‌టెక్స్‌నే ధరించండి దాని అమరిక, పొందిక మీ దినచర్య అందు ఎంతో తోడ్పడును.
TANTEX + TANTEX + TANTEX
IS 4964
ISI
మీకు ఇచ్చితంగా
సరిపోతుంది
టాన్‌టెక్స్
బ్రీఫ్‌లు • వెస్ట్‌లు • క్యాజుయల్స్ • స్పోర్ట్స్
పిల్లల దుస్తులు
THE SEAL OF TANTEX QUALITY
Imageads M TT 1568 Tel

ఏకాంతంగా గడిపి వినాశ యినదో కదా' అని చెవిలో గుసగుసలాడేసరికి శివుడామె చెయ్యి వదిలేసి 'జాగ్రత్తగా వెళ్ళిరా పారూ '' అనేశాడు

సరిగ్గా ఆ సమయంలోనే పాలసముద్రంలో శేషతల్పం మీదున్న విష్ణుమూర్తి కూడా తుఫానులో చిక్కుకున్న పడవలా తల్లడిల్లి పోయి లక్ష్మీదేవి వంక 'కింకర్తవ్యం' అన్నట్టు చూసాడు దానికామె వేడి ఫిల్టర్ కాఫీ ప్రేమగా అందిస్తూ 'స్వామీ పతివ్రతకు పరీక్షలు తప్పవు పరీక్ష లెక్కువయిన కొలదీ పాతివ్రత్యము పెరుగును పాతివ్రత్యము పెరిగిన కొలదీ ఆ స్త్రీల తలల వెనుక చెక్కితో ధగ ధగ లాడే కాంతి చక్రము గిర గిర గిరా ఆగకుండా తిరుగును సీత, అనసూయ, సావిత్రి మొదలైన పుణ్యస్త్రీల గాథలు చూడ లేదా! ఈ సీతామాలక్ష్మి కారణజన్మురాలు ఆమె వల్ల పురుష ప్రపంచమునకు గొప్ప మేలు జరగబోవు చున్నది ఈ పాటికి సరస్వతి, పార్వతి పేరంటానికి బయలుదేరి వుందురు మరి వెళ్ళిరానా స్వామీ' అని రెండడుగులు ముందుకు వేసిందో లేదా విష్ణుమూర్తి కెవ్వున అరిచాడు వెనుకనుంచి ''దేవీ నా శేషతల్పం మరింత తల్లడిల్లి పోవుచున్నది ఏటో కొట్టుకు పోతున్నట్లనుభూతి కలుగు చున్నది''

''భయపడకండి స్వామీ సీతామాలక్ష్మి భక్తి మహిమవల్ల మరిన్ని అలలు లేస్తే మీ శేషతల్పం పాల సముద్రంలోంచి ఒడ్డుకు కొట్టుకుపోతుందేగాని మరేంకాదు అప్పుడు అంతగా భయమనిపిస్తే ఈ పూటకి ఆ ఒడ్డు మీదే కాలక్షేపంచెయ్యండి నే వచ్చేవరకూ.




## పండుగలొస్తున్నాయి ...

బ్లాక్ అండ్ వైట్ మనీ అంతా, ఇంట్లోనే వుంది జాగ్రత్తసుమా'' అనేసి చిరునవ్వు మోముతో గలగల లాడుతూ వెళ్ళిపోయింది లక్ష్మీదేవి

సరస్వతీదేవి, లక్ష్మీదేవి, పార్వతీదేవి సెంటర్లో కలుసుకుని ఒకరి పట్టుచీర లొకరు తీవ్రంగా చూసుకుని జరీ మరింత కనుపించేలా అంచులు, పైటలు సర్దుకుని ఆకాశంలో నడుస్తూ భూలోకం వైపు బయలుదేరారు

పాపం బ్రహ్మగారికి ఎనిమిది కళ్ళూ, ఎనిమిది చెవులూ వుండి, వాటికి ఫుల్లాఫ్ చూపుడు మరియు వినికిడి పవర్ వుండి కూడా సీతామాలక్ష్మి విషయంలో ఏం చెయ్‌లేక పోయాడు

దానిక్కారణం

ఒన్ మినిట్ ప్లీజ్!

''ఓకేసార్ ఓకే ఓకే ఓకే ''

దానిక్కారణం చెప్పాలని బ్రహ్మగారి ప్పుడే ఫోన్లో నాలుగు ముఖాలతో నాలుగు సార్లు రిక్వెస్టు చేసారు పాపం సో సారీ!

ఇలా సర్వదేవతలూ ఎక్కడి వారక్కడ హైజాక్ చేసి బంధింప బడ్డట్టు బంధించి పోగా నవమి గడచిపోయింది

విజయీభవ దిగ్విజయీభవ!

విజయదశమి ప్రవేశించింది

దసరా వేషాల్లో, బాణసంచాల్లో, కొత్త బట్టల్లో, నవ్వుల్లో, పువ్వుల్లో మునిగి పోతోంది దేశం రాత్రి పగలు తెలియకుండా ధ్యానంలో వున్న సీతామాలక్ష్మికి మాత్రం పండగ లేదు భక్తి గీత తిగీతాలు, ధ్యానమే ధ్యానం

హఠాత్తుగా సీతామాలక్ష్మి కళ్ళు తెరిచి ఎలక్ట్రానిక్ వాచీలోని డేట్ చూసి ఆ రోజే విజయదశమి అనీ, తనూ రామచంద్రుడూ ఎంతో సంబరంగా గడుపుకోవాలని, ఎన్నో పిండివంటలు చేసుకు తినాలని, కొత్తబట్టలేసుకుని షికార్లు తిరగాలనీ కలలుకన్న రోజని గుర్తొచ్చి మళ్ళా కళ్ళనీళ్ళు పెట్టుకుంది

సాయంత్రం నాలుగయింది రికార్ర్ ఆఫ్‌చేసి, ఫ్యాన్ తీసేసి అతిభారంగా లేచింది నీరసంతో తూలుతూనే తలారా స్నానంచేసి పండగపూటా దేవుళ్ళని పస్తు పడుకో బెట్టడం ఎందుకని తోచిన నాలుగు పిండి వంటలు కొద్ది కొద్దిగా చేసి నైవేద్యం పెట్టి కొబ్బరికాయ కొట్టింది తనో గుక్కెడు మంచినీళ్ళు మాత్రం గొంతులో పోసుకుని మళ్ళా ధ్యానంలో కూర్చుంది

సినిమా హాళ్ళ వైపు పోటీపడి జనం పరుగులుతీసే 'గో-ధూళి' వేళ

అన్నిరకాల వాహనాలు గూళు విడిచి రోడ మీద ఆనందంగా ఎగురుతూ కలాకలా హారన్ను వేసే సాయం కాల వేళయింది

బయట ప్రపంచంతో సంబంధం లేని సీతామాలక్ష్మి దేవుడి గదిలో మాత్రం భక్తి భావం వరదమరుగులా నిండిపోయిందప టికే అగరొత్తులు రాగాలాపన చేస్తున్నట్టు పొగను రింగులు రింగులుగా వదులుతున్నాయి జిగ్ జిగ్ మంటూ వెలుగుతున్న కరెంటు ప్రమిదలో దీపం సంగీత నృత్య ప్రధాన చిత్రంలో డైలాగులు లేని హీరోయిన్‌లా భరతనాట్యం చేస్తున్నట్టుంది మహిళామండలి మీటింగ్‌కి ఆహ్వానింప బడిన సినీ నటీమణుల్లా అందంగా ఆకర్షణీయంగా సువాసనలు వెదజల్లు తున్నాయి నైవేద్యం పెట్టిన పిండివంటలు ఓ పక్క పిచ్చాళ్ళలా పళ్ళికిలిస్తూ కూర్చున్నట్టున్నాయి కొబ్బరి చిప్పలో ప్రక్క

ఆ వుగయం నుండి 'దేవా దీన బాంధవా' అనే భక్తి గీతాన్ని పదే పదే విన్న శ్రీకృష్ణుడు ఎలకను చూసిన పిల్లిలా పచార్లు చెయ్యడం మొదలు పెట్టాడు ఈ పాట ఓసారి తన చెల్లెలు ద్రౌపతి పాడింది ఏ సందర్భంలో పాడింది ? రక్కున గుర్తొచ్చి మైగాడ్ అనుకొని ఇంకొక్క నిముషం కూడా జాగు చెయ్యకూడదనుకున్నాడు

ఉన్నవాడున్నట్టే సత్యభామతోనైనా చెప్పకుండా మాయమై సీతామాలక్ష్మి గదిలో ప్రత్యక్షమయ్యాడు శబ్దబేధి అస్త్రంలా

నిండుగా లేతనీలం పట్టుచీర, నల్లటి పాలియస్టర్ జాకెట్ వేసుకుని కుదురుగా కూర్చుని ధ్యానంలో మునిగివున్న ఆమెను చూసి నిట్టూర్చేడు, అక్కడ తన అవసరమేమిటో అర్థంకాక

వచ్చిన వాడిని ఎలాగా వచ్చాను గదాని చుట్టూచూసి చిరునవ్వుతోవున్న ఆవువి బలంగా ఆనుకుని మురళి వాయిస్తున్న కృష్ణుడి కేలండర్ లోని క్రిష్ణుడిలోకి ప్రవేశించాడు కేలండర్‌లోని బొమ్మ కృష్ణుడికి ప్రాణం రాగానే ఆ బరువుకి నడుం వంగిపోయిన ఆవు 'అంబా' అనే అరుపు గొంతులో వుండగానే గుద్దు తేలేసింది కేలేండరు గడియారం పెండ్యులంలా అటూ ఇటూ ఆగకుండా గోడమీద వూగేస్తోంది కరెంట్ ప్రమిదలో దీపం గజ్ గజ్‌గజా వణకేస్తోంది కిటికీలకీ గుమ్మాలకీ వున్న సిల్కు తెరలు పారిపోయే ప్రయత్నంలో ఎగిరెగిరి పడుతున్నాయి కొబ్బరి చిప్పలు రెండూ భయంతో ఒకటిగా అతుక్కు పోయాయి

కళ్ళు మూసుకున్న సీతామాలక్ష్మి ఇవేమీ గమనించే స్థితిలో లేదు

అప్పుడు శ్రీక్రిష్ణుడు సీతామాలక్ష్మి వంక అదోలా చూస్తూ 'బాలామణి బాలామణీ .' అని ఓ కేకెట్టాడు

ఆమె వులిక్కిపడి కనెక్షన్ తీసేసిన రికార్డరు వంక అయోమయంగా చూపింది

"ఇటు ఇటు నేనునేను " పదహారేళ్ళమ్మాయి వుత్సాహంగా వూపుతున్న అట్లతద్ది వుయ్యాల్లా కృష్ణుడి కేలండరు మరింత జోరుగా వూగింది

అసలే పెద్దవైన సీతామాలక్ష్మి కళ్ళు భయంతో ఆశ్చర్యంతో ఆకర్ణాంత నేత్రాలే అయ్యాయి

"భయపడకు బాలామణీ ! నేను శ్రీకృష్ణ పరమాత్ముండను వంటరిగా ఏల విలపించుచుంటివి ? నీ కొచ్చిన కష్టమేమిటి ?" అన్నాడు

ధైర్యంతెచ్చుకున్న సీతామాలక్ష్మి సంతోషపడి 'స్వామి నాభర్త' అంటూ అతను వెళ్ళిపోయిన సంగతి చెప్పి, అతనెక్కడున్నాడో దివ్య దృష్టితో చూసి చెప్పమంది

ఆ మధ్య ఎందుకో కోపమొచ్చిన సత్యభామ తనకి దివ్యదృష్టిలేకుండా ఆపరేషన్ చేయించేసిందని, ఆమె ఏంచేసినా ఇలాంటి వితండ పనులే చేస్తుందనోమారు వినుక్కున్నాడు శ్రీ కిష్ణుడు

సీతామాలక్ష్మి వింతో నిరాశ పడిపోయి, తరువాత "పోనీ ఆయన ఇల్లు వదిలి వెళ్ళిన కారణమైనా చెప్పండి స్వామి " అది దీనంగా. బుర్ర బరబరా గోక్కున్నా అతనికి కారణం తెలియలేదు

"రామచంద్రుడికి నువ్వంటే ఇష్టమేనా ?"

"చాలా ఇష్టం స్వామి! మా ఇద్దరిదీ ఒకటే ప్రాణం "

"నీ అభిమాన రచయిత ?"

"పలానా మా ఆయన కూడా పలాన రచనలే ఎక్కువ చదువుతారు "

"నువ్వు నవలలుగాని కథలుగానిరాస్తావా? పోనీ మీ ఆయన ?"

"రాయంగాని చదువు తామండీ సీరియల్స్, మంచి వ్యాసాలు, వంటలు పిండి వంటలు, కుట్లు అల్లికలు లాంటి కటింగ్స్ దాచుకుంటాను "

"మీ అభిమాన నటీనటులు ?"

"మా ఇద్దరికి ఒకళ్లే "

"ఎప్పుడెళ్ళి పోయాడు ?"

"రేపు పండగనగా "

"అంతకు ముందు రాత్రేమయినా పోట్లాడుకున్నారా ?"

"లేదు చాలా సరదాగా గడిపాం "

"పట్టుచీరలుగానీ, ప్యూర్ శిల్కు శారీస్ గాని కొనమని పేచీ పెట్టావా ?"

"లేదుస్వామీ పండగ వారం రోజులుందనగా మూడు పండుగలకీ మూడు మంచి చీరలు ముందుగా ఆయనే కొనిచ్చేశారు "



"అతమ బట్టలు కుట్టించుకోలేదా అయితే ?"

"ఆయనకి చెప్పకుండా మూడుజతల బట్టలు కుట్టించి నాకు చీరలిచ్చిన రోజున నేను కూడా ఆ బట్టలాయనకిచ్చి సర్‌ప్రైజ్ చేసా ఎంతో సంతోషించి ఫైన్ సెలెక్షన్ అని మరెంతో మెచ్చుకున్నారు కూడా !"

కృష్ణుడు కణతలు రుద్దుకున్నాడు

"ఈ ప్రక్క వాటాలో ఎవరైనా టీనేజ్ గాల్స్ వున్నారా ?" అన్నాడు

"లేరుస్వామీ ఒక తాతగారు, ఇద్దరు బామ్మగార్లున్నారంట."

"ఎదురింట్లో"

"ఈ వీధంతా నలభైకి పైబడ్డవాళ్లే"

క్రిష్ణుడు విసుగ్గా చూసాడు ఈ దిక్కుమాలిన వీధిలో ఆ రామచంద్రంగాడెలా కాపురం చేస్తున్నాడని చీదరించుకొన్నాడో సారి అయితే ఎవరూ వల్లో వేసుకుపోలేదన్న మాట. అటునుండి కూడా నరుక్కొద్దామని "ఈ పక్కవాటాలో ఎవరైనా అందమయిన అబ్బాయి అంటే .. నాలా వున్నాడా ?" అన్నాడు గిరజాలోమారు సవరించుకొని చిలిపిచూపు చూస్తూ.

"తెలీదు స్వామీ"

"ఎదురింట్లో ?"

"తెలీదు స్వామీ"

"ఈ వీధి మొత్తంలో ?"

"తెలీదు స్వామీ."

## పండుగలొస్తున్నాయి ...

"అన్నిటికి తెలీదు తెలీదంటే ఎలా? "

"అవును స్వామీ నా భర్త శ్రీ సాయి శ్రీ రామచంద్రమూర్తిగార్ని తప్ప పర పురుషుని వంక కన్నెత్తి చూడలేదు స్వామీ ఇంతవరకూ ముందు పాదాల వంక చూసి ఆ పాదాలపై చీర వుంటేనే నేను కళ్లెత్తేది, లేకుంటే లేదు" అంది వినయంగా

"ఆహా, ఈమె సామాన్య స్త్రీ కానోపదు సుమా, అనుకుని చిలిపిచూపులు చూడడం మానేసాడు అన్నయ్య అక్కినేనినాగేశ్వ రావులా. పవిత్రంగా ఆమెవంక చూస్తూ "చూడమ్మా సీతామాలక్ష్మి నీ భర్త ఎక్కడున్నా కాళ్లూ చేతులూ విరచికట్టి తెచ్చి నీ కాళ్ళముందు పడేసే పూచీ నాది తల్లీ ఈ పూటయినా కాస్త ఎంగిలిపడు తల్లీ" అని తండ్రి కేరెక్టర్ గుమ్మడిలా ఓదార్చేడు

"ఏమి తినడం స్వామి ఆయన తిన కుండా ఒక్కనాడయినా ముందు తిన్నానా ? ఎక్కడున్నారో ఏం తింటున్నారో . అసలు తింటున్నారో లేక పంపునీళ్ళతో పొట్ట నింపు కుంటున్నారో . ఆ పంపులయినా వస్తున్నాయో లేదో" అని అన్నీ సందేహాలే వచ్చి కళ్ల నీళ్లెట్టుకుంది సీతామాలక్ష్మి

"బాధ పడకు తల్లీ రెండు మూడు రోజుల్లో నీ భర్తను నీ దగ్గరకు రప్పించే పూచీ నాది" అని మరో మారు హామీఇచ్చి

## క్రొత్త రికార్డు !

పశ్చిమ జర్మనీకి చెందిన మార్గరెట్ ఓర్లోస్కి ఆగకుండా పన్నెండు గంటల యాభై ఒక్క నిమిషాలసేపు విమానాన్ని నడిపి క్రొత్త రికార్డును స్థాపించింది ఈ కాలంలో ఆమె 4294 53కి మీ దూరాన్ని ప్రయాణించింది విమాన యానంలో క్రొత్త రికార్డునుస్థాపించడం కోసం ఆమె చాలా కాలంగా ప్రయత్ని స్తున్నది ఒక చిన్న స్పోర్ట్స్ విమానంలో అటా ంటిక్, పసిఫిక్ సముద్రాలమధ్య చాలాసార్లు ప్రయాణం చేసింది చివరకు 50వ ప్రయత్నంలో ఈ విజయాన్ని సాధించింది ఆ మరుసటి రోజే ఆమె 25వ పుట్టినరోజు కావడం మరో విశేషం

వెళ్ళిపోతుండగా 'స్వామీ నీవేదిక్కు' అని భక్తితో అతని పాదాలు కళ్లకద్దుకు ఏదో గుర్తొచ్చిన దానిలా "ఈ నైవేద్యం స్వీక రించి నన్నానందింప జేయండి" అని ప్రాధేయ పడింది సీతామాలక్ష్మి


పొరిగింటి పుల్లకూరలు తినడానికి అమి తోత్సాహం చూపించే క్రిష్ణుడు తక్కున ఆగి పోయాడు మరేం అభ్యంతరం చెప్పకుండా కొబ్బరి చెక్కోటి కొరికి, అరటి పండునోదాన్ని గుటకాయ స్వాహా చేసి, కాస్త పానకం తాగేడు

పిండివంటలు పళ్లేలు ముందుకు లాక్కున్నాడు


ఓ పళ్లెంలోంచి గుప్పెడు పదార్థాన్ని తీసుకుని అవురావురని నోట్లో వేసుకుని గుటుక్కున మింగేసి రెండో పళ్లెంలోని ఘన ద్రవ మిశ్రమాన్ని చెంచాడు నోట్లో వేసు కుని ఆగాడు


'ఆహా! ఇవి శ్రీమతి ఆండాళ్ళమ్మ శ్రీ విరచితమా లేక శ్రీ అప్పన్న శాస్త్రి గారి విరచితమా తల్లీ ?' అని సందేహాన్ని ఎక్స్‌ప్రెస్ చేశాడు.

'వాళ్లెవరినీ కాదు స్వామి ఈ కొత్త వంటలు నేనే కనిపెట్టాను ప్రతి పండుగకీ ఏదో ఒక కొత్త డిష్ డిస్కవర్‌చేసి పత్రికలకి పంపిస్తూ వుంటా ఈ పళ్లెంలోని 'హాం పట్' కూడా కాస్త రుచి చూడండి, "ఆమె మాట పూర్తి కాకుండానే



సెబాష్ రామూ మేచ్ ని గెలిపించావు—చొక్కా మురికైతే ఏంపోయిందని!






# హై పవర్ సర్ఫ్
# అమిత తెల్లగా ఉతుకుతుంది...అమిత తెల్లగా, కనువిందుగా!

సెబాష్ సర్ఫ్! అమ్మకి యిందులో పాలుంది— నిజానికి మురికిని తీసిపారేసే ఛాంపియన్ హై పవర్ సర్ఫ్ అమ్మకి తోడు. సర్ఫ్‌లో, మరింత చురుకుగా పనిచేసే పదార్థాలుండటం వల్ల. అది మురికినంతటినీ తీసేసి అమిత తెల్లగా ఉతుకుతుంది. ఇంత చేసినా మరి సర్ఫ్ మీ బట్టల్ని శ్రద్ధగా చూసుకుంటుంది, మీ చేతుల్ని సున్నితంగా చూసుకుంటుంది.

ఏ గృహిణినైనా అడగండి— ఉండటానికైతే వందలకొద్దీ పౌడర్లున్నాయిగాని తను నమ్మేది ఒక్క సర్ఫ్ మాత్రమేనని.




**తెల్ల బట్టలకి సెబాష్ తెలుపు, రంగు బట్టలకి సెబాష్ గెలుపు**

LINTAS SU 253 2316-TL

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

# ప్రశ్నావళి

కె రామలక్ష్మి

**వి ఎస్ ఆర్ – హైదరాబాదు**

నాపేరు రాజు నేను మా ఎదురుగా వున్న అమ్మాయిని ప్రేమించాను ఏడాదిగా మా ప్రేమ సాగుతోంది మా పెద్దలు మా పెళ్ళికి ఒప్పుకోలేదు

లాభం వాళ్ళయినా బాధ్యతగా ప్రవర్తించారు వయసొచ్చాక, జీవితంలో స్థిరపడ్డాక జీవిత భాగస్వామికోసం అన్వేషణ ప్రారంభించు తమ్ముడూ గాస్పూర్పూళ్ళో కూర్చునికాదు అలాంటి ప్రేమకథలు సినిమాలుగా బాగుంటాయిగాని జీవితంలో కాదు

**ఎస్ – దొహాఖతార్ (గల్ఫ్)**

ఆడవాళ్ళలో మొండితనం ఎక్కువగా ఉంటుంది ఎందుకండీ?

లేకపోతే బ్రతకలేరు

**వి ఎస్ – లంకంపాలెం**

అయ్యయ్యో! నేను అందవికారంగా వుంటానని మా యింట్లోవాళ్ళు, స్నేహితులూ అంటూ వుంటారు నాకు బాధగా వుంటుంది

అలా అనేవాళ్ళు ఎంత అందవిహీనంగా కన్పిస్తారో వాళ్ళకే తెలియదు సోదరీ! శరీరంకంటే మనసు అందవికారం అయితేనే బాధపడాలి

**జె ఎస్ ఆర్ - కళ్యాణసింగు పురం**

మానవుడు ఎల్లప్పుడు నవ్వుతూ సంతోషంగా జీవించాలంటే?

నవ్వేవాళ్ళతో వుండాలి! పుట్టకుండానైనా వుండి వుండాలి!

**ఓ జె ఆర్ - కోయిలకుంట్ల**

మన దేశంలో స్త్రీలు భర్తలుండే వ్యభిచరిస్తారెందుకు?

భార్యలు లేకనా పురుషులు వ్యభిచరించడం!?

**ఎస్ ఎమ్ ఆర్ - వెంకటగిరి**

ప్రేమ అనేది ఎలా ఎక్కడ ఎప్పుడు పుడుతుందో తెలియదంటారు నిజమేనా?

పావమ్మను తాత్కాలికమైన యీ పిచ్చి సాధారణంగా పెళ్ళితో సర్దుకుంటుందంటారు!

**ఎస్ కె టి – శ్రీకాకుళం**

స్వీటుగా హాట్‌గా వుండే ప్రశ్నావళి శీర్షిక నాకు చాలా యిష్టం మీ జవాబులు పెడసరంగా వున్నాయంటారు కాని అడిగే ప్రశ్నలుబట్టేకదా మీ జవాబులు ఇన్నాళ్ళు మీరు నాస్తికులనుకున్నాను

రామ! రామ! నీకు దైవభక్తి పాపభీతీ కూడా ఎక్కువే చాదస్తంలేని శుభ్రత వుంది మా తాతలు దేవాలయంకట్టించారు (నాన్న కొంపకూడా కట్టించలేదు అది వేరేసంగతనుకోండి!) ఇతరులని ఇబ్బందిపెట్టని నమ్మకాలు, వివేకాన్ని చంపని భక్తిభావంలో దోషంలేదని నమ్ముతాను నేను అసలుయీఆస్తికత్వం—ఒకడిసిప్లైన్‌గాభావిస్తాను

**సుజాత, కుప్పం**

కులాంతర వివాహం చేసుకోవాలంటే పెద్దలు ఒప్పుకోలేరు

పెద్దలు మీ కంటే కాస్త ముక్కు దాటి చూస్తారు వధూవరులు ఆర్జన పరులై తమ జీవితాలు తాము సాగించగలమన్న ధైర్యం కల వారై వయోజనులై వుంటే—వారు ప్రేమించుకున్నా వారి కులాలు వేరైనా వారు నిలబడకలరు కాని ఏదీ లేనివాళ్ళు 'ప్రేమించుకున్నాం' అని గంతులేస్తే—పెద్దలు ఎందుకు బాధ్యత వహించాలి?!

**జి వి కె ఆర్ హైదరాబాదు**

మీరు అదృష్ట దేవతని నమ్ముతారా?

నమ్ముతా గాని భయపడను ఎందుకో తెలుసా? ఇచ్చిన దానికంటేఎక్కువేం తీసుకుపోలేదు అని

**పి హెచ్ ఆర్ మారేడిపల్లి**

మగాళ్ళలో 95% చంచల మనస్కులు చెడ్డవాళ్ళు వుంటారని నా అభిప్రాయం మీరేమంటారు?

వాళ్ళూ అలాగే ఆడవారిలో 99శాతం చెడ్డవాళ్ళూ, చంచల మనస్కులు అనుకుంటారు ఎదుటివారిని గురించి ఎవరికి వారు అలా అనుకోవడం సహజం!

**ఎమ్ ఎస్ ఆర్ బైవలి**

ప్రశ్నలు జవాబులు నిర్వహించడానికి అర్హత లేమిటి?

నన్ను పట్టి చూస్తే—ఏమీ అక్కర లేదు!

నీళ్లలో పుట్టిన ప్రతి నీటి బుడగా కలకాలం బ్రతక లనుకుంటుంది—కాని

పొరపాటు నీటి బుడగ—క్షణికమే కాని క్షణంలో కోటి రంగులు వెదజల్లి సంతృప్తిగా బ్రతికేస్తుంది

**సి బి హెచ్ నెలూరు**

నాకు తెలియక అడుగుతాను సినిమాబాగుంటే హీరోని మెచ్చుకుంటారు బాగు లేకపోతే దర్శకుని తిట్టుకుంటారు ఎందుకని?

అది అంతే ప్రేక్షకులు ఎవర్ని ఎందుకు ఆకాశానికి ఎత్తుతారో, ఎవర్ని ఎందుకు అధఃపాతాళానికి తోస్తారో అర్థం కాదు

**బి ఎస్ విజయనగరం**

నో పద్దెనిమిదేళ్ల అమ్మాయికి తల్లి తండ్రులు స్వేచ్ఛా స్వతంత్రాలను అరికట్టి ఇంట్లో బందీ చేస్తే ఏం చేస్తుంది?

తిరగబడుతుంది అయినా తమ పెంపకంమీద నమ్మకంలేని పెద్దలే—పిల్లలని కట్టడి చేయాలని చూస్తారు

**ఎం పి వనస్థలిపురి**

మీ పుట్టిన రోజు ఎప్పుడో తెలియ చేస్తారా?


దానికేం భాగ్యం—(ఏ సంవత్సరమో అడగనంతవరకూ!) డిసెంబర 31 ●

---

## పండుగలొస్తున్నాయి ...

కరెంటు ప్రమిదలో దీపం గప్పున ఆరిపోయింది కేలండర్ టప్పున చిరిగిపోయింది పిండి వంటల పళ్ళెంలు ఫ్లయింగ్ సాసర్స్‌లా గాల్లో కెగిరిపోయాయి

ఆ గదంతా హఠాత్తుగా వ్యాపించిన చీకట్లోకి ఆశ్చర్యంగా చూస్తూ నిలబడిపోయింది సీతామాలక్ష్మి అప్పుడు శ్రీకృష్ణుడు గాల్లో ఎగురుతున్న (కరెంటుది కాదు)కర్పూర దీపంలా మారిపోయి ఇంటికప్పుదాకా ఎగిరి అక్కడాగి "ఇప్పుడయినా నీతప్పు నీ కర్థమయిందా తల్లీ? 'కొత్తపిండి వంట లింక చెయ్యను, కనిపెట్టను మీ మీకొట్టు' అనే హెడ్‌లైన్‌ని అండర్‌లైన్ చేయించి బాక్స్ కట్టించి పేపర్లో ప్రకటించు నీ భర్త నీకు దక్కుతాడు అంతేగాకుండా ప్రాయశ్చిత్తంగా మరో పదిమంది నూతన వధువుల చేత నీ కాగితాల వంటలను మాన్పించు ఆ పదిమందీ మరో వందమందిచేత చైన్‌స్కీమ్ ఉద్యమాన్ని వెంటనే ఆరంభించి నూతన వరుల జిహ్వచచ్చి జీవశ్చవాల్లా మారక ముందే వారిని కాపాడు తల్లీ నువ్వు కారణ జన్మురాలివి ఈ ఉద్యమానికి నాయకురాలివి తొల్లి నా అష్ట భార్యలూ నిర్నిరోధంగానే చిత్రహింసలకు గురి చేయగా పోయి చీమలుదూరని చిట్టడవిలో దాక్కొని ఆకు అలమూ తిని బ్రతికానేగాని ఇంటి మాటెత లేదు కొన్నేళ్ల వరకూ ఇంతిదిగా నీకెందుకు చెపుతున్నానంటే పేపరు దూరని పెద్ద పెద్ద అడవుల్లోకి నీ భర్తెళ్లిపోక ముందే ప్రకటన ఇచ్చిరా తల్లీ నీకు శుభమగు గాక!" అని కర్పూరం ఆయిపోయిన జ్యోతిలా అంతర్ధానమైపోయాడు శ్రీకృష్ణుడు ★



# ధర్మపథం

బులుసు వేంకటరమణయ్య

## శ్రీ రామాయణ తత్త్వం

మనపురాణాలలోనూ, ఇతిహాసాలలోను ఉన్న కథలు, గాథలు ఆశ్చర్యాన్ని, వినోదాన్ని కలిగిస్తూ వుంటాయి కొన్ని గాథలు విచి తంగానూ, అభూతంగానూ కానవచ్చినా, వాటిలో ఇమిడియున్న అంతరార్థాన్ని గ్రహించిన తర్వాత— అవి ఎంత సబబుగా ఉన్నదీ వ్యక్తమవుతుంది ఇట్టి నిగూడార్థాలు రామాయణంలో ఎన్నో కానవస్తాయి

దశాననుడు లంకకు అధిపతి చెడ్డస్వభావం కలవాడు శ్రీరాముని వనవాస సమయంలో అతడు మోసగించి శ్రీరాముని నుండి సీతను ఎడబాపి, లంకకు తీసుకొని పోయాడు కుంభకర్ణుడు రావణని తమ్ముడు అన్నకు అండగా ఉన్నాడు వాయుపుత్రుడైన హనుమంతుడు రాముని భక్తుడు అతడు సముద్రాన్ని దాటి, లంకకుపోయి, సీతను చూచి, సంభాషించి, ఆమె తనభర్తను తిరిగి కలిసికొనుటకు ముఖ్య కారణమైనాడు ఇది అందరికీ తెలిసిన శ్రీమద్రామాయణ కథా భాగం!

దీనిలో ఇమిడియున్న అంతరార్థం ఇది పది ఇంద్రియాలకూ - అంటే అయిదు చక్షురాదులగు జ్ఞానేంద్రియాలకూ, వాగాదులైన అయిదు కర్మేంద్రియాలకూ అధిష్ఠానమైన దేహమే లంక దానిని ఆశ్రయించియున్న అహంకార, మమకారలే రావణకుంభకర్ణులు! సీతాదేవి ప్రకృతి రాముడుపురుషుడు ప్రకృతే, పురుషుల ఎడబాటునకు అహంకార మమకార రూపమైన లవిద్య కారణం హనుమంతుడు చేతనం రామభక్తి సాధనం దానిమూలంగా చైతన్యశక్తి, మాయారూపమైన సముద్రాన్ని దాటడం సాధ్యమయింది ఆంజనేయుడు వాయు పుత్రుడంటే – ప్రాణాయామయోగ ప్రక్రియయందు మిక్కిలి సమర్థుడు అందు వల్లనే వాయు వేగంలో ఎగిరి సముద్రాన్ని లంఘించాడు ప్రాణాయామయోగశక్తి కల వారు నేలనుండి మీదికి లేవగలడం ఎరుగుదుము అందువల్లనే అతడు ప్రకృతి పురుషుల సమాగమాన్ని సాధింపగలిగాడు ఇటి శక్తి ఉన్నందు వల్లనే అతడు అందరికీ ఆరాధ్య దైవమయినాడు కూడా!




**(గత సంచిక తరువాయి)**

సాహిత్య బ్యాగ్‌లోనుంచి ఆ రోజే రవిచంద్ర పర్సనల్ అసిస్టెంట్‌గా చేరినట్లు వ్రాసి ఇచ్చిన జాయినింగ్ రిపోర్టు తీసి ముందుంచింది ఆ పేపర్‌వైపు—సాహిత్యవైపు మార్చి మార్చి చూశాడు రవిచంద్ర ఇలాటి అందాన్ని చూడటానికి బాగానే వుంటుంది కాని పగలంతా పి ఎగా ప్రక్కన వుంచుకుని పని చేయాలంటే !? తన గదికి ఎన్నో రకాలవాళ్ళ వస్తుంటారు పైగా ఇంతవరకు ఆఫీసుపని స్మూత్తుగా జరిగిపోతోంది ఈ అమ్మాయిని చూస్తుంటే ఇకమీదట అలా జరుగు తుందన్న నమ్మకం కలుగుటలేదు తనతో ఒక మాటైనా చెప్పక పి ఎ ని అపాయింట్‌చేసి పంపిన యం డి పై కోపం వచ్చింది

ఆయన ఇప్పుడు ఎక్కడవున్నా వెళ్లి మాట్లాడాలని అని అనుకుంటూ పైకి లేచాడు చేతిలో సాహిత్య అపాయింట్‌మెంట్ ఆర్డరూ — జాయినింగ్ రిపోర్టు రెండూ వున్నాయి

''సార్ ఈ ఉద్యోగం ఎంతో కష్టపడి సంపాదించుకున్నాను తిట్టండి — కోపం వస్తే కొట్టండి కానీ కడుపుమీద కొట్టకండి'' వేడుకుంటున్నట్లు చేతులు జోడించింది

భీతిహరిణిలా చూస్తున్న చక్కని పిల్ల నమస్కరిస్తూ ప్రాధేయపూర్వకంగా అర్థిస్తుంటే కాదనే మగవాడికి ఎన్ని గుండెలు కావాలి ? అందునా రవిచంద్ర సౌందర్యోపాసకుడు — కవి — మెత్తని మనస్సుగల రచయిత మరో మాట మాట్లాడక తిరిగి కూర్చుని, ఇంటర్ కమ్ టెలిఫోన్‌లో క్లర్క్‌ని రమ్మని చెప్పాడు వచ్చాక ఇంకా చేతిలోనే వున్న కవర్లు అతనికిచ్చాడు క్లర్క్ స్వామి అవి చదువుతూ సాహిత్యను చూస్తూవుంటే—రవిచంద్ర లోలోన నిట్టూర్పులు వదిలాడు

* * *

సాహిత్య వచ్చిన తర్వాత ఆఫీసులో వచ్చిన మార్పు స్పష్టంగ కనిపిస్తూనే వుంది గదిలోకి అడుగుపెట్టగానే ఆడస్పర్శ వున్నట్లు తెలుస్తుంది ఇప్పుడు శుభ్రంగా ఎక్కడి వస్తువులు అక్కడ సర్ది, ఫైల్సు కధల కట్టలు అమర్చిన విధం చూస్తే ఇప్పుడింత శుభ్రంగా వుంది అనిపించటం కంటే 'అంతకు ముందు ఎంత మురికిగావుండేది, బ్రహ్మచారి కొంపలా' అని అనిపించకపోదు

బల్లపై ఫ్రెష్‌గా వుండే పూలవాజు మరీ వచ్చినవాళ్లకి కొట్టవచ్చినట్లు కనిపిస్తూ— ''ఏమిటి గురూ ! ఏదో కొత్తగా వుందే'' అని అంటున్నారు స్నేహితులు

పి ఎ వచ్చాక పని సులువైంది ఇలాటి సౌకర్యాలు వుంటే— కొన్ని ఇబ్బందులూ వున్నాయి

ఆఫసుకు వచ్చే సాహితీ బంధువులు— స్నేహితులు ఎక్కువైనారు వచ్చిన వాళ్ళు ఒక పట్టాన— పోవట్లేదు— పని తక్కువై, తీరిక దొరికినా, వచ్చే ఆగంతకులను ఎంటర్‌టైన్ చేయటంలో బంగారులాంటి కాలం వృధా అయిపోతోంది

ఇదివరకు ఎడిటోరియల్— ఆఫీసు పని—కాక— ఇతర శాఖలు కూడా స్వయంగా తనిఖీ చేయడమే కాక— స్వంత రచనా వ్యాసంగం కొంత సాగుతుండేది సాహిత్య వచ్చాక ఎప్పటినుంచో పెండింగ్‌లోవున్న పని చేయటమేగాక— ఎప్పటికప్పడు వెనక వేస్తూ వచ్చిన పోస్టింగ్ ఆర్డర్స్ కూడా వేశారు మరో లేడీ అసిస్టెంట్ ఎడిటర్‌ని వేసుకోటమేకాక, లేడీ— టైపిస్ట్‌కు కూడా వుద్యోగం యిచ్చాడు

ప్రైవేట్ సంస్థలో ఆడవాళ్లకి ఉద్యోగాలు యిస్తే వచ్చే యిబ్బందులు ఎన్నో, లాభనష్టాలు బేరీజు వేసి, ఇంతవరకు లేడీ కేండిడేట్స్‌కు వుద్యోగాలు ఇవ్వనేలేదు ఎన్ని రెకమెండేషన్స్ వచ్చినా, వెనకేస్తూ వచ్చాడు రవిచంద్ర

''ఏం స్త్రీ ద్వేషా ? ఆడ ఎలర్జీనా !'' అని కోపంగా అడిగినవాళ్ళు వున్నారు

''స్త్రీ అంటే ఎంతో గౌరవం నమస్కరిస్తాను'' అని చెప్పి తప్పించుకునేవాడు ఎటూ వ్రతం చెడిపోయింది, అనుకుని తక్కినవాళ్లకి అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ పంపించాడు

ఆఫీసు వసంతంలో వనం పుష్పించినట్లు కళకళలాడుతుంది అంతా బాగానేవుంది సాహిత్య దగ్గరగా వుంటే ఏకాగ్రత కుదరకున్నది

ఉగాదికి కొత్త నవల ఇవ్వమని పబ్లిషర్ ఒకటే పోరు — అది పూర్తిచేయాలి అంటే సాహిత్య సీటు మార్చాలి ఎలా ?

ఆఫీసు అంతా సెంట్రల్ ఎయిర్‌కండిషన్డ్ చేయించాడు ఈ విషయాల్లో యం డి నుండి వెంటనే పర్మిషన్ వచ్చినందుకు ఆశ్చర్యపోయాడు తోటి ఉద్యోగస్థులకు సౌకర్యం కలుగుతున్నందుకు సంబరపడిపోయాడు సాహిత్యను ప్రక్క సీటునుంచి, గది ప్రక్కనే సీటు వేయించి, తేలిగ్గా గాలి పీల్చుకున్నాడు రవిచంద్ర

* * *

''మల్లె పందిరి నీడలో వున్నావు నీవు
రానా నీకోసం ఓ మల్లెపూవ్వునై
పున్నమి చంద్రుడిలా విరకాసి వున్నావు
రానా నీకోసం ఓ కలువ కన్య (పువ్వు)నై
నడి సముద్రములో పయనించే నావలో
వున్నావు నీవు
రానా నీకోసం ఓ అలనై
గండు కోకిలలా వున్నావు
రానా నీకోసం ఒ తియ్యని పాటనై
పురివిప్పిన నెమలిలా వున్నావు నీవు
రానా నీకోసం ఓ నాట్య సుందరినై
నిశబ్దనిశి రాతిరి నిరీక్షణలో వున్నావు నీవు
రానా నీకోసం అభిసారికనై ''

కవితలు చదివి తనకు నచ్చినవి ఎన్నుకుంటున్న సాహిత్య కార్డుపై వున్న ఆ కవితను చూస్తూ— అది వ్రాసిన కిషన్‌కుమారి హృదయంలోకి తొంగి చూడాలన్నట్లుగా చూస్తుంది 'మనస్సు నిండుగ వున్న ప్రియుడ్ని చేరుకోటానికి ఏ రూపమునైనా ధరిస్తానికి సంసిద్ధురాలవుతుంది స్త్రీ కాని ప్రియుడు, ఆమె కోసం అదే తపనగా — ఆర్తిగా వస్తాడా ! ?' అని తలచిన సాహిత్య,

''ఆలుచిప్పలా హృదయం చించుకుని—ఎదురు చూచే ఈ ప్రియురాలి కోసం రాలేవా ! స్వాతి చినుకువై నీవు'' అని చివర చేర్చింది

''ఏమిటి రాస్తున్నావ్ ?'' అంటూ రవిచంద్ర ఆ కార్డును తీసుకుని చదివాడు

''బాగుంది — నీవు రాయకూడదూ కవితలు కవితలు — నాటకాల జోలికి అట్టే పోటల్లేదు — రచయిత్రులు'' అన్నాడు

''రాశాను వేస్తారా ?''

''తప్పక (బాగుంటే) ఏం రాశావో చెప్పు ''

''నా కన్నులలో నీ రూపు
నా మనస్సులో నీ వలపు
నా మదిలో నీ తలపు
నా తనువునే మైమరిపించు !''

రవిచంద్ర కన్నుల్లోకి చూస్తూ మృదుమధురంగా చెప్పింది సాహిత్య

కన్నెపిల్ల కళ్లల్లోకి చూస్తూ తనపై ప్రేమను, సిగ్గను బుగ్గల్లో దాచుకుని చెపుతుంటే ఏ మగవాడి గుండె లయ తప్పదు? సాహిత్య ప్రేమలో పడిపోయినట్లే ఆ కళ్లల్లో కళ్ళు కలిపాడు కాని వెంటనే తెప్పరిల్లుకుని —

''ఫరవాలేదు— మరికాస్త ప్రయత్నిస్తే బాగా వ్రాయగలవు ''

''నా హృదయ వీణపై తొలిసారిగా
అనురాగ తరంగాలను పలికించిన
రాగ తరంగిణివి నీవు
అనురాగ తరంగిణివి నీవు'' అని కాస్త ముందుకి వంగి తియ్యగా చెప్పింది


''వ్వావావ్వావా'' అన్నట్లు ప్రశంసిస్తూ సలాము చేసాడు తమాషాగా

''ముషాయిరాలు మీ రిద్దరే ఆనందిస్తున్నారా! మీరు అనుమతి యిస్తే కమ్మని కవి సమ్మేళనం ఏర్పాటు చేస్తాను'' అంటూ వచ్చిన డిప్యూటీ ఎడిటర్ సాహిత్య పక్క కుర్చీలో కూర్చున్నాడు అతని వెనకనే వున్న గోపి నవ్వు ముఖంతో సాహిత్యను చూస్తూ మరో కుర్చీలో ఆసీనుడైనాడు

---

**జరిగిన కథ — 1** రవిచంద్ర 'రచన' వార మాస పత్రికలో మేనేజింగ్ ఎడిటర్‌గా పనిచేస్తుంటాడు అతను ప్రముఖ రచయిత కూడా ఫారిన్‌లో ఎం బి ఎ చేసివచ్చినా అతనికున్న సాహిత్యాభిమానంతో ఈ పని చేస్తుంటాడు అతను సాహిత్య ఇచ్చిన కవరులోని సారాంశం చదివి ఆశ్చర్యపోతాడు

---




ఆడగాలి తగులుతుంటే ఈ మగవాళ్లకి అలసట అనేది తెలియదు అలుపేకాదు టైం తెలియట్లేదు పొద్దుకుంకితే ఆనందించేవాళ్లు, ఇండ్లకు వెళ్లటానికి వుబలాట పడేవాళ్లు, ఎంత పనికైనా చిరాకు చూపక— నవ్వుతూ చేసుకుపోతున్నారు ఇప్పుడు ఆఫీసేకాదు శరీరాలు శుభ్రపడ్డాయి శుభ్రమైన బట్టలు వేసుకువస్తున్నారు ఈ సంగతి ముందే తెలిసి వుంటే ఎప్పుడో ఓ అరడజను అమ్మాయిలను అపాయింట్‌మెంట్ చేసేవాడు

ఆడవాళ్లు వుంటే — సరిగ్గా ఐదు గంటలకే పంపివేయవలసి వుంటుంది రాత్రి, పగలు పని చేయించుకోలేము వాళ్లు 'వెళ్లారు మేము వెళ్లొద్దా' అని మగవాళ్లు వెళ్లిపోతారు పైగా వాళ్లని వీళ్లు ఏదో అంటారు రిపోర్టులు, ఎంక్వైరీలు, ప్రేమాయణాలు అలాటి గొడవలు వస్తాయి ఆ చికాకులతో పత్రికను నడపటం మాటలా! ఇదొక తపస్సు 'ప్రతి మాగ్‌జైను వచ్చేముందు ప్రసూతి నొప్పులు పడవలసి వుంటుంది' అని అమ్మాయిలకు వుద్యోగం ఇవ్వాలంటే భయపడేవాడు

ప్రముఖులు వేదికపై అలంకరించినట్లు కావలసిన వారంతా ఆఫీసు గదిలోవున్నారు ఎడిటర్, ప్రెస్‌వాళ్లు, సర్క్యులేషన్ మేనేజర్, ఎడ్వర్టైజింగ్ డిపార్టుమెంట్ మేనేజర్, సంస్థ ప్రముఖులు చేరారు పత్రిక పురోభివృద్ధి గురించి చర్చించుకున్నారు వారపత్రిక సర్క్యులేషన్ పెరిగినందుకు ఒకరి నొకరు అభినందించుకుని, మంత్లి మార్కెట్ పెంచటానికి ప్రయత్నించాలని, కొత్త శీర్షికలు — కొంగ్రొత్త ఆకర్షణలతో పాఠకులను ఆకర్షించటానికి పథకాలు తయారుచేయాలని అనుకున్నారు

''మీ మీ పర్సనల్ సలహాలు—మీ అభిప్రాయాలు కూడా ఇవ్వాలి'' అని రవిచంద్ర ప్రతి ఒకొక్కరిని— వుద్దేశించి అన్నాడు

''సినీతారతో జవాబులు యిప్పిస్తే?'' అసిస్టెంట్ గోపి అన్నాడు

''బాగానే వుంటుంది'' రవిచంద్ర

''సార్! సినీతారల ముఖ చిత్రాలు పాత పద్ధతి నెల నెలా ప్రముఖ రచయిత — రచయిత్రులను పరిచయంచేస్తూ వారిని ముఖ చిత్రాలుగా వేస్తే?'' సాహిత్య బాల్‌పెన్ బుగ్గన గుచ్చుకుంటూ అంది

''గుడ్ అయిడియా'' అంటూ డిప్యూటి ఎడిటర్ వైపు చూశాడు రవిచంద్ర, మీరేమంటారు అన్నట్లుగా

''సాహిత్య ఏం చెప్పినా, ఏం చేసినా బాగుంటుంది!'' అని నవ్వాడు

సాహిత్యకు ఎవ్వరిపై మనస్సుందో, ఎవ్వరికి ప్రాముఖ్యత యిస్తుందో గ్రహించిన గోపి 'నేను ఆ బాల్‌పెన్‌నయినా కకపోతినే సాహిత్య బుగ్గతాకగా' అని అనుకుంటున్నాడు

అలాటి దేదో అనుకుంటూ తపనగా సాహిత్య వైపు చూస్తున్నాడని అనుకున్నాడు 'నీ సలహా ఏమిట'ని అడగబోయిన రవిచంద్ర

''సాహిత్య ఏం చెప్పినా, ఏమి చేసినా బాగుంటుంది'' గోపీ కూడా అదేమాట అంటే రవిచంద్రకీ కోపం వచ్చింది

తక్కినవాళ్లు నవ్వు దాచుకున్నారు అందమైన అమ్మాయిని సెక్రటరీగా పెట్టుకుంటే కలిగే నష్టాలు, కష్టాలు ఈ కోణంలోనుంచి ఎప్పుడు ఆలోచించలేదు సాహిత్య ప్రభావం వాళ్లకేకాదు— తనపై కూడా కొంత పనిచేస్తుందని గ్రహించాడు రవిచంద్ర

సాహిత్యను అక్కడ కూర్చున్నవాళ్లు తలొక విధంగా చూస్తుంటే తన కెందుకో కోపం వస్తుంది వాళ్ల చూపులకు తెర వేయాలనిపిస్తుంది

వారి చర్చలో ముఖ్యమైన పాయింట్స్ వ్రాసి వుంచిన కాయితం సాహిత్య నుంచి తీసుకుని— మడుస్తుండగా బాయ్ కూల్‌డ్రింక్స్ తెచ్చి అందరికి యిచ్చాడు ఆఫీసులో తక్కిన వాళ్లకి ఇవ్వమని చెప్పి, తను యం డి దగ్గరకు వెళ్లుతున్నట్లు చెప్పి— వెళ్లాడు రవిచంద్ర తక్కినవాళ్లు లేచి వారి వారి సీట్లకు వెళ్లిపోయారు

చివరగా సాహిత్య ఆఫీసు గదినుండి వస్తుండగా ఫోన్ మ్రోగింది

'రచనా '' అని ఫోన్ ఎత్తి చెప్పింది సాహిత్య

''రవిచంద్ర వున్నారా ?'' అవతలి కంఠం మెత్తగా అడిగింది

''యం డి దగ్గరకు వెళ్లారు'' అంటూ రిస్ట్‌వాచ్ చూసుకుంది సరిగ్గా ఒంటిగంట అయింది సాహిత్య భృకుటి ముడుచుకుంది

''మీరెవరో తెలుసుకోవచ్చా ''

''ఓ అభిమానిని'' అని నవ్వుతూ రిసీవర్ పెట్టేసినట్లు క్లిక్‌మని వినిపించింది

ఆ అభిమాని ఎవ్వరోకాని ప్రతిరోజు, ఇదే టైంకి, సాయంత్రం ఐదు గంటలకి చేస్తుంది కనుక్కోవాలి ఎవ్వరో! అని తలుస్తూ మెల్లగా శిరః చాలన చేసింది

రవిచంద్రకి అభిమానులు చాలామంది వున్నారు ఫోన్ కాల్స్, వచ్చే వుత్తరాలు చెప్తున్నాయి అతని ప్రేమ, అభిమానం చిటికెలో సంపాదించ వచ్చని తలచింది అందుకే ఎంతో కష్టపడి ఈ వుద్యోగం సంపాదించింది సాహిత్య మేనేజింగ్ డైరెక్టర్ మాధవరావు అంకుల్‌కి చెప్పగా ఎంతగానో అడుక్కుంటే అపాయింట్‌మెంట్ ఆర్డర్ ఇచ్చాడు రవిచంద్రతో సంప్రదించకుండా ఇవ్వటానికి ఒక్క రాగానా వప్పుకోలేదు తను వారగా చూస్తే చాలు— వెంటబడి వస్తారు చిన్నగా నవ్వితే చాలు మైమరచి పోతారు పన్నెండేళ్లకే తనకి ప్రేమలేఖలు వచ్చాయి

తన అభిమాన రచయిత, 'పతి' ఎవ్వరో కాదు— 'రచన' పత్రికకు ఎడిటర్ అని తెలిసింది అతన్ని బాగా అర్థం చేసుకోవాలని, అతని దగ్గర పని చేయాలని అనిపించింది మొదటి చూపులోనే ప్రేమ కలిగింది తన హృదయాన్ని అర్పించుకుంది చూపుల్లో, చిరునవ్వుల్లో తన మనస్సును తెలియ పరిచింది చూపుల్లో చిక్కుకున్నట్లే వుంటాడు, ప్రేమలో పడినట్లే కనిపిస్తాడు అదీ ఒక నిముషం, ఓ అరగంట— అంతలో మారిపోతాడు నిర్మల నీలాకాశంలా— గంభీర సముద్రుడిలా స్ట్రిక్ట్ ఆఫీసర్‌లా— గుమాస్తాని దరిచేరనీయని ఆఫీసర్‌లా— మౌనంతో భయపెట్టేస్తాడు కొరకరాని కొయ్య అని అనుకుంటూ వుంటే—అభిమానుల కాంపిటీషన్ ఎక్కువగానే వుంది అయినా ''మీరజాలగలడా నా యానతి సత్యాపతి'' అన్నట్లు ఈ సాహిత్యను కాదనగలడా అనుకుంటూ తలెగరేసింది

*                *                *

ఎయిర్‌కండిషన్డ్ చేసిన దగ్గరనుంచి ఆఫీసు స్టాఫ్ పది గంటలకి ముందే వచ్చేస్తున్నారు వర్కర్లకు కావలసిన సౌకర్యాలు యజమానులు అమర్చితే కావలసిన దానికంటే ఎక్కువ చేస్తారు అన్న విషయం కూడా స్పష్టమైంది

కథల దొంతర మధ్య ఇరుక్కుపోయినట్లు కూర్చున్న గోపి మాస పత్రికకు కావలసిన జోక్సు కొరకు వెతుకుతున్నాడు వచ్చిన జోక్సు చదువు తుంటే ఎప్పుడో ఎక్కడో విన్నట్లుగానే వున్నాయి, విసుగ్గా అలా అలా చూసి ప్రక్కన పెట్టుతున్నాడు టైపిస్టు కమల గోపిని చూస్తూ టైపు చేస్తోంది అతని క్రాపు పెరిగిపోయింది కత్తెర తీసుకుని వెళ్లి ఆ జుట్టు కత్తిరించేయాలనిపిస్తుంది పెద్ద అందంగా వుందని అనుకుంటున్నాడేమో అని అనుకుంటూ కాస్త గట్టిగా టకటకలాడించింది టైపిస్టును సౌండ్ ప్రూఫ్ గదిలో పెట్టాలి అ... కసిగా అనుకున్నాడు ఆర్టిస్టు తను వేస్తున్న వార పత్రిక ముఖచిత్రం సాహిత్యలా కుదిరేటప్పటికి, తనకే ఆశ్చర్యం వేసింది బొమ్మ బాగా కుదిరేలా మనస్సు దానిపై నిమగ్నం చేశాడు

ఈ రోజు పదకొండు గంటలయినా రవిచంద్ర రాలేదు! సాహిత్య మాటి మాటికి టైం చూసు కుంటూ వుంది

పి ఎ గా తను చేసే పని అంతగ లేదు కనుక కథలు చదివి, స్పెల్లింగ్ మిస్టేక్స్ లాంటివి వుంటే దిద్ది — ప్రింటింగ్‌కు పంపిస్తుంది

గోపి అలసిపోయినట్లు వెనక్కి వాలిపోయాడు చేతిలో కార్డు వేలాడుతుంది అతని వాలకం చూసి రాజారాం డిప్యూటీ ఎడిటర్—

''ఏం నాయనా! జోకులు చదివి అలసి పోయావా ?'' నవ్వుతూ అన్నాడు

''ఈ జోకులు చదువుతుంటే భోరున ఏడ్వాలనిపిస్తుంది మనవాళ్లల్లో బొత్తిగా హాస్యం నశించిపోయింది'' దీర్ఘంగా నిట్టూర్చాడు

''ఆమధ్య హాస్య కథల పోటీకి వచ్చిన కథలు చదివితే నవ్వు రాక చచ్చాను ఏడ్పు దిగమింగు కుంటే — గొంతులో నొప్పిగ వుంటుంది చూడండి— అలాగ, నవ్వు వస్తుందేమోనని ఎదురుచూస్తూ చదివానా — నవ్వు కాదు కదా — చివరికి చిరునవ్వు కూడా రాకపోయేసరికి పళ్లు జివ్వుమన్నాయి —'' అని గోపి తన బాధ చెప్పుకుంటుంటే — చిరునవ్వుతో సాహిత్య వాతెర చిన్నగా విచ్చుకుంది

''మణి మాణిక్యంగారి కాంతం కథలు చదువుతుంటే — మొలకనవ్వు మొలకెత్తి అతి హాసం చేసేదాక వదిలేది కాదు బారిష్టర్ పార్వతీశం గిలిగింతలు పెట్టేస్తాడు మరి నవ్వలేక చస్తాము''

''గోపిగారూ! మీకు జోకులు కావాలా ? మా నాన్నగారు ఓసారి కాశ్మీర్ సిల్కు క్లాత్ తీసుకుని టైలర్ దగ్గిరికి వెళ్లి జుబ్బా కుట్టమన్నారు ఆ గుడ్డను పట్టిచూచి మీకు సరిపోదు పైగా సింక్ అయిపోతుందని ఇచ్చేసాడు వస్తుంటే పాత టైలర్ కనిపిస్తే జుబ్బా కుట్టమని యిచ్చారు రెండ్రోజుల తర్వాత ఆ టైలర్ జుబ్బాకుట్టి తెచ్చి ఇచ్చాడు నాన్నగారు సంతోషపడిపోయారు 'ఆ టైలర్ సరిపోదన్నాడు' అంటూ ఈ టైలర్‌ని మెచ్చుకుంటే, టైలర్ ఉబ్బిపోయి — ''మా చిన్నోడికి కూడా జుబ్బా కుట్టాను మిగిలిన గుడ్డతో'' అని చెప్పాడు నాన్నకి ఒళ్లు మండి టైలర్ దగ్గరకు వెళ్లి నీవు సరిపోదు అని చెప్పిన క్లాత్‌తో ''నాకు, ఆ టైలర్ చిన్న కొడుక్కి జుబ్బాలు కుట్టాడు'' అని తిట్టాడు

ఆ టైలర్ ఏమన్నాడో తెలుసా ?

# "కాంప్లాన్® మాత్రమే మా కుటుంబానికి సరిఐైనది–సంపూర్ణంగా ఆరోగ్యబద్ధమైన ఆహారం."



"మా శ్రీవారు పనిలో మునిగి వుంటా రెప్పుడూ—తరచు భోజనం ఎగ్గొడుతూ ఉంటారు. ఆయనకు అందని ఆ పోషణని యిస్తుంది కాంప్లాన్."



"మా అబ్బాయి అన్నం సరిగ్గా తినడు, మారాం చేస్తాడు. వాడి పెరుగుదలకు కావలసిన ప్రొటీన్లూ, యితర ఆహార పదార్థాలూ కాంప్లాన్‌తో తప్పకుండా అందుతాయి"



"మా అమ్మ యిప్పుడే జబ్బుపడి లేచింది. ఆకలి లేదు. కోలుకునే యీ సమయంలో, కాంప్లాన్ ఆదర్శమైన తీరులో పుష్టినిస్తుందనిపిస్తోంది."

## కేవలం కాంప్లాన్® లోనే అందరికీ అవసరమయ్యే 23 కీలక ఆహార పదార్థాలున్నాయి.




"ఇంట్లో పని చేసిచేసి అలసిపోతాన్నేను. మరింత పోషణ అవసరమనిపిస్తుంది ఒక్కొక్కప్పుడు. మరి కాంప్లాన్, నేను మా కుటుంబానికి యివ్వగలిగినంత యిచ్చేలా చేస్తుందనిపిస్తుంది."


కేవలం కాంప్లాన్‌లోనే శాస్త్రీయంగా రూపొందించిన పాళ్ళలో, మన శరీరానికి ప్రతిరోజూ అవసరమయ్యే 23 కీలక ఆహార పదార్థాలున్నాయి...ప్రొటీన్లు, కార్బొహైడ్రేట్లు, కొవ్వు పదార్థాలు, విటమిన్లు, ఖనిజ పదార్థాలు. డాక్టర్లు ఎక్కువగా సిఫార్సు చేసే ఆరోగ్యబద్ధమైన పానీయం.


రుచికరమైన చాక్లెట్, ఏలక్కాయ–కుంకుమపువ్వు, స్ట్రాబెరీ సువాసనలలో దొరుకుతుంది—ప్లెయిన్ (సాదాగా) కూడా.

# కాంప్లాన్®

## —సంపూర్ణంగా ఆరోగ్యబద్ధమైన ఆహారం.

GLC-10-2316 TL




"ఆ ట్రైలర్ కొడుకు చిన్నవాడు నా కొడుకు పెద్దవాడు" అని చెప్పాడు

గోపి నవ్వాడు సీరియస్‌గా లెటర్స్ డిస్పాచ్ చేస్తున్న క్లర్క్ హరి "మరో జోకు" అని అడిగాడు

"ఒక రిచ్ వోల్డు మాన్ చనిపోయాడు అతనికి దహన సంస్కారాలు చేసి వచ్చిన బంధువులు ఆత్రంగ ఒక దగ్గర చేరారు, ముసలివాడు వీలునామాలో ఏమి వ్రాశాడోనని

"నేను ఆరోగ్యంగా తెలివిలో వున్నప్పుడే ఈ వీలునామా వ్రాశాను నాకున్నదంతా ఖర్చు చేశాను—" అని వుంది

ఆఫీసులో అందరూ నవ్వారు హరి ముత్యాల్లాంటి అక్షరాలతో ఆ జోకులు రాస కింద తన పేరు రాసి, తెచ్చి నవ్వుతూ గోపికి ఇచ్చాడు రాజారాం కూడా తను రాసిన రెండు కథలు గోపికి యిచ్చి— "వచ్చేవారం వారపత్రికకు— మాసపత్రికలు ఇవ్వవోయ్" అంటూ హుకూం జారీచేసి సిగరేట్ వెలిగించుకుని బయటికి వెళ్ళాడు

"ఆయన కథలు రాస్తారా! కొంపదీస మధురాంతకం వీరేనా" సాహిత్య కళ్ళు విప్పారించి అడుగుతుంటే పెద్ద జోకు వేసినట్లు— హరి నవ్వాడు

"వీరు వారు కాదు కాని పాలిక, పరకా అవసరమైనప్పుడు— ఇలా కథలు వ్రాసి అర్జంటుగా యిచ్చేస్తుంటారు ఆయన పేరు కాదు— నోటికి వచ్చిన పేరు వ్రాస్తుంటారు" అని గోపి చెప్పాడు

అందుకే అప్పుడప్పుడు ఏవో కొత్త పేర్లు కనుపిస్తుంటాయి మళ్లీ మళ్లీ కనిపించవు అదా సంగతి అన్నట్లు కమల— సాహిత్య ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు

"నేనో గేయం చెప్పనా" ఒక్క చూపు విసిరి సాహిత్య చెప్పింది

"అదిగో మేడ మేడ ప్రక్కన గోడ — గోడ ప్రక్కన దూడ — దూడ ప్రక్కన పేడ — పేడ ప్రక్కన పిడక — పిడక ప్రక్కన పిల్ల"

ఘొల్లుమన్నట్లు అందరూ ఒకేసారి నవ్వారు హరి నవ్వుతూ గబగబా వ్రాస్తుంటే,

## రా గా గ్ని

"ఇది నా స్వంతం కాదు" అని సాహిత్య అంటే మరోసారి ఫక్కుమన్నారంతా — అందరూ నవ్వుతున్న సమయంలో రవిచంద్ర ఆఫీసు గదిలో అడుగుపెట్టాడు అతని చూపులు చిరునవ్వులు చిందిస్తున్న సాహిత్యపై నిలిచాయి ఆ రోజే విచ్చుకున్న గులాబీలా ఫ్రెష్‌గా వుంది సాహిత్య అలా నవ్వుతూ అప్రయత్నంగా ద్వారం వైపు చూచింది సూర్యోదయంతో విచ్చుకున్న కమలంలా, చంద్రోదయం చూచి

### "అభ్యుదయం"

గతానికి
మెరుగులు దిద్దడం కాదు !!
భవిష్యత్తు వైపు
పరుగులు తీయడం !!!

### "మొలవదు !"

ఉత్సాహం
అగ్నిపర్వతం లాంటిది !!
దానిపై ఏ సందేహపు మొలక
మొలవదు !!!

### "కోరిక"

నలుగురూ తనను చూసి
నవ్వని జీవితం !
తాను నవ్వుతూ
గడిపే జీవితం
ప్రతి స్త్రీ
కోరుకుంటుంది !!!

— "సాయిబాబ"

సంబరపడిన చకోరంలా రవిచంద్రను చూడగానే కలిగిన సంతోషం ఆ కళ్లల్లో చిందులాడింది

అర్కేందు సంగమంలో ఎగిసిపడే కెరటాలులా సాహిత్య గుండె ఎగిసిపడుతున్నదని ఎత్తైన వక్షస్థల కదలిక చెప్పతున్నది ఆ గుండెల సవ్వడి రవిచంద్రకి వినిపిస్తూనే వుంది

మీరా కృష్ణునిలో లీనమైనట్లు — సాహిత్య చూస్తున్నది ఎవ్వరివైపు ? గోపి అటూ చూశాడు

"గుడ్ మార్నింగ్ సార్ !"

"గుడ్ మార్నింగ్ బాస్ !"

"నమస్కారం సార్ !"

అందరి అభివాదాలు అందుకున్నట్లు తల వూపుతూ — ఆఫీసు గదిలోకి పోతూ —

"నవ్వుల వర్షం కురిసినట్లుంది" అంటూ నేలపై అటు ఇటు చూస్తూ వెళ్లాడు, నీటిని దాటుతున్నట్లు

"బాస్ భలేగా మాట్లాడుతారు" అని హరి అన్నాడు

"నవ్వుతూనే ఇచ్చేటప్పుడు బాగా అంటిస్తాడు కూడా" గోపి నొసలు ఎగురవేశాడు

అంతవరకు ఎక్కడ వున్నాడోగాని—అటెండరు ఎంతో పనిచేసి అలసిపోయినవాడిలాగ వచ్చి తలుపు దగ్గర స్టూలు ఆక్రమించుకుంటూ మెల్లిగా తలుపుకున్న అద్దంలో నుంచి చూశాడు

రవిచంద్ర నిస్త్రాణగా వెనక్కివాలి — కణతలు నొక్కుకోవటం కనుపించింది ఇటు తిరిగి — 'బాస్‌కి తలనొప్పిగా వున్నట్లుంది' అని సైగచేసి తనవైపు చూస్తున్న వాళ్లకి చెప్పాడు

కాయితాలు తీసుకుని వస్తున్న గోపి తిరిగి కూర్చుంటూ— "అయితే ఇప్పుడే పోకూడదు" అని స్వగతంగా అనుకున్నాడు

చక్కని కారు పిల్ల ప్రేమనంతా కళ్లల్లో నింపుకుని ఇంపుగా సొంపుగా చూస్తే మగవాడి బ్లడ్‌ప్రెషర్ ఎక్కువ అవుతుంది తలనొప్పి వస్తుంది నిర్మలంగావున్న తన మానస సరోవరంలో రాళ్లు రువ్వుతూ కవ్విస్తుంది చిలిపి పిల్ల— చెదురుతున్న మనస్సు నిమ్మళపరచుకొనేటప్పటికి ఈ తలనొప్పి వస్తుంది ఏది మనకు అవసరంలేదో— వద్దు అనుకుంటామో అదే కావాలనిపిస్తుంది ఆ

విద్యార్థిలోకం వ్యాసరచన పోటీలో మొదటి బహుమతి రు 1000/- లు పొందిన వ్యాసం

# మా విద్యార్థిలోకం ఆశయాలు

ప్రతి పనికి ఒక ఆశయం వుంటుంది ఆశయం లేని పనికి, ప్రయత్నానికి అర్థం వుండదు విద్యార్థుల లక్ష్యము జ్ఞానమునార్జించి, ప్రావీణ్యతను అభిరుచిగల విద్యలను సంపాదించడము విద్యార్థులు తాము నేర్చుకొన్న విద్యకు సార్థకత చేకూర్చాలని తాపత్రయపడతారు ప్రతి విద్యార్థికి ఒక ఆశయం వుంటుంది కొంతమంది విద్యార్థులు డాక్టరుగా రోగుల సేవ చేయాలని, లాయరుగా న్యాయంకోసం పోరాడాలని లేదా అధ్యాపకుడుగా విద్యార్థులను ఉత్తమ వ్యక్తులుగా తీర్చిదిద్ది తమ నిర్మాణ శక్తిని ప్రదర్శించాలనుకొంటారు ఇంకొందరు వృత్తివిద్యలు నేర్వాలని, చేతిపనులను ప్రోత్సహింపవలెనని, సాంకేతికపరంగా అభివృద్ధి సాధించాలని, ఆధునిక వ్యవసాయ పద్ధతులను క్షుణ్ణంగా అభ్యసించి దేశమును వ్యవసాయ రంగంలో ముందంజ వేసేటట్లు చూడాలని కలలు కంటారు కాని వారి ఆశయాలకు ఆదిలోనే ఆటంకాలెదురవుతాయి ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా ఎదురయ్యే సమస్యలున్నాయి ప్రప్రథమంగా విద్యాలయాలలో తగిన వాతావరణం లేకపోవడం విద్యాలయాలకు, రాజకీయాలకు సంబంధం లేకుండా చేయాలి ఎందుకంటె స్వార్థపరులగు కొందరు నాయకులు విద్యార్థులను లొంగదీసికొని అవసరాలకు వినియోగించుకొంటారు విద్యాలయాలలో తగినంత బోధనా సిబ్బంది వుండదు అటు డిగ్రీలు పూర్తిచేసి వూరకే పడివున్నవారు, ఇటు అధ్యాపకులు లేని విద్యాలయాలు కోకొల్లలు కాబట్టి తగినంత బోధనా సిబ్బందిని ఏర్పరచవలసిన బాధ్యత ప్రభుత్వానిది విద్యార్థుల, అధ్యాపకుల సమ్మెలతో, సెలవులతో విద్యాలయాలు పనిచేసేది కొన్ని రోజులు మాత్రమే పరీక్షల గడువును పెంచితే సమయము నష్టమయ్యేది విద్యార్థులకే అభిరుచి లేని విద్యలనుకూడ తప్పక చదవవలసి వున్నందున విద్యార్థులకు తలకుమించిన బరువు అవుతుంది కాబట్టి మొదట నుండి విద్యార్థులకు అభిరుచిగల విద్యలో మాత్రమే శిక్షణ ఇప్పించాలి ఇంకొక ముఖ్యమైన సమస్య సీట్ల కొరత తగినన్ని విద్యాలయాలు లేకపోవడమే ఈ సమస్యకు కారణము ధనవంతులు మాత్రమే డబ్బుపోసి సీట్లను కొనగల్గుతున్నారు మరి బీదవారు? వారి ఆశయాలు? తగినన్ని విద్యాలయాలను ఏర్పరచే కార్యక్రమం ప్రభుత్వం త్వరగా చేపట్టాలి పుస్తకాలు, నోట్‌బుక్‌లు, పెన్, పెన్సిల్ మొదలైన విద్యాసామగ్రి ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి బీద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇస్తున్నాం అని ప్రభుత్వం బాధ్యతను దులిపేసుకొంటుందేమో కాని ఆ స్కాలర్ ష్‌లు విద్యావసరాలకు ఏమాత్రం సరిపోవు పైగా ప్రాథమిక తరగతులను మొదలుకొని యూనివర్సిటీ స్థాయివరకు పుస్తకాల కొరత ఏర్పడడము శోచనీయం ఇంటర్, యూనివర్సిటీ, సెకండరీ బోర్డులలో అనేక అవకతవకలు జరుగుతున్నాయి డబ్బు లిస్తే చాలు పాసవుతాం అనేంతవరకు వచ్చింది వ్యవహారం దీనినిబట్టి విద్యాస్థాయి ఎంతవరకు దిగజారిందో తెలుస్తుంది పరీక్ష పేపర్లు దిద్దే వారి లోపాలకు, స్వార్థానికి కొంతమంది బలి అవుతున్నారు మరి కొంతమంది లాభం పొందుతున్నారు పరీక్ష సమయానికి ముందు పేపర్లు అవుట్ కావడం మొదలుకొని నఖల్ కొట్టేంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకుండా, మళ్లీ పరీక్షలను పెడుతున్నారు. ఎవరి లోపం వలననో అమాయకమైన విద్యార్థులు ఈ సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలన్నింటిని ఎదుర్కొని విద్యార్థులు తమ ఆశయాలను సాధించడమనేది దైవ నిర్ణయం. *

## రచయిత్రి పరిచయం



"నా తండ్రి శ్రీ అనంతయ్య, తల్లి అలివేలమ్మ. నా వయస్సు 18 సంవత్సరాలు. పుట్టిన తేది 1-6-1964. నివాసము కోడంగల్. నేను మహబూబ్‌నగర్ జిల్లా కోడంగల్ గ్రామము ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరముతో విద్య కొనసాగించుచున్నాను. ఎస్. ఎస్. సి. పరీక్షలోను, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరపు పరీక్షలోను ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సంపాదించాను.

నాకు చిత్రకళయందు, ఆర్ష సాహిత్యాధ్యయనము నందు ప్రీతి ఎక్కువ."

— సులోచన

---

టెంప్‌టేషన్—అలాటిది మగవాడు పుట్టినప్పటి నుంచి టెంప్‌టేషన్ ఆడదాని రూపంలో వచ్చింది ఆఫీసులో వున్నంతసేపే కాదు బయటికి వెళ్లినా సాహిత్య తలపే వెంట వస్తున్నాది మనస్సులో నుంచి తీసి, ఆఫీసుకు కొన్ని రోజులు వెళ్లకూడదన్నా ఆ వైపుకి తప్పనిసరిగా అయస్కాంతంలా లాగేస్తోంది ఇలాకాదు— సాహిత్యను ఇక్కడ నుంచి పంపేయాలి! ఎలా? అన్న ఆలోచనలో తల వేడెక్కి పోయింది

గోపి వచ్చాడు "మాటల్లో ప్రముఖ రచయిత(త్రు)లను పరిచయం చేద్దాం అనుకున్నాంకదా!" గోపి వైపు దీర్ఘంగా చూశాడు

"గోపి! సమయానికి జ్ఞాపకం చేశావు సాహిత్యను—లేడీస్‌ను ఇంటర్వ్యూ చేయమను—ఇక్కడ వున్నవాళ్లు కాదు — ఆంధ్రాలో ఎక్కడ వుంటే అక్కడికి వెళ్లమను" గోపి ఆశ్చర్యంగా చూస్తుంటే — మెల్లిగా నవ్వు తెచ్చుకుంటూ, "పి ఎ తో మనకేం పని వుంటుంది సాహిత్య తెలివిగలది — చురుకైనది పుషింగ్ నేచర్ వుంది— చక్కగా ఇంటర్వ్యూ చేస్తుంది కావాలంటే టైపిస్ట్ కమలను జత చేసి పంపు నీవు రచయితలను కవర్ చేయి — పనిలో పనిగా అన్ని రంగాల్లో ప్రముఖులను పరిచయం చేస్తే బాగుంటుంది ఏమంటావ్! నేను సంతకాలు పెట్టవలసినవి ఏమైనా వున్నాయా! క్విక్! నేను వెళ్లాలి రేపు రాను — రాజారాంగారికి చెప్పు, ఆయన ఇంకా వచ్చినట్లు లేరు"

"వచ్చారు — రెండు కథలు కూడా యిచ్చారు సిగరేట్ కాల్చుకుంటూ వెళ్లారు" గోపి నవ్వాడు.

చేయవలసిన పనులు గోపికి చెప్పి "యం. డి. ని కలుసుకుని వెళ్తా" అంటూ పైకి లేచాడు. గోపి బయటికి వచ్చాడు.

రవిచంద్ర గది నుంచి రాబోతూ తలుపుకున్న గాజు కిటికీ నుంచి చూశాడు. సాహిత్య తన పిలుపుకై వేచి సాలోచనగా ఈ గదివైపు చూస్తోంది.

సాహిత్యతో మాట్లాడకుండా వెళ్లను మనస్కరించలేదు. తిరిగి కుర్చీలో కూర్చుని ఇంటర్ కమ్‌లో "ఐ వాంట్ యు" అని చెప్పి కళ్లు మూసుకున్నాడు రవిచంద్ర.

(ఇంకా వుంది)

# శక్తి ఆరాధన

దుర్గాదేవి అగ్నివలె జ్వలించుచు శత్రు సంహార మొనర్చునది స్వయం ప్రకాశమానమైనది కర్మ ఫలములు కోరువారిచే ఉపాసింపబడిన ఈ దుర్గకే కాత్యాయని, కన్యకుమారి మొదలగు పేర్లు కలవు

దుర్గాదేవి అవతారము గురించి కేనోపనిషత్తులో ఈ విధముగా వున్నది — ఒకానొక సమయంలో రాక్షసులను జయించిన దేవతలు ఒకచోట చేరి ఎవరికివారు తామే జయమునకు కారకులమని ప్రగల్భాలు పలుకుతూ సర్వకారణ శక్తిని మరచినారు అంతట దేవి వారి యెదుట, ముందు ముక్కూ ముఖమూ లేని కాంతిపుంజమూర్తియైన యక్ష రూపంలో సాక్షాత్కరించి దేవతలను అయోమయ పరచినది ఇంద్రుడు పురమాయించగా దేవత లందరూ ఆ యక్షమును ఆరాధించగా కొంత కాలమునకు దేవి వారికి హైమవతీ రూపములో ప్రత్యక్షమై అనుగ్రహించినది

దేవీ పూజ కడు ప్రాచీనమైనది పాండవు లెంతటి కష్టమైన పనిని సాధింపవలసివచ్చినను ముందుగా దుర్గాదేవిని పూజించేవారట అజ్ఞాతవాసం పూర్తిచేసుకొని వస్తూ విరాట నగరమును సమీపించే ముందు ధర్మరాజు దుర్గాదేవిని ప్రార్థించినాడు మహాభారత యద్ధ సమయంలో శ్రీకృష్ణుని కోరిక మేరకు విజయసిద్ధికై అర్జునుడు దుర్గాస్తోత్ర మొనర్చినాడు అంతట దుర్గాదేవి అర్జునుని ముందు ప్రత్యక్షమై విజయుడవుతావని ఆశీర్వదించినది

శ్రీరాముడు వనవాసమునకు పోవు సమయంలో కౌసల్య దుర్గను ఆవాహన చేసినది

మహాకవి కాళిదాసు దుర్గాదేవి భక్తుడు తెలుగు దేశమును పాలించిన రాజరాజ నరేంద్రుడు తన రాజ్యము ''చండీ ప్రసాద లబ్ద'' మని శాసనము లలో చెప్పుకొన్నాడు ఛత్రపతి శివాజీ దుర్గాభవానీ భక్తుడు టిప్పు సుల్తాన్ తనకు యుద్ధములో విజయము కొరకు శత చండీయాగము చేయించ ప్రార్థిస్తూ శ్రీ శృంగేరీ పీఠాధిపతులకు ఉత్తరములు పంపినాడని కూడా తెలుస్తోంది

గుప్త రాజులు తమ బంగారు నాణేల మీద దుర్గ బొమ్మను చిత్రించినారు నాచనాకుతారా అనే గ్రామంలో గుప్తుల కాలపు పార్వతీదేవి ఆలయం వున్నది బాదామి చాళుక్యులు ఐహొళె గ్రామంలో దుర్గ గుడిని నిర్మించినారు

## పలు రాష్ట్రాలలో దేవి ఆలయాలు!

మహిషాసురమర్దని ఒరిస్సా దేవాలయ శిల్పాలలో ప్రాముఖ్యంగా కానవస్తుంది ఒరిస్సాలో తాల్ ముల్ అనే ఊరిలోను ఝంకడ్ గ్రామంలో మహిషమర్దనికి ప్రత్యేక దేవాలయములున్నవి భువనేశ్వర్ పట్టణం లోని వైతాల్, శిశిరేశ్వర దేవాలయాలలో చక్కటి మహిషమర్దని శిల్పాలు చూడగలము మహానది ఒడ్డున కటక్ పట్టణానికి 60 కి మీ ల దూరంలో బైదేశ్వర్ అనే గ్రామంలో దుర్గ దేవాలయమున్నది వైతాల్ దేవుల్ మహిషమర్దని శిల్పంలో మహిషాసురుడు పూర్తిగా మానవాకారంలో ను దున్నపోతు తలతోను చూపబడుట విశేషం పల్లవ, బాదామి చాళుక్య, తొలి చోళ కాలపు దుర్గ (మహిషమర్దని) శిల్పాలలో సౌమ్య స్వభావం కనిపిస్తుంది మహాబలిపురం మహిషమర్దని గుహలో ఒక చక్కటి మహిషమర్దని శిల్ప మున్నది

పూర్వకాలంలో రాజులు నగరములను నిర్మించు నపుడు ముందుగా ఆ నగర లక్ష్మిని, నగర దుర్గను ప్రతిష్ఠించే ఆచారముండేది అదే విధంగా గ్రామ రక్షణకై గ్రామ శక్తిని ప్రతిష్ఠించే ఆచారం మన దేశంలో అనాదిగా వున్నది ఏ కోట కట్టినను ముందక్కడ కోట శక్తిని ప్రతిష్ఠించుట కూడా ఆనవాయితీ రాజులు దుర్గాదేవిని నవరాత్రులూ దీక్షతో పూజించి విజయదశమి రోజున శత్రు రాజ్యాలపై దండయాత్రకు బయలుదేరేవారు రాజులు మహర్నవమినాడు యుద్ధములో ఉపయో గించే ఆయుధాలను పూజించి, సేనా నాయకులను సన్మానించి దశమినాడు దండయాత్రకు వెడలేవారు కాలక్రమేణా మహర్నవమినాడు వివిధ వృత్తులవారు వారి వారి పరికరాలను, పనిముట్లను పూజించే పద్ధతి ఏర్పడి వుండవచ్చును దుర్గాష్టమీ రోజున సరస్వతీ పూజ చేస్తారు

## దుర్గకు బలి!

మహాబలిపుర శిల్పాలలో దుర్గకు రక్తబలి సమర్పించే దృశ్యాలు, తలలు తరిగి సమర్పించే దృశ్యాలు ఉన్నవి పల్లవులలో ఎక్కువమంది శైవులు ఈ కాలంలో కాలాముఖ, కాపాలికాది

మహిష మర్దిని (ఐహొళె)





మహిష మర్దిని

(వైతాల్ దేవాలయం, భువనేశ్వర్)

తీవ్రవాద శాఖలుండేవి శంకరుడు (క్రీ శ 788-820) దేవీ పూజలోని కాపాలికాది దుష్టాచార విధానాలను ఖండిస్తూ ఆసేతు హిమాలయ పర్యంతం పర్యటన జరిపినాడు వేంగీ చాళుక్యుల కాలంలో ఆలయాలలో ప్రతి సంవత్సరం జాతరలు చేసేవారు జాతరల సందర్భంలో దేవతలను ఒక గ్రామం నుంచీ మరొక గ్రామం వరకు ఊరేగించడం ఉండేది

ఆగ్నేయాసియా దేశాలలో భారతీయ సంస్కృతి వ్యాప్తి చెందడంతో ఆ దేశాలలో శివకేశవులు, గణపతి, దుర్గ, సరస్వతి మొదలైన హిందూ దేవతలు పూజలందుకున్నారు

## ధర్మాన్ని కాపాడే జగజ్జనని!

మహిషాసురునిపై దుర్గ యొక్క విజయం, కీడును లేక అరిష్టమును పారద్రోలుటను సూచిస్తుందని కూడా కొందరి అభిప్రాయం జగజ్జనని ప్రపంచంలో ధర్మాన్ని కాపాడుతుంది కామ, క్రోధ, మద, మాత్సర్యాలను అణచివేస్తుంది

## శక్తి క్షేత్రాలు!

శ్రీశైల భ్రమరాంబ, కాశీ విశాలాక్షి, కంచి కామాక్షి, మధుర మీనాక్షి, బెజవాడ కనకదుర్గ, తిరువిడ మరుదూర్ ముక్తాంబిక కాళహస్తి జ్ఞానాంబిక, తిరువణ్ణైకా (తిరుచ్చి జిల్లా) అఖిలాండేశ్వరి, తిరువణ్ణామలైలో ఉణ్ణమూలై అవినాసి (కోయంబత్తూరు జిల్లా) కరుణాంబిక, తిరువారూర్ (తంజావూరు జిల్లా) కమలాంబిక, తిరువైయ్యారు ధర్మసంవర్ధనీ ఇవన్నీ సుప్రసిద్ధ శక్తి క్షేత్రాలు

రచన, ఫొటోలు




# ఆమె నిశ్శబ్ద సౌందర్యంలో ధ్వనిస్తుంది
# చంద్రిక లోని అందాల భాష

అందాలకు అందం 'చంద్రిక

వేలంపూల మకరందం 'చంద్రిక

వెన్నెల మెలత్తని చర్మ సౌందర్యానికి - చంద్రిక
ఆయుర్వేద మూలికలసారం - చంద్రిక

**CHANDRIKA**
AYURVEDIC SOAP

Sole distributors for Andhra Pradesh
M/s Chandrika Enterprises,
10 2-317 72, Vijayanagar Colony, Hyderabad 500 457

etasa/ceh /82 1

# ఒక రోజు గడిచింది


సంచిలో ఊరగాయ సీసాలు, జామ్ సీసాలు, ప్యాకెట్లు అన్నీ అందుబాటులో వున్నాయో లేదో చూసుకుని మొదటి తలుపు తట్టింది కృష్ణవేణి రెండు నిమిషాలకు తలుపు తెరుచుకుంది

"బాగున్నారా విజయగారూ !" చిరునవ్వుతో పలకరించింది

"సమయానికి వచ్చావు దేవతలాగ రా తల్లీ" ఆనందంగా ఆహ్వానించింది విజయ

"ఏమయిందండీ ?" బరువుగా వున్న సంచీ క్రిందపెట్టి కర్చీఫ్‌తో ముఖం తుడుచుకుంది కృష్ణవేణి

"మా యింటికి లంచ్‌కి గెస్ట్స్ వస్తున్నారు కృష్ణవేణీ ! ఈ రాక్షసి నన్ను ఒక్కపనీ చేసుకో నివ్వటంలేదు కొంచెం ఒక్క అరగంట దీన్ని పట్టుకోతల్లీ ! నీకు పుణ్యముంటుంది" కృష్ణవేణి చేతుల్లో పదినెల్ల కూతుర్ని వదిలేసి వంటింట్లోకి



పరిగెట్టబోతున్న విజయ చెయ్యి పట్టుకుని ఆపింది కృష్ణవేణి

"ఏమిటండీ ! ఇది అన్యాయం ! మీది మొట్ట మొదటి ఇల్లు మీరు ఇక్కడే నన్ను కూర్చో బెట్టేస్తే "

"ఇప్పుడే వచ్చేస్తున్నా" ఆమె మాటలు పూర్తి చెయ్యనివ్వకుండానే తన చెయ్యి వదిలించేసుకుని మాయమయిపోయింది విజయ

తిట్టుకుంటూ పాప నెత్తుకుని కుర్చీలో కూలబడింది కృష్ణవేణి కాస్త ముఖపరిచయమున్న వాళ్ళ ఇంటికి ముందు వెళ్దామని వస్తే ఆదిలోనే హంసపాదులాగ తగులుకుందీ మహాతల్లి ఇస్త్రీ చీరమీద పాప ఎక్కి తొక్కుతుంటే నిస్సహాయంగా చూస్తూ కూర్చుంది కష్టమర్లతో పరుషంగా మాట్లాడి కంపెనీ పేరు పాడుచేస్తే తన ఉద్యోగం వూడుతుంది లేకపోతే మెత్తని వాళ్ళని చూస్తే మొత్తబుద్ధవుతుందన్న సామెతగా ప్రవర్తిస్తారు జనం అంతా తన దురదృష్టం పాపని భుజాన వేసుకుని జోకొడుతూ మెల్లగా అటూ ఇటూ తిరగసాగింది ఓ గంటసేపటికి పాప నిద్రపోయింది

"విజయగారూ !" మెల్లగా పిల్చింది

"ఏమిటీ ?" గరిటె చేతిలో పట్టుకుని వచ్చిందావిడ

"పాప నిద్రపోయింది ఎక్కడ పడుకో బెట్టను ?"

బెడ్‌రూమ్‌లో పాపని పక్కమీద వేసి వచ్చింది విజయ

"ఇంతసేపు కూర్చోబెట్టేసారు మీరు కనీసం యాభై రూపాయల బిల్లు చెయ్యాలి" బతిమాలు కుంది కృష్ణవేణి

"స్టౌ ఆర్పేసి వస్తానుండు" అని వెళ్ళి తిరిగొచ్చి,

"ఏమేం వున్నాయి ?" సంచి దగ్గర కూర్చుంది విజయ

"మిక్సెడ్ ఫ్రూట్‌జామ్, మాంగోజామ్, గోంగూర్, ఆవకాయ, నిమ్మకాయ, ఫ్రెష్‌గా సాంబారుపొడి చారుపొడి" అన్నీ ఒక్కొక్కటి పైకి తీసి చూపించింది

"ఏం తీసుకోమంటావు కృష్ణవేణీ ! అమ్మ ఎలాగూ సంవత్సరానికి సరిపడా పచ్చళ్ళు పంపిస్తుంది మా ఇంట్లో బ్రెడ్ ఎవరూ తినరు ఇంక జామ్ ఏం చేసుకోను నేను ? పోనీ ఒక సాంబారుపొడి పాకెట్ ఇవ్వు"

ఉసూరుమంది కృష్ణవేణి "అన్యాయమండీ ! ఈపాటికి నాలుగు ఇళ్ళకి వెళ్ళేదాన్ని"

"అంతగా బాధపడిపోకమ్మాయ్ ! రోజూ కూర్చోవుగా మా యింట్లో !"

సీసాలు, పొట్లాలు మళ్ళీ సంచిలో సర్దుకుని బయటపడింది కృష్ణవేణి వడివడిగా నడిచి పక్కింటి బెల్ కొట్టింది

అయిదు నిమిషాలు నించుని వెళ్ళిపోదామను కుంటుండగా తలుపు తెరుచుకుంది

"ఏం కావాలి ?" కొట్టినట్లు అడిగింది తలుపు తీసినావిడ

## రాజ్యలక్ష్మి కొల్లాస్కర్

"ఊరగాయలు, జామ్, సాంబారు పొడి ఉన్నాయండీ ! ఏమైనా తీసుకుంటారా మీరు ?"

"తెల్లవారిందో లేదో అప్పుడే నీవు రెండోదానివి పెద్ద అర్జెంటు పనున్నట్లు వచ్చి బెల్ కొడతారు స్నానం చేసేదాన్ని హడావిడిగా కానిచ్చి పరిగెట్టు కుంటూ వచ్చి తలుపు తీశాను ఇలా మా ప్రాణాలు తీసేబదులు అమ్ముకునేవాళ్ళందరిలాగానే అరుస్తూ తిరగొచ్చుగా ! కావల్సినవాళ్ళు పిల్చి తీసుకుంటారు!"

చాచి చెంపదెబ్బ కొట్టాలన్న కోరిక బలవంతంగా నిగ్రహించుకుంది కృష్ణవేణి "ఇన్ని మాటలనే బదులు వద్దని ఒక్క ముక్క చెప్తే సరిపోతుంది కదండీ !"

"పౌరుషానికి మాత్రం కొదవలేదు ఏవున్నా లేకపోయినా" కృష్ణవేణి ముఖంమీదే తలుపేసేసింది

"ఛీ ! అడవి మృగాలు నయం ఇలాంటి మనుషులకన్న కాస్త గౌరవం ఇస్తే వీళ్ళ ధన రాసులేం తరిగిపోతాయో !" ఇటువంటి సంఘటనలు కృష్ణవేణి నిత్యజీవిత భాగాలైపోయినా ఒక్కోసారి ముళ్ళలా పొడిచి బాధిస్తుంటాయామె మనసును

"ఈ బ్యాగ్ మోసి మోసి కొన్నాళ్ళకి నా చేతులు పాదాలవరకు సాగిపోతాయేమో" సంచీ ఒక చేతిలోంచి ఇంకో చేతిలోకి మార్చుకుంటూ అనుకుంది ఓ అరఫర్లాంగు దూరం నడిచి మరో తలుపు తట్టింది, "ఇక్కడేం తినాలో భగవంతుడా" అను కుంటూ అంతలోనే అది దమయంతమ్మగారిల్లని గుర్తొచ్చింది "హమ్మయ్య" అనుకుంది తలుపు తీసి కళ్ళజోడు పైకి తోసుకుంటూ చూసింది దమయంతమ్మ

"ఎవరూ ?"

"నేను పిన్నిగారు కృష్ణవేణిని !"

"నువ్వామ్మాయ్ ! రా లోపలికి ! చాన్నాళ్ళ యింది నువ్వొచ్చి ఇటు రావట్లేదు ఏమిటి ?"

రిలీఫ్‌గా చాపమీద కూర్చుంది కృష్ణవేణి ఇక్కడ కొంచెం టైమెక్కువగా గడిపినా దానికి తగ్గ ఫలితం వుంటుంది దమయంతమ్మగారి కొడుకూ, కోడలూ, పిల్లలూ అందరూ తొమ్మిదింటికల్లా ఇంట్లోంచి బయటపడాలి అందుకని టిఫిన్ పని పెట్టుకోకుండా బ్రెడ్‌జామ్ బట్టర్ తినేసి భోజనం బాక్సుల్లో తీసుకుని వెళ్తారు కృష్ణవేణి వచ్చినప్పుడల్లా జామ్ బాటిల్స్ దండిగా కొంటుందావిడ

"పిన్నిగారూ! కొంచెం మంచినీళ్లివ్వండి మీకు పుణ్యముంటుంది!"

మంచినీళ్ళిచ్చి కృష్ణవేణి ప్రక్కనే కూర్చుందావిడ

"ఏం తీసుకుంటారు పిన్నిగారూ! ఈసారి మామిడిపళ్ళ జామ్ తెచ్చాను చూస్తారా?"

"చూద్దాంలేమ్మాయ్! ఎప్పుడొచ్చినా కాలు నేల నాన్నివ్వకుండా హడావిడి చేసేస్తావు ఏమిటంత ఖంగారు?" ఆవిడకి విపరీతమయిన ఖబుర్లపిచ్చి

"ఏం చెయ్యను పిన్నిగారూ! నాకూ కూర్చోవాలనే వుంటుంది అంతలోనే ఓ రెండు సీసాలు ఎక్కువ అమ్మితే నాలుగు డబ్బులు కమీషన్ ఎక్కువ వస్తుందనే ఆశ కూర్చోనివ్వదు"

"అవును కానమ్మాయ్! కుదురుగా కూర్చుని చేసుకునే ఉద్యోగంలో కుదురుకోక ఇలా ఇళ్ళట్టుకు తిరిగే పనిలో చేరావేమిటి?"

నవ్వింది కృష్ణవేణి "అయ్యో పిన్నిగారూ! మీరింకా మీ కాలంలోనే వున్నారు ఈ రోజుల్లో ఉద్యోగం దొరకటమే గగనంగా వుంది ఇంక మనం కోరుకునే వుద్యోగంమాటా! అయినా వానాకాలం చదువుకు ఇదే అదృష్టం పిన్నిగారూ ఇక్కడ కాబట్టి ఇదైనా దొరికింది అదే ఏ ఢిల్లీలోనో అయితే ఇంగ్లీషు గలగలా మాట్లాడే గ్రాడ్యుయేట్స్ కావాలి ఈ ఉద్యోగానిక్కూడా!"

"నువ్వేం చదువుకున్నావు?

"ఎనిమిదో తరగతి"

"నువ్వీపని చెయ్యకపోతే ఇల్లు గడవదేమిటమ్మా! ముచ్చటగా ఉండేదానివి ఎండనబడి నల్లగా కప్పేసిపోయావు"

కృష్ణవేణి ముఖంలో విషాదం కమ్ముకుంది "గడవదు పిన్నిగారూ!"

ఆవిడ కృష్ణవేణి పాదాల మట్టెలవంక మెడలో నల్లపూసలవంక అర్థవంతంగా చూసింది కృష్ణవేణి ఏం మాట్లాడకపోయేసరికి తనే అడిగేసింది

"మీ ఆయనేం చేస్తాడు?"

"ఏం చెయ్యరండీ"

బుగ్గలు నొక్కుకుందావిడ "అదేమిటమ్మా?"

"ఇంతకుముందు చేసేవారు పిన్నిగారూ! చేసింది చిన్న వుద్యోగమే అయితేనేం! పంచభక్ష్య పరమాన్నాలు లేకపోయినా ఉన్నదాంట్లో హాయిగానే గడిచేది స్నేహితులు ఆయనకి తాగుడు అలవాటు చేశారు చవగ్గా వస్తుంది కదాని కల్తీసారా తాగారు ఒకసారి చాలామంది చచ్చిపోయారు ఈయనకి కళ్ళు పోయాయి నాకీ పని దొరికేవరకూ అష్టకష్టాలూ పడ్డామనుకోండి దీనికైనా టెన్త్ క్లాస్ పాసవాలన్నారు అక్కడికెళ్ళి అనేక విధాలుగా బతిమాలుకుంటే నేను కొంచెం నదురుగా వున్నానని, మాట స్వచ్ఛంగా వుందని ఇచ్చారు నా పొదికేమొచ్చె! ఏం తీసుకుంటారో చెప్పండి పిన్నిగారూ!"

కృష్ణవేణిమీద జాలి పొంగిపొర్లుతుంటే అన్నీ ఒక్కొక్కటి కొనేసింది దమయంతమ్మ

"పిన్నిగారూ! మధ్యాహ్నమయిపోయింది మీరేమీ అనుకోనంటే కొంచెం ఇక్కడ కూర్చుని నేను తెచ్చుకున్న టిఫిన్ తినేస్తానండీ!"

"అయ్యో! దానికేం భాగ్యమమ్మా! డైనింగ్ టేబిల్ దగ్గరకు రా"

"వద్దులెండి పిన్నిగారూ! ఇక్కడే కూర్చుంటాను" మొహమాట పడింది కృష్ణవేణి

* * *

ఎర్రటి ఎండలో కృష్ణవేణి కస్టమర్ల కోసం మళ్ళీ వేట మొదలెట్టింది ఒకావిడ తలుపుతీస్తూనే విరుచుకుపడింది "ఏమ్మా! ఏిట్టమధ్యాహ్నం వచ్చి బెల్ కొడతావు నిద్రపోతుంటారేమోననే జ్ఞానమైనా లేదు నీకు పనయి ఇలా నడుం వాల్చానో లేదో మీ బెడద మొదలు అయినా ఈ మహానగరంలో షాపులే కరువయ్యాయా మాకు మీలాంటివాళ్ళు తెచ్చే చవకబారు సరుకు కొనటానికి! మళ్ళీ ఎప్పుడూ ఇలా వచ్చి డిస్టర్బ్ చెయ్యొద్దు వెళ్ళు!" ధామ్మని మూసేసింది తలుపు

కొంతమందికి ఇదో జాడ్యం బస్సులకీ, ఆటోలకీ డబ్బులు తగలేసి అందంగా కన్పించె షాపుల్లో ముచ్చటగా పేర్చిన వస్తువుల్ని వాటిధరతో పాటు షాపువాళ్ళ ఎస్టాబ్లిష్‌మెంటు ఛార్జీలు కూడా చెల్లించి కొనుక్కుని ఇంటికొచ్చి, వాటినిండా ఒకవేళ బూజున్నా, పురుగులున్నా, బరువు తక్కువున్నా 'మన ఖర్మ' అని సరిపెట్టుకుని వూరుకుంటారు శ్రమలేకుండా తక్కువ ధరలో కాళ్ళ దగ్గరకొచ్చిన ప్రతి వస్తువూ నాసిరకందే!

మొదట్లో ఇటువంటి సంఘటనలకి కృష్ణవేణి కళ్ళల్లో గిర్రున నీళ్ళు తిరిగేవి మూసిన తలుపు ముందే నించుని ఎవరూ చూడకుండా కళ్ళు తుడుచుకుని దడదడలాడే గుండెలతో మరో తలుపు తట్టేది రాను రానూ పువ్వులాంటి మనసు రాయిలాగా మారిపోతోంది ఇంకొన్నాళ్ళయితే ఆ రాయి కూడా మాయమయిపోతుందేమో నన్పిస్తుంది కృష్ణవేణికి

మెల్లగా నడుచుకుంటూ వెళ్ళి మరో తలుపు తట్టింది ఇంటావిడ తలుపు తియ్యగానే తన పారం అప్పగించింది కృష్ణవేణి

"ఏవీ చూపించు?"

చూపించింది

"ఏం చేసుకుంటారు దీన్ని?" జామ్‌సీసా చూపించి అడిగిందావిడ

"బేకరీల్లో, కోడిగ్రుడ్ల షాపుల్లో బ్రెడ్ అమ్ముతారు చూడండి! దాన్ని వేడి చేసుకొని వెన్న, ఈ జామ్ రాసుకుని తింటారు పిల్లలు బాగా ఇష్టపడతారు పొద్దున్నపూట టిఫిన్ పెద్దశ్రమ లేకుండా అయిపోతుంది" ఓపికగా వివరించింది కృష్ణవేణి "రుచి చూస్తారా?" శ్యాంపిల్ బాటిల్ తీసింది


"అది వద్దులేగాని ఆ గోంగూర పచ్చడి చూపించు!" రుచి చూసి చెయ్యి చీరకి తుడుచుకుంటూ అడిగిందావిడ


"ఎంత ఈ సీసా?"

"ఏడు రూపాయలండీ"

"ఏమిటీ! పిడికెడంత పచ్చడి లేదు ఏడు రూపాయలా? ఏం నడమంత్రం కాలం తల్లీ! నాలుగు రూపాయలకిస్తే తీసుకుంటాము"

"నేను కాదుకదండీ దీన్ని తయారుచేసింది? ఎవళ్ళు చేసి ఫలానా ధరకి అమ్మమంటే ఆ ధరకి



అమ్ముతాను నేను నేనెలా తగ్గించగలనండీ! బజార్లో కొంటే పది రూపాయలపైనే వుంటుంది ''

''అంత డబ్బు పోసి పచ్చళ్ళు సంసారు లెవరూ కొనలేరు తల్లీ పట్టుకెళ్ళు ''

సంచి సర్దుకోసాగింది కృష్ణవేణి ఇంతలో ఇంకొకావిడ వచ్చిందక్కడికి

''రండి వదినగారూ !'' ఆహ్వానించింది ఆ ఇంటావిడ

''ఎవరీ పిల్ల ?'' వచ్చినావిడ అడిగింది

''ఊరగాయలూ, పొళ్ళూ అవీ అమ్మకానికి తెచ్చింది ధర మరీ ఎక్కువగా వుందని ఏం తీసుకోవటంలేదు ''

''వదినగారూ ! మీరు మరీ అమాయకులండీ ! ఇలాంటివాళ్ళని ఇళ్ళల్లోకి రానివ్వకూడదు ఇదో ఎత్తు వీళ్ళు మురాలుగా వస్తేస్తూవుంటారు ఇలా ఏదో వంకన ఒకళ్ళొచ్చి అనూపానూ కనుక్కెళ్తారు తర్వాత మిగతావాళ్ళొచ్చి ఇల్లు దోచుకుంటారు '' గీతోపదేశం చేసిందావిడ కృష్ణవేణి ఆవిడని మింగేసేలా చూసింది ఇటువంటి మనుషులతో మాట్లాడటంవల్ల అనవసర ఘర్షణ తప్ప ప్రయోజనం వుండదని తెలుసు అందుకే ఇంటావిడ అమ్మో అమ్మో అంటూ గుండె బాదుకుంటూంటే ''ఇంకొంచెం గట్టిగా కొట్టుకోండి'' అని కసిగా అనుకుని సంచి తీసుకొని బయటకొచ్చేసింది

''ఏ ముహూర్తాన బయలుదేరానో ! ఈ రోజన్నీ ఇలాంటి ముఖాలు ఎదురవుతున్నాయి'' నిస్పృహగా అనుకుంది కనీసం అమ్మకం బాగా జరిగితే శరీర శ్రమ అంతగా బాధించదు ఒక్కోచోట ఇలాంటి మాటలు విన్నాగాని ''వ్రతం చెడ్డా ఫలం దక్కింది'' అన్న సంతృప్తి మిగుల్తుంది

పరధ్యాన్నంగా మరో గుమ్మం ఎక్కి బెల్ కొట్టింది లుంగీ బనియన్‌లోవున్న నడివయస్కుడొకాయన తలుపు తీశాడు కృష్ణవేణి మాటలు వింటూనే అతని ముఖం వికసించింది

''లోనికి రండి ముందు ఎదురెండ కాల్చేస్తోంది'' మర్యాదగా ఆహ్వానించాడు

కృష్ణవేణి లోనికి అడుగుపెట్టగానే తలుపు మూశాడు ఆమె భయపడలేదు ఎవరైనా హద్దు మీరితే ఎలా ఎదుర్కోవాలో ఆమెకు బాగా తెలుసు

సంచీలోంచి సీసాలు ప్యాకెట్లు తీస్తూ ఒక్కో దాని గురించి చెప్తోంది కృష్ణవేణి అతను ఆమె మాటలు వినకుండా ఆమెవంకే చూస్తున్నాడు

''సరైన సమయానికి వచ్చావు మా ఆవిణ్ణి ట్రైనెక్కించి ఇప్పుడే వచ్చాను'' అతని గొంతులో కొంటెతనం

తలెత్తి అతనివంక తీక్షణంగా చూసింది

''ఎందుకలా చూస్తావు ? ఆవిడ లేనప్పుడు ఊరగాయ అన్నం, జామ్ బ్రెడ్డేగా గతి ?''

''అయితే మీక్కావలసినది తీసుకోండి ! నేను త్వరగా వెళ్ళాలి !''

''ఎందుకంత తొందర ? అలసిపోయినట్టు కన్పిస్తున్నావు కొంచెంసేపు కూర్చుని వెళ్ళొచ్చు కదా !''

''మీ దయకి చాలా కృతజ్ఞురాలిని ఆ

## ఒకరోజు గడిచింది

కూర్చునేదేదో మా ఇంట్లోనే కూర్చుంటాను దయచేసి మీకేవేవి కావాలో చెప్పండి ''

''నాక్కావాల్సింది నిజంగా ఇస్తావా ?''

తియ్యగా నవ్వింది కృష్ణవేణి ''అడగమంటు న్నానుగా ''

ఐసయిపోయాడతను ''ఒక్క గంట నాతో గడిపివెళ్ళు వందరూపాయలిస్తాను ఎన్ని గుమ్మాలు ఎక్కి దిగితే నీకు వందరూపాయల కమీషనొస్తుంది!''

''మీరెంత మంచివారండీ ! ఒక్క గంటకి వందరూపాయలిస్తానంటున్నారు అవును ! ఆ ఫోటోలో మీ ప్రక్కన మీ ఆవిడేమిటి ! ఎంత అందంగా వుంది ! మా వారికి అందమైన పరాయి ఆడవాళ్ళంటే మహా మోజు ఊర్నించి వచ్చాక ఆవిణ్ణి మావారిదగ్గరకో రాత్రి పంపించకూడదూ! రెండువందలిస్తారేమో !''

''యూ డర్టీ బిచ్'' పళ్ళు కొరికాడతను స్పీడ్‌గా గాలిలోకి లేచిందతని చెయ్యి కృష్ణవేణి

### ఆవులపై వానజల్లులు !

పాలిచ్చే ఆవులకు మేతతోపాటు వాతావరణ పరిస్థితులు కూడా ముఖ్యమే ముఖ్యంగా పశ్చిమ జర్మనీ వంటి దేశాలనుండి ఉష్ణ మండల దేశాలు దిగుమతి చేసుకున్న ఆవులకు ఇది బాగా వర్తిస్తుంది బెర్లిన్ టెక్నికల్ యూనివర్శిటీవారి సహకారంతో బంగ్లాదేశ్‌లో జరుపుతున్న ప్రయోగాలలో మధ్య యూరపు నుండి దిగుమతి చేసుకున్న ఆవులకు కృత్రిమ వాతావరణాన్ని కల్పిస్తున్నారు ఈ ఆవుల మీద వానజల్లులు వర్షిస్తుంటాయి ఈ గోశాల పైకప్పును కూడా ప్రత్యేకంగా తయారుచేశారు మేత విషయంలో కూడా తగిన శ్రద్ధను తీసుకుని ఆధునిక పద్ధతుల ననుసరిస్తున్నారు ఈ జాగ్రత్తల వలన యూరపు ఆవులు బంగ్లాదేశ్ ఆవులకంటే ఎక్కువ పాలిస్తున్నాయని వారు ప్రకటించారు

చెంప పగలగొట్టటాన్కి ఆ చెయ్యిని గట్టిగా పట్టుకుంది

''మాటలు సరిగా రానియ్ రాస్కెల్ ! పరాయి వాడి పెళ్ళాం అందరి సొత్తు, నీ పెళ్ళాం మాత్రం పతివ్రత ? నువ్వేమైనా గుడ్డివాడివా ? నా మెళ్ళో ఇంతలావు నల్లపూసలు కన్పించటంలేదూ!''

''నంగనాచిలాగా మాట్లాడుతున్నావు నేను తలుపులేస్తుంటే ఎందుకూరుకున్నావు ? అమాయకత్వమా లేకపోతే నా ఆఫర్ చాల్లేదా ?''

''నీ పరువు బజార్న పడుతుందని తలుపు వెయ్యనిచ్చాను నువు మరీ అధ్వాన్నయితే ఈ ఆవకాయ సీసా నీ నెత్తిన పగలగొట్టి ఆ కారం నీ కళ్ళల్లోకొస్తే, నువు లబోదిబో మంటుంటే అందరూ నవ్వరా ? ఆనక మీ ఆవిడకి చెప్తే ఆవిడ నీ చర్మం ఒలిచి చెప్పులు కుట్టించదా ? సేల్స్ గర్ల్స్ అంటే ఇంత లోకువా ? నేను ఈ వస్తువులు అమ్మటాన్కి వచ్చానుకాని నా శరీరం అమ్ముకోటాన్కి కాదు తలుపు నువు తీస్తావా ? నేనే తీసుకోనా ?''

కృష్ణవేణి కళ్ళల్లోకి చూశాడతను అక్కడ కోపం లేదు అసహ్యం, కాఠిన్యం, తనపై తనకున్న నమ్మకం, పట్టుదల కన్పించాయి

''రాక్షసి'' గొణుక్కుంటూ తలుపు తీశాడతను

''మీలాంటి రాక్షసుల మధ్య బ్రతకాలంటే రాక్షసినే అవ్వాలి మరి పరాయి సొమ్ముకి కక్కుర్తి పడకుండా బతకటం మీకెప్పుడు చేతనవుతుంది ? ఛీఛీ !'' అసహ్యంగా అనేసి బయటకొచ్చేసింది కృష్ణవేణి

రోడ్డుమీద నడుస్తోంది ఇంకెవరింటికీ వెళ్ళాలన్పించటంలేదామెకి పార్కు కన్పిస్తే అటువైపు నడిచాయి కాళ్ళు చెట్టుకింద కూర్చుని మోకాళ్ళలో ముఖం దాచుకుంది ఇంటిదగ్గర ఏడిస్తే పశ్చాత్తాపంతో కుంగిపోతున్న భర్త తనే దీనికంతటికీ కారణమని మరీ బాధపడతారు అతని సమక్షంలో సాధ్యమైనంతవరకూ సంతోషంగా వుండటాన్కి ప్రయత్నిస్తుంది

ఒక అరగంట తరువాత నెమ్మదిగా లేచింది కంపెనీకి వెళ్ళి డబ్బు, సరుకు హాండోవర్ చేసేసి ఇంటివైపు నడిచింది ప్రొద్దుట్నించీ సాయంత్రం వరకూ తట్టే తలుపులలో ఇదొక్కటే కృష్ణవేణి మనసులో బాధ భయం లేకుండా తట్టగలిగేది

''ఎవరూ ?'' దామోదరం కంఠం విన్పించింది

''నేనండీ ''

తలుపుతీసి సంతోషంగా ఆహ్వానించాడు ''రా కృష్ణా !''

ప్రొద్దున్న తొమ్మిది గంటలనుంచీ ఆమెకోసం ఎంతగా ఎదురుచూశాడో ఆఖరికీ ఆ నిరీక్షణ ముగిసినందుకు ఎంతటి రిలీఫ్ పొందుతున్నాడో ఆ రెండు మాటల్లో వ్యక్తీకరించాడు ఆ రెండు మాటలే ప్రతి సాయంత్రం కృష్ణవేణి పడిన శ్రమనంతా మరిపిస్తాయి

''టీ తాగుదాం రా కృష్ణా !''


''ఎందుకండీ మీరు చెయ్యటం ? ఎన్నిసార్లు చెప్పినా వినరు ఏ చెయ్యి కాల్చుకుంటారో అని భయం నాకు ''

''హాయిగా ఇంట్లో కూర్చోవలసినదానివి నా పుణ్యమా అని నానా బాధలు పడుతున్నావు కనీసం ఈ మాత్రమైనా చెయ్యనియ్యి కృష్ణా ! ప్చ్ ! ఆ రోజు కళ్ళు కాకుండా మనిషినే పోతే ఎంత బాగుండేది నీకు కనీసం సగం అవస్థ తప్పేది ''

''ఏం మాటలండీ ! ఇలాంటి ఆలోచనలతో, మాటలతో మిమ్మల్ని మీరు హింసించుకుని నన్ను హింసించకండీ ! రోజంతా ఎప్పుడు సాయంత్ర మవుతుందా ? ఇంటికెళ్దామా ! అనే ఆత్రంతో పని చేస్తాను మీరిలా మాట్లాడితే ''

''సారీ కృష్ణా ! ఇంకెప్పుడూ అనను నీవు కూడా నన్ను వారించకు నీకు టీ చేసి వుంచటం నాకు సంతృప్తిగా వుంటుంది పద !''

''దేవుడా ! రోజంతా ఏ విధంగా గడిచినా ప్రతిరోజుకీ ముగింపు మాత్రం ఇలాగే వుండనియ్యి స్వామీ !'' కన్పించని దేవుణ్ణి వేడుకుంటూ వంటింట్లోకి నడిచింది కృష్ణవేణి ★


స్త్రీజీవితంలో
ఎంతో అందమైన క్షణాలలో
ఒకభాగం ఖటావ్
ఖటావ్‌వారి టెర్కోసా చీరలు
Rediffusion/K/1618e/TL

సీరియల్

# నీలాకాశం

## శ్యామల

### 2

(గత సంచిక తరువాయి)

ఎక్కడో గడియారం గంటలు కొట్టింది నిద్ర పట్టక అటు ఇటు దొర్లుతున్న ఇందిర లెక్క పెట్టింది—పన్నెండు! అంటే రెండు గంటలనించి తను నిద్రపోవాలని ప్రయత్నిస్తున్నదన్నమాట! అయినా నిద్రాదేవి కరుణించటం లేదు నెల రోజుల క్రితం వరకు తల దిండుకి ఆనగానే నిద్ర పట్టేది ఇప్పుడు ఎంత ప్రయత్నించినా నిద్ర రావటమే లేదు ఒకవేళ నిద్రపట్టినా ఏవేవో కలలు పీడకలలు ఆ కలత నిద్రకంటే మెలకువగా ఉండటమే మంచిదేమో ననిపిస్తుంది ఒక్కోసారి

కిటికీలోనించి లోపలికి వెన్నెల పడుతున్నది నైట్‌క్వీన్ కమ్మని వాసనలను రంగరించిన చల్లగాలి వీస్తున్నది వెన్నెల చల్లదనం కాని, పరిమళాల మెత్తదనం కాని ఇందిరకు హాయినివ్వటంలేదు గుండె మంట చల్లారటంలేదు

నెల రోజులు! అమ్మ, నాన్న వెళ్ళిపోయి నెల అయింది కళ్ళలో నీళ్ళు తిరిగాయి పక్క మంచం పైన పడుకున్న ఉషను చూస్తుంటే కడుపులో చెయ్యిపెట్టి దేవినట్లే అయింది ఈ పసిపిల్లకు అమ్మ, నాన్న లేరు ప్చ్ దిండులో తల దాచుకొని నిశ్శబ్దంగా ఏడవసాగింది

ఎంతసేపు ఏడ్చినా అమ్మ, నాన్న తిరిగిరారు ఎక్కడికి వెళ్ళారో ఏం చేస్తున్నారో ఆ లోకానికి అంతా ఎప్పుడోప్పుడు వెళ్ళవలసిన వాళ్ళమే పగలంతా ధైర్యం నటిస్తూ, కంట్లో నీటిచుక్క లేకుండా, అతి సామాన్యంగా తిరగాలని ప్రయత్నిస్తూ ఉండటం— రాత్రిళ్ళు కుమిలి కుమిలి ఏడవటం —ప్చ్ భగవాన్! హాయిగా పయనిస్తున్న మా కుటుంబ నౌకను ఎందుకిలా ముంచేస్తున్నావు? మేమేమయిపోవాలి?

జరిగినదాన్ని గురించి వగచి లాభం లేదు ముందు ఏం జరగనున్నదో ఆలోచించాలి పక్కమీద లేచి కూర్చుంది ఇందిర

ఆక్సిడెంట్ కబురు అందగానే అమ్మమ్మ, మేనమామలు, పెదనాన్న అంతా వచ్చారు తమను ఓదార్చారు చేతనయిన సలహాలు ఇచ్చారు ఏ సహాయం కావలసినా ఉత్తరం రాయమని చెప్పి వెళ్ళిపోయారు అమ్మమ్మ మాత్రం మాకు తోడుగా ఇక్కడే ఉండిపోయింది

నాన్న ప్రావిడెంట్ ఫండ్ డబ్బు వచ్చింది అది బాంక్‌లో పెడ్తే వచ్చే వడ్డీతో కుటుంబం గడవదు తమ్ముళ్ళకి, చెల్లికి ఫీజులు కట్టాలి వాళ్ళ చదువులు బాగా సాగాలి చిన్న మామయ్య ఉషను తన వెంట తీసుకువెళ్తానన్నాడు ఆయనకు పిల్లలు లేరు మా ఊరిలో స్కూల్‌లో చేర్పిస్తాను, పంపించ మన్నాడు ఆలోచించి చెప్తానన్నది తను

ఆలోచించి చెప్పాలి! ఇప్పుడు తనే ఈ కుటుంబానికి పెద్ద! అమ్మ, నాన్నల సంరక్షణలో ఉన్న ముగ్ధబాలిక ఇందు కాదిప్పుడు, ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి సడెన్‌గా పెద్దదయిపోయింది

తమ్ముళ్ళకి ఆరు నెలల్లో ఇంటర్ పూర్తి అవుతుంది పరీక్షలు అవగానే తన వద్దకు పంపించ మన్నాడు పెదనాన్న ఆయన ఒక ప్రైవేటు ఫ్యాక్టరీలో పెద్ద ఉద్యోగస్థుడు ఫ్యాక్టరీలో ఏదయినా ట్రెయినింగ్‌లలో చేర్పించి వాళ్ళకు ఉద్యోగాలు ఇప్పిస్తానన్నాడు రమేష్ పాపం! డాక్టరు కావాలని ఎంత ఉబలాటపడ్డాడో! సురేష్ మాత్రం—? ఇంజనీరింగ్‌లో సీటు కోసం రాత్రింబవళ్ళు కష్టపడి చదువుతున్నాడు! వాళ్ళ ఆశలు, ఆశయాలు, కోరికలు — అన్నీ క్షణంలో నేల కూలిపోయాయి రెప్పపాటు కాలంలో జరిగిన సంఘటన — అంతా మార్చేసింది! పెళ్ళి రోజు అని పిల్లలు సినిమా టిక్కట్లు బహూకరించటమేమిటి — సినిమాకి వెళ్ళిన అమ్మ, నాన్న ఇక తిరిగి రాకపోవటమేమిటి —? ఎందుకు కొన్నామో ఆ సినిమా టిక్కట్లు! తనే రమేష్‌ని 'సంగీత్'కి పంపించి బాల్కనీ టిక్కట్లు తెప్పించింది 'మై ఫెయిర్ లేడీ' సినిమాకి 'మై ఫెయిర్ లేడీ' ఆ సినిమా టైటిల్ అంటేనే తనకు యిష్టం "అమ్మా, నువ్వే 'మై ఫెయిర్ లేడీ'వి అందుకని ఈ సినిమాకి వెళ్ళాలి!" అంది నిజంగానే అమ్మలో ఎంతో అందం ఉంది వయస్సు వచ్చినా చెరిగిపోని అందం అది అందం అంటే శరీర ఛాయ, కను ముక్కుతీరు కాదు ముఖంలో ప్రశాంతత, కళ్ళలో చల్లదనం, మాటలో మంచితనం — అదీ అమ్మ అందం స్వతహాగా మితభాషి ఆమె మాట్లాడినకొద్దీ మాటలూ నెమ్మదిగా, వినసొంపుగా ఉండేవి అసలు ఆమె ఎప్పుడూ గొంతెత్తి అరవటం కాని, ఎవరినయినా కోప్పడటం కాని తను చూడలేదు నీటుగా దుస్తులు ధరించి, ఉన్న నలభై ఏళ్ళ కంటె తక్కువగా కనిపిస్తూ ఉండేది

నాన్న అమ్మవలె మితభాషి కాదు ఎప్పుడూ గట్టిగా మాట్లాడుతూ, పెద్దగా నవ్వుతూ సందడిగా ఉండేవారు అమ్మ బదులు కూడా ఆయనే మాట్లాడుతున్నారని తాము ఉడికించే వాళ్ళు "మీ అమ్మకి వినటం యిష్టం, నాకు మాట్లాడటం యిష్టం, ఇద్దరం ఒకరికొకరం సరిపోయాం కదూ?" అనేవారు ఆయన వాళ్ళు ఒకరి నొకరు ఎంతగా ప్రేమించుకున్నారో తనకు తెలుసు ఒకరు లేకుండా మరొకరు బ్రతకలేరు — బ్రతికినా జీవచ్ఛవంలాగే! అందుకే దేవుడు ఇద్దరినీ ఒకేసారి తీసుకువెళ్ళాడు కాని, వాళ్ళ అనురాగ చిహ్నాలయిన పిల్లల విషయం మాత్రం మరిచిపోయి! చెంపల పైన నీళ్ళు కారిపోతున్నాయి ఇందిరకి ప్చ్, ఏడవటంవలన సాధించగలిగేది ఏమీలేదు! జరగనున్న దాన్ని గురించి ఆలోచించాలి

మంచం దిగి కిటికీ వద్దకు వచ్చి నిలబడింది ఇందిర వెన్నెల వానలో హాయిగా తడుస్తున్నాయి పూలు, ఆకులు ప్రశాంతంగా ఉన్న ప్రకృతిని చూస్తుంటే, 'ఈ పూలకు, ఆకులకు సౌందర్యాన్ని ప్రకటించటం తప్ప మరో బాధ్యత లేదు కదా' అనిపించింది కవి చెప్పినట్లు 'ఆకులో ఆకునై, పూవులో పూవునై, కొమ్మలో కొమ్మనై ఇచటనే దాగిపోనా' అనిపించింది నిజంగానే ఎక్కడయినా దాక్కోవాలి — ఈ గుండెలు పిండే బాధ నించి పారిపోవాలి — గొంతులో గుచ్చుకుంటున్న ఇనప హస్తాల నించి పారిపోవాలి — పైన పడుతున్న బాధ్యతల బరువు నించి తప్పించుకోవాలి — ఎక్కడయినా దాక్కోవాలి —

పేలవంగా నవ్వుకుంది ఇందిర ఎక్కడ దాక్కోవాలి? ఎక్కడ? ఎక్కడ? ఈ ప్రశ్నకు జవాబేది? తననుండి తను పారిపోవటం సాధ్యమేనా? మనసంతా అశాంతి నింపుకొని శాంతి కోసం ఎక్కడ వెతుకుతుంది? 'పిచ్చిదానా, నిన్ను కట్టివేస్తున్న బాధ నీలోనే ఉంది నీవు ఎక్కడికి వెళ్ళినా అది నీవెంటే వస్తుంది జనన మరణాలు జీవిత ధర్మం నీ తల్లితండ్రులు వెళ్ళిపోవటమనేది ఆ ధర్మాన్ని అనుసరించి జరిగినదే! గతాన్ని మార్చగలిగే శక్తి నీకు లేదు కాని భవిష్యత్తుని మలచుకోవటం, కొంతవరకైనా నీలోనే ఉంది' అని హెచ్చరించింది వివేకం

కిటికీ ఊచలపైన తల వాల్చి నిలుచుంది ఇందిర 'ఇప్పుడేం చేయాలి?' అనే ప్రశ్న 'ఇంతై, అంతై, అంతింతై' ఎదురుగా నిల్చింది ఇప్పుడేం చేయాలి??

తెలివిగల పిల్లలు రమేష్, సురేష్ కష్టపడి చదువుతారిద్దరూ వాళ్ళ తెలివితేటలకు, శ్రద్ధకు దీటయిన చదువు చెప్పించకుండా, అర్ధాంతరంగా

**జరిగిన కథ — 1** ఆ రోజు రామారావ్ సుభద్రల సిల్వర్‌జూబిలీ సెలిబ్రేషన్స్‌కి అన్ని ఏర్పాట్లు చేస్తారు వారి సంతానం ఇందిర, రమేష్, సురేష్, ఉష దానిలో భాగంగా రామారావ్, సుభద్రలను సినిమాకి పంపుతారు పిల్లలు సినిమా చూసి స్కూటర్‌మీద వస్తూ యాక్సిడెంట్‌లో మరణిస్తారు ఆ దంపతులు మధుతో ఇందిర పెళ్ళి గతంలోనే ఖాయం చేయడం జరుగుతుంది

వదిలేసి, సంపాదనలో పెట్టటం తప్ప గత్యంతరం లేదా ? కలలు, ఆశయాలు అన్నీ మట్టిలో కలిపేసి చాలీచాలని బ్రతుకులు గడపవలసిందేనా వాళ్ళు ? తనేం చేయలేదా ? ఉష— అల్లారుముద్దుగా పెరిగిన ఉష— మామయ్యగారింట్లో, పూర్తిగా వాళ్ళపైన ఆధారపడి, బ్రతుకుతుంది కాబోలు ఇక మీదట ! తల్లితండ్రులు లేని పిల్ల, ఉన్న అక్కకి, అన్నలకి కూడా దూరంగా, క్రొత్త యింట్లో, బంధువుల దయాధర్మాలపైన ఉండవలసిందేనా ? తనేం చేయాలి ?

ఉన్నది ఒక్కటే మార్గం మధుతో ఈ సమస్యలన్నీ చర్చించాలి తనంటే అతనికి ఎంతో ప్రేమ తమ పెళ్ళి స్థిరపరచారేకాని, చూడకుండానే వెళ్ళిపోయారు అమ్మ, నాన్న తమ పెళ్ళి తేదీకూడా ఇంకొక మూడు నెలలకు ఫిక్స్ చేశారు పెళ్ళయినాక ఉషను తమతోనే ఉంచుకోవటానికి మధు అభ్యంతరం పెట్టక పోవచ్చును కాని అతని తల్లితండ్రులు, అన్న, వదినలు అభ్యంతరాలు చెప్పినా తాను తప్పు పట్టకూడదు 'అన్ని బాధ్యతలు మీ మామయ్య తీసుకుంటానన్నపుడు మాకెందుకమ్మా' అని మర్యాదగానే వద్దని చెప్పేస్తారు తమ్ముళ్ళ గురించి మాత్రం తనేం చేయగలదు ? అందుకని—అందుకని— తను చేయగలిగింది, చేయవలసింది ఒక్కటే—

మధుతో మాట్లాడి తమ పెళ్ళి వాయిదా వేయాలి తను ఉద్యోగం వెతుక్కొని, తమ్ముళ్ళని మెడిసిన్, ఇంజనీరింగ్ కోర్సులలో చేర్పించాలి రెండేళ్ళలో సమస్యలు కొంతవరకయినా తీరతాయి తమ్ముళ్ళకి పుస్తకాలు కొనటం వంటి పెద్ద ఖర్చులు తీరిపోతాయి, మెరిట్ చూపించి స్కాలర్‌షిప్స్ సంపాదించగల సమర్థులు ఇద్దరూ నాన్నగారి ప్రావిడెంట్ ఫండ్ వగైరాలు తీసి అప్పుడు వాడుకున్నా ఫర్వాలేదు ఆ డబ్బు అయిపోయే సమయానికి చదువులు పూర్తవుతాయి ఉష బాధ్యత తీసుకోగల వయసు, చదువు అన్నీ వాళ్ళకు అప్పటికి వస్తాయి

పెళ్ళి వాయిదా వేయటం అంటే మధు ఏమంటాడో ? అసలు పోయిన సంవత్సరమే జరగవలసిన పెళ్ళి — మధు బామ్మగారు చనిపోవటంతో ఏడాది వాయిదా పడింది ఇప్పుడు మళ్ళీ క్రొత్త బాధ్యతలవలన పోస్ట్‌పోన్ చేయక తప్పదు సుదీర్ఘమైన ఈ జీవితంలో రెండేళ్ళంటే ఎంత ? కోర్సులలో చేర్పించటం, అవసరమైన పుస్తకాలు కొని ఇవ్వటం, స్కాలర్‌షిప్స్ కోసం ప్రయత్నించటం — అంతవరకు తను బాధ్యత వహించాలి, తప్పదు ! తర్వాత ఈ యిల్లు, నాన్నగారి ప్రావిడెంట్ ఫండ్ వాళ్ళను ఆదుకుంటాయి ఈ రెండు, మూడేళ్ళలో ఉషకు కూడా తన సంరక్షణ అవసరం ఇదే తను చేయవలసింది — కృతనిశ్చయానికి వచ్చింది ఇందిర

రమేష్, సురేష్, ఉష బంధువుల దయాధర్మాలపైన ఆధారపడి బ్రతకటం తను భరించలేదు అది తనకు చేతకాదు రామారావుగారి పిల్లలు — సుభద్ర సంతానం — మరొకరి జాలి చూపులకు లొంగి ఉండటమా ? ఊహూ, తను ఆ పరిస్థితి రానివ్వదు

తల్లితండ్రులు తనకు జన్మనివ్వటమే కాదు, పెంచి పెద్దచేయటమే కాదు, డిగ్రీ చదువు చెప్పించటమే కాదు — అమూల్యమైన ఆభరణం ఒకటి ఇచ్చారు తనకు అది ఆత్మగౌరవం తను దానిని కోల్పోలేదు తన రక్తం పంచుకున్న సోదరులు కోల్పోతుంటే చూడలేదు

పెళ్ళి వాయిదా వేయాలి

ఉద్యోగం వెతుక్కోవాలి మధుకి అంతా వివరించి నచ్చజెప్పాలి అతడు తప్పక అర్థం చేసుకుంటాడు తనకు మాత్రం పెళ్ళి రోజు వెనక్కి వెనక్కి పోవటం యిష్టమా ? కాని, తప్పదు ! మధు అర్థం చేసుకొని చేయూతనిస్తాడు

'అమ్మా, నాన్నా, ఎక్కడున్నారే, నాకు మీ దీవెనలు ఉంటాయి కదూ ?'

చిన్నగా నడిచివెళ్ళి పక్కపైన వాలింది అమ్మ దగ్గరకు తీసుకొని జో కొడుతున్నట్లు అనిపించింది నిద్రలోకి జారిపోయింది * * *

''మధూ ! ఇదీ పరిస్థితి'' అని అంతా వివరించింది ఇందిర మర్నాడే మధుకి తల్లితండ్రులు పోయాక ప్రతిరోజూ ఇందిర వద్దకు వచ్చి, కొంత సేపు గడిపి, చేతనయిన ఓదార్పు అందించి వెళ్తున్నాడు అతను

వింటున్న మధు కనుబొమలు ముడివడినాయి కాస్సేపు మవునంగా ఉన్నాక అన్నాడు, ''మీ అంకుల్ వాళ్ళ బాధ్యత తీసుకుంటామన్నారుకదా, ఇందిరా ! మళ్ళీ నీవు ఉద్యోగం చేయటం ఎందుకో, నాకు అర్థమవటం లేదు ''

''చెప్పానుకదా మధూ, వాళ్ళ ఇళ్ళలో ఉంటూ, వాళ్ళు చూపించిన ట్రెయినింగ్స్ తీసుకొని, అవి పూర్తయినాక చిన్న ఉద్యోగాలలో కుదురుకోవాలి తెలివి, చదువు పట్ల ఆసక్తి ఉన్న పిల్లల కోరికలు ఇలా లేత మొక్కలుగా ఉన్నప్పుడే త్రుంచేయటానికి నాకు మనసొప్పటంలేదు ''



"ఎం బి బి ఎస్, బి ఇ కోర్సులు చాలా కాలం పట్టే చదువులు !" చిరాగ్గా అన్నాడు

"నిజమే !" నచ్చజెపుతున్నట్లు అంది 'వాళ్ళు ఆ కోర్సులలో చేరి, కాస్త నిలదొక్కుకొని, స్కాలర్‌షిప్స్ పొందే వరకు చేయూత నివ్వాలని నా కోరిక ఆపైన ఇంటి అద్దె, బ్యాంకిలోని ఆఫీసు డబ్బు పెట్టుకొని వాళ్ళే చదువులు పూర్తి చేసు కుంటారు ఇప్పుడు ఆ మాత్రం నేను సపోర్ట్ ఇవ్వకపోతే, వాళ్ళు జీవితమంతా అసంతృప్తితో గడుపుతారు నేనూ నా స్వార్థపరత్వానికి జీవిత మంతా గిల్టీగా ఫీలవుతాను

"మీ తమ్ముళ్ళ సంగతి ఆలోచిస్తున్నావుకాని, ఇందిరా, మన విషయం ఏమిటి? పెళ్ళి చేసుకోవాలని ఎన్ని నెలలనించి ఎదురు చూస్తున్నాం ! నిజం చెప్పాలంటే రోజులు లెక్కపెడుతున్నాం! మీ పేరంట్స్ ఇట్లా పోవటం మనందరికీ పెద్ద షాక్ కాని ఇందిరా, మీ అంకుల్స్ ఏదో దారి చూపిస్తామన్నారు పిల్లలకి మన పెళ్ళి అనుకున్నట్లుగా జరిగిపోతేనే అందరికీ తృప్తి"

తల అడ్డంగా త్రిప్పింది ఇందిర

"తమ్ముళ్ళని, చెల్లిని వాళ్ళ ఖర్మానికి వదిలేసి, నా సుఖం చూసుకోలేను" స్వరం మృదువుగానే ఉన్నా, మాటల్లో ఓ గట్టిదనం ఉంది

'మీ తమ్ముళ్ళని, నన్ను త్రాసులో పెట్టి తూస్తే, వాళ్ళే ఎక్కువ తూగారంటావు !"

దెబ్బతిన్న పక్షిలాగా చూసింది ఇందిర "ఎంత అన్యాయంగా మాట్లాడుతున్నావు మధూ? నిన్ను ఎంతగా ప్రేమిస్తున్నానో, మన పెళ్ళికి ఎంతగా ఎదురు చూశానో నీకూ తెలుసు ! కాని కాని పరిస్థితులు మారాయి నా డ్యూటీ నన్ను స్పష్టంగా ఎలుస్తోంది రమేష్‌ని, సురేష్‌ని చేయి ఎట్టుకొని, సరయిన త్రోవలోకి కొంచెం దూరం నడిపించికొని, వాళ్ళను వదిలేయలేను ప్లీజ్, మధూ, అర్థం చేసుకో !"

"నన్నుకూడా నీవు అర్థం చేసుకోవాలి ఇందిరా ! ఇంకా రెండు, మూడేళ్ళు వెయిట్ చేద్దామంటున్నావు – అది నిజంగా సాధ్యమేనా? అన్ని సంవత్సరాలు వెయిట్ చేస్తానంటే మా పెద్దవాళ్ళు ఏమంటారు? పెళ్ళి కోసం, నీకోసం నేను ఎదురు చూస్తున్నట్లే, నీవూ ఎదురు

# నీలాకాశం

చూడాలనుకోవటం దురాశా? నాకంటే నీ తమ్ముళ్ళే నీకు ఎక్కువ అనుకుంటే నాకు బాధగా ఉండదూ? రెండు, మూడేళ్ళల్లో నీవు ఒనుకుంటున్నట్లుగా బాధ్యతలు తీర్తాయో, తీరవో? ఆపైన ఇంకో రెండేళ్ళు – ఇంకో నాలుగేళ్ళు – పట్టవచ్చు ! బాగా ఆలోచించు ఇందిరా ! ప్రాక్టికల్‌గా ఆలోచించకుండా, తెలివితక్కువగా పథకాలు వేసి, దానికి త్యాగం అని పేరు పెట్టుకోకు !"

చాలాసేపు మవునంగా ఉండిపోయింది ఇందిర తర్వాత చిన్నగా "త్యాగం అనే పదం కూడా నా స్ఫురణకు రాలేదు ఇది నా విధి అనుకుంటు న్నాను, అంతే"

పచార్లు చేస్తూ ఆలోచనలో మునిగిపోయాడు మధు అతని నిర్ణయం కోసం ఆశగా, ఆత్రుతగా ఎదురుచూస్తూ కూర్చుంది ఇందిర

"ఆల్‌రైట్ ఇందిరా ! నీ తమ్ముళ్ళు వాళ్ళు కోరుకున్న కోర్సులలో చేరనివ్వు మన పెళ్ళి అను కున్నట్లుగా అయిపోతుంది వాళ్ళకు ఆర్థిక సహాయం నేను చేస్తాను"

అతని ఉదారతకు కృతజ్ఞతా పూర్వకంగా చూసింది ఇందిర 'నాకు కావలసింది నీ ఉదారత కాదు మధూ, నీ ప్రేమ' అనిపించింది మనసులో ఏమూలో పైకి మాత్రం "థాంక్స్ మధూ ! కాని వాళ్ళు నీ తమ్ముళ్ళు కారు, నా తమ్ముళ్ళు వాళ్ళ బరువు బాధ్యతలు నీవికావు, నావి ! నేను ఒప్పుకో లేను ప్లీజ్, మధూ రెంగ సంవత్సరాలు చాలు– ఆగలేవా?" అభ్యర్థించింది

మధుకి పట్టరాని ఆగ్రహం కలిగింది "గుడ్‌బై !" అనేసి రివ్వున వెనక్కి తిరిగాడు

అతను వెళ్ళిపోతుంటే ఆగలేకపోయింది ఇందిర చటుక్కున ముందుకి వెళ్ళి అతని చేయి పట్టుకుంది

"నాకు నువ్వు కావాలి మధూ" అంటుంటే ప్రేమ భావంతో గొంతు గద్గదిక మయింది అతను వెళ్ళిపోతున్నాడనే బాధతో కళ్ళలో నీళ్ళు తిరిగాయి

మధు చలించిపోయాడు అతని కోపమూ మాయమయింది

"నాకూ నువ్వు కావాలి ఇందిరా ! అందుకేగా ఈ వాదన అంతా" అంటూ ఆమెను దగ్గరకు తీసుకున్నాడు అతని భుజంపైన తల వాల్చి "మధూ, ఒప్పుకున్నట్లేనా?" అంది

"నాకు ఈ వ్యర్థమైన త్యాగాలలో నమ్మకం లేదు డియర్ ! వాళ్ళ జీవితాలు ఎట్లా వెళ్ళవలసి ఉంటే అట్లా వెళ్తాయి వాటికోసం మన బ్రతుకులు నలగనివ్వకు" అన్నాడు

కాస్త వెనక్కి వచ్చి, అతని కళ్ళలోకి చూస్తూ 'అది స్వార్థం కాదా మధూ? నేను ఎంతో ఆలోచించి ఈ నిశ్చయానికి వచ్చాను దయచేసి నీవూ ఆలోచించు" అంది బాధగా

"ఇందులో నేను ఆలోచించేది ఏమీలేదు ! నీవే నీ నిశ్చయం మార్చుకోవాలి వెళ్తొస్తాను" అతను వెళ్ళిపోయాడు


రెండు చేతుల్లో ముఖం వాల్చుకొని కూర్చుండి పోయింది ఇందిర

## 3


అమ్మ, నాన్న పోయాక ఇందిరలో అదో రకం పెద్దరికం వచ్చింది ఏదో అధికారమూ వచ్చింది ఆమె చేతిలోకి ఎవరి మాటా వినటంలేదు వినటం మొదలుపెడితే నలుగురూ నాలుగు వైపులకు లాగుతారు అందువలన తనకు 'సరి' అని తోచిన పని చేయటమే కాని, అందరినీ అడగటం భావ్యం కాదని నిశ్చయించుకుంది అందువలననే ప్రస్తుతానికి పెళ్ళి మానుకొని ఉద్యోగంలో చేరాలని తను తీసుకున్న నిర్ణయం ఎవరికీ చెప్పలేదు


రమేష్, సురేష్ తిరిగి కాలేజీకి వెళ్తున్నారు ఉష బడికి వెళ్తోంది అందరికంటె పసిది కావటం వలనేమో, తల్లితండ్రులు ఇక లేరనే సత్యానికి సర్దుకోలేకపోతున్నది నిరంతరం అక్కనే అంటి పెట్టుకొని ఉంటున్నది ఇందిర ఎన్నో విధాల నచ్చజెప్పాక బడికి వెళ్తోంది కాని అక్కడా ఉండుండి ఏడుపు వస్తే ఆపుకోలేక ఏడ్చేసి, ఇంటికి పరిగెత్తుకు వచ్చి అక్క ఒళ్ళో వాలిపోతుంది

"ఉషా ! బంగారు తల్లీ ! ఏమిటమ్మా ఇది? అమ్మ, నాన్న ఎక్కడికీ వెళ్ళలేదు అదిగో, పైన మబ్బుల్లో మరో లోకంలో ఉన్నారు మనని చూస్తూనే ఉన్నారమ్మా ! నువ్వు ఏడిస్తే, అమ్మ పాపం బాధపడదూ? ఊరుకో, నా తల్లివి కదూ?"




దేశమంతటా నాగరీక యువతులు కోరి
ధరించేది ఐటెక్స్ తిలకం నారీమణుల పుష్ప
విధానాన్ని అద్భుత సౌందర్యాన్ని ప్రస్ఫుటం
చేసేటందుకే కన్నులకింపైన 14 రంగులలో
దొరుకుచున్నవి. శాస్త్రీయ విధానంలో
తయారుచేయబడు ఐటెక్స్ తిలకం
చర్మానికి ఎటువంటి హానియు కలుగజేయదు
DELUXE KUMKUM
EYETEX
SHAKE WELL
EYETEX




ఎన్నోవిధాల ఓదారుస్తుంది ఇందిర ఆ మాటల్లో ఏదో స్వాంతన లభించగా, 'అక్కని బాధ పెట్ట కూడదు' అనుకొని లేచి కళ్ళు తుడుచుకొని "స్కూలుకు వెళ్తానక్కా !" అంటూ సంచీని తీసుకొని వెళ్ళి పోతుంది

సాయంత్రాలు రమేష్‌కాని, సురేష్‌కాని, ఒక్కోసారి ఇద్దరూ కలిసికాని— ఉషని బజారుకో, పార్కుకో తీసుకువెళ్తారు పాపం, వాళ్ళూ చిన్న వాళ్ళే! తల్లితండ్రులను తల్చుకోగానే దుఃఖం పొరలి వస్తుంది అయినా చెల్లెలికోసం హుషారుగా ఉండాలని ప్రయత్నిస్తూ, ఆ పిల్ల దిగులు మాన్పించటానికి వీలయినంతా చేస్తున్నారు

మధు తమ ఇంటికి ఇటీవల ఎక్కువగా రావటం లేదన్న విషయం వాళ్ళిద్దరూ గుర్తించారు కాని తమ దిగుళ్ళు, బాధ్యతలు, చదువులు, పనులు— వీటి మధ్యలో అంతగా పట్టించుకోలేదు పార్కులో కూర్చొని ఉన్నారు, ఓ సాయంత్రం రమేష్, ఉష సురేష్ రోడ్డుమీదకువచ్చి వేరుశనగపప్పు కొంటుంటే, అల్లంత దూరాన నడిచి వెళ్తున్న మధు కనిపించాడు చప్పట్లు కొట్టి అతన్ని పిలిచాడు సురేష్

మధు దగ్గరకు వచ్చి చిరునవ్వుతో పలక రించాడు "ఏం సురేష్, ఎట్లా ఉన్నావు ? బాగా చదువుతున్నావా ?"

తలూపాడు సురేష్ "ఏమిటసలు దర్శనమే లేదు ?" అని అడిగాడు

ఒక నిమిషం నిశ్శబ్దంగా ఉన్నాక అన్నాడు మధు, "మీ అక్క నీకేం చెప్పలేదా ?"

"చెప్పటం ఏమిటి ? అసలేం జరిగింది ?"

"రెండు, మూడేళ్ళ వరకు పెళ్ళి ప్రసక్తి తలపెట్టదట ఇందిర ఉద్యోగం కొరకు చూస్తా నన్నది మీ చదువులు ఓ దారిలో పడేవరకు నేను వేచి ఉండాలంది నేను ఒప్పుకోలేకపోయాను కావాలంటే నా సంపాదనలో సాయం చేస్తా నన్నాను—"

అభిమానంతో ఎర్రబడింది సురేష్ ముఖం

"థాంక్యూ ! కాని అవసరం లేదు మేమిద్దరం పరీక్షలు అవగానే పెదనాన్నగారి ఊరికి వెళ్తున్నాం పై చదువుల ప్రసక్తి ఇప్పటికి వదిలేసుకున్నాం "

"ఇందిరకు అది యిష్టం లేదు సురేష్,

## నీ లా కా శ ం

మనలో ఎవరూ పసిపిల్లలు కాదు ఫ్రాంక్‌గా మాట్లాడుకుందాం నీవే చెప్పు – తన కోసం నేను ఏళ్ళ తరబడి ఎదురుచూస్తూ ఉండాలనటం న్యాయమేనా ?"

"అదిగో, ఉష పిలుస్తున్నది కాస్సేపు మాతో కూర్చొని వెళ్ళండి ఈ విషయాలేమీ ఉష ముందు ఎత్తవద్దు, ప్లీజ్ "

కాస్సేపు అంతా కబుర్లతో సరదాగా గడిపారు తర్వాత మధు వెళ్ళిపోయాడు ఉష, రమేష్, సురేష్ ఇంటి దారి పట్టారు

ఇంటికి వెళ్ళాక రమేష్ ఒక్కడినీ డాబా పైకి తీసుకువెళ్ళి, తనకు మధుకు మధ్య జరిగిన సంభాషణ అంతా చెప్పాడు సురేష్

"వాట్ నాన్సెన్స్' మన జీవితాలు ఎట్లా వెళ్ళవలసి ఉంటే అట్లా వెళ్తాయి అక్క ఇప్పుడు పెళ్ళి మానుకొని జాబ్ కోసం వెతకటం ఏమిటి ? నేను ఒప్పుకోలేను " అన్నాడు రమేష్ ఆవేశంగా

### వె ట్టి చా కి రి

చాకిరీ – చాకిరీ – బ్రతుకంతా చాకిరీ
ఒట్టి చాకిరీ – వెట్టిచాకిరీ
కామందుని కాదంటే
తనదంటూ యేముందని
అదేపనిగ యోచించి
బరువెక్కిన హృదయంతో
బలంగా ఒక్కసారి
గాలి పీల్చుకోబోయి
అదీ తనది కాదేమోనని
భయంతో ఆగిపోతే
అనుమానం తీరకముందే
తనువు వాలిపోయింది
"కొలువు" తీరిపోయింది

— టి ఎస్ ఎస్ రంగనాథ్

అమ్మమ్మ, ఉష నిద్రపోయేవరకు ఆగి, తర్వాత ఇందిరను నిలేశారు ఇద్దరూ

"మా చదువుల కోసం నీ పెళ్ళి మానుకోవటం ఏమిటి ? మేము ఒప్పుకుంటామనే అనుకున్నావా ?" అన్నారు

"మీ అనుమతి నేను అడగటంలేదు కదా !" నవ్వుతూ తేలికగా అంది

"అనుమతి ప్రసక్తి కాదక్కా ! మా కోసం నీవు సుఖాలు వదులుకోవటం మాకు ఇష్టమవు తుందా ?" అన్నాడు రమేష్

"రమేష్, నేను నీకంటె పెద్దదాన్ని ఎన్నో ఆలోచించి ఈ నిర్ణయానికి వచ్చాను ఇక మార్చు కొనేది లేదు ! '

"కాని అక్కా, జీ వి త ం లో—" ఏదో అనబోయాడు సురేష్

"ఇది నా జీవితం— నా యిష్టం వచ్చినట్లు మలుచుకుంటాను, సరేనా? మీరు చదువుకున్నా చదువుకోకపోయినా నేను ఉద్యోగంలో చేరి తీర్తాను ! ఇందులో వాగ్వివాదాలకు తావులేదు !" మరోమాటకు అవకాశం ఇవ్వకుండా, ఖచ్చితంగా చెప్పేసి వెళ్ళి పోయింది ఇందిర

రమేష్, సురేష్ ముఖా ముఖాలు చూసు కున్నారు 'అమ్మ, నాన్న పోయాక ఇందిర మారి పోయింది' అనుకున్నారు ఇద్దరూ ఇదివరకటి లాలిత్యం, నెమ్మదితనం ఏమయినాయి ? వాటి స్థానంలో అదోరకం పట్టుదల, పెద్దరికం వచ్చాయి ఇంతవరకు తను కంట తడి పెట్టటం చూడలేదు తెచ్చిపెట్టుకున్న గాంభీర్యంతో తిరుగుతుంటే, "అక్కా, నీ ఫీలింగ్స్‌ని అట్లా బంధించి ఉంచకు ! కరువుతీరా ఏడ్చేసెయ్, రిలీఫ్ కలుగుతుంది" అనాలనిపిస్తుంది కాని అక్క ఏడిస్తే మాత్రం తాము చూడగలరా ? తమకి అమ్మ, నాన్న అన్నీ ఇప్పుడు అక్కేకదా !

'అమ్మా, నాన్నా ! ఎక్కడున్నారు మీరు ? మాకు సరైన మార్గం చూపించరూ ? మిమ్మల్ని వదిలి మేము ఉండలేకపోతున్నాం మమ్మల్ని వదిలి మీరు ఎలా ఉండగలుగుతున్నారు ? ఎక్కడున్నారు అసలు ?' మనసులోనే ఏదేదో తల్లితండ్రులతో సంభాషిస్తూ ఉండిపోయారు వాళ్ళిద్దరూ

(ఇంకా వుంది)

## విద్యార్థి లోకం వ్యాస రచన పోటీలో ప్రత్యేక బహుమతి రు.150/-లు పొందిన వ్యాసం

# మా విద్యార్థిలోకం ఆశయాలు

మానవుడు ఆశాజీవి ప్రతి వ్యక్తికి కొన్ని ఆశలు ఆశయాలు ఉంటాయి అందునా చురుకైన మనసు, పదునైన బుద్ధిగల విద్యార్థి లోకం ఉన్నత ఆశయాలను కలిగి ఉండుట సహజం కాని ఆ ఉన్నత ఆశయ సౌధాలను ఎందరు విద్యార్థులు చేరుకోగలుగుచున్నారు ? 'చేరుకొనుటకు కృషి చేస్తున్నారు' అన్నది ఒక్క క్షణం ఆలోచించదగినదే

విద్యార్థి దశలో ప్రతి విద్యార్థి తన భవిష్య జ్జీవన మార్గంలో ఎన్నో ఘనకార్యాలను సాధించి, భావి తరాల వారికి ఒక ఆదర్శప్రాయుడుగా, నూతన మార్గ్రసష్టగా ఉండాలని కోరుకుంటాడు కాని నేటి విద్యారంగం, దాని తీరు తెన్నులు, అందలి అన్యాయ, అధర్మ, అక్రమాలు చూస్తుంటే వాని ఆశయసిద్ధి అసాధ్యసేమో ననిపిస్తుంది దిగజారిన విద్యా ప్రమాణాలు, కాపీలు, డొనేషన్లు, రికమండేషన్లు మొదలైన దురవస్థలవలన కష్టపడి చదివే విద్యార్థి అట్టడుగునే ఉండిపోతున్నాడు కుల ప్రాతిపదికపై రిజర్వేషన్‌లను ప్రవేశపెట్టుట వలన అగ్రకులములో పుట్టిన కారణముగా ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించినప్పటికి సీట్లురాక ఉద్యోగాలు లేక ఈనాటి విద్యార్థులు నిరాశా నిస్పృహలకు లోనవుతున్నారు కబట్టి కుల ప్రాతిపదిక, వ్యాపారసరళిలో సీట్లను విక్రయించుట, అధికారుల, రాజకీయ నాయకుల వత్తిడులు, మున్నగు వాటికి విద్యాసంస్థల అధినేతలు లొంగి, తమ సీట్లను అపాత్రదానం కావింపక విద్యార్థి 'దీశక్తి' ననుసరించి విద్యాదానం కావించిన దేశం విజ్ఞానపరంగా ముందంజ వేయగలదు

ఉదాహరణకు ఒక విద్యార్థి తన ఆశయాన్ననుసరించి భవిష్యత్తులో వైద్యవృత్తి నవలంబించి, దీనజనులకు ఉచితంగా సేవ చెయ్యాలనే సత్ సంకల్పముతో నున్నప్పుడు, అతడు ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణత నొందినప్పటికీ పైనచెప్పిన కారణాలవలన తనకంటె తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థి దానిని పొందుటవలన అతడు నిరాశకులోనై తన ఆశయాన్ని నెరవేర్చుకోనలేని స్థితిలో ఉన్నాడు కుల, మతాలను కూడదనే ప్రభుత్వం 'ఆ' కుల ప్రాతిపదికమీదనే సీట్లను ఉద్యోగాల నివ్వడం కడు శోచనీయం కనుక ప్రభుత్వమువారు ఆర్థిక ప్రాతిపదికమీద, మెరిట్ ననుసరించి విద్యా ఉద్యోగావకాశములను కల్పించిన వారి ఆశయాలు సఫలీకృతమగుటకు దోహదమగును

అలాగే ఎన్నో తంటాలుపడి ఉన్నత విద్య నభ్యసించి, గొప్ప రాజకీయవేత్తయై నిస్వార్థతో అవినీతి, అక్రమాలను నిర్మూలించి, సమసమాజ స్థాపనచేసి, దేశాన్ని ప్రగతిపథం వైపు పురోగమింపచేయాలనే ఆశయాలుగలవారు కొంతమంది దుష్టరాజకీయ నాయకుల కుతంత్రాలకు, స్వార్థానికి బలియైపోతున్నారు కనుక రాజకీయ నాయకులు తమ స్వార్థాన్ని విడచి, నిష్కల్మష హృదయులూ, భావి భారత పౌరులైన విద్యార్థులకు తమ సహకారాన్ని, చేయూతను అందించినప్పడే దేశం ప్రగతిపథం వైపుకు పురోగమించగల్గుతుంది

గొప్ప శాస్త్రజ్ఞుడై దేశాన్ని వైజ్ఞానికంగా ముందుకు పురోగమింపచేయాలని ఆశించినవారి ఆశయాలు ఎండమావులవుతున్నవి విద్యకు తగిన ఉపాధిలేక పొందిన విద్యకు తగిన గుర్తింపు రాక, ఆశయసిద్ధి పొందలేని అనేకులు నిరాశా నిస్పృహలతో పరాయి దేశాలకు పలాయనం చిత్తగిస్తున్నారు అది వారి తప్పు కాదు ''పెరటిచెట్టు వైద్యానికి పనికిరాదు '' అనే ధోరణిని మన ప్రభుత్వం విడచిపెట్టి మేధావుల వలసను అరికట్టి, స్వయం ఉపాధికల్పనలను అభివృద్ధిపరచి ప్రతి విద్యావంతునికి తమ సహాయ సంపత్తినందివ్వాలి ప్రతి శస్త్రజ్ఞునికి ఆర్థిక, సాంకేతిక సహాయమును కల్పించి వారి మేధాసంపత్తి మాతృదేశానికి అంకితమయ్యే అవకాశాన్ని కల్పించి ''జననీ జన్మభూమిశ్చ'' అన్న భావనను కల్పించవలెను

పై విధముగా విద్యా, శాస్త్రపరమైన ఆశయాలేకాక, కుల వ్యవస్థ నిర్మూలన, సమ సమాజ స్థాపన, వరకట్న నిషేధం, అరాచక అకృత్య నిర్మూలనము, లంచగొండితనము మున్నగు ఎన్నో ఎన్నెన్నో ఆదర్శవంతమైన ఆశయాలను విద్యార్థులు కలిగి ఉంటారు ఆయా ఆదర్శ భావాలు గల్గిన ఉత్సాహవంతులైన యువకులు, సమాజంలో జరిగే అన్యాయాలను, అక్రమాలను, అవినీతిని, మూఢాచారాలను ఎదిరించడానికి ప్రయత్నిస్తే వారిని విప్లవకారులుగా చిత్రించడం, వరకట్న నిర్మూలన, కులమతాలను రూపుమాపాలని ఉత్సాహం చూపితే తల్లిదండ్రులు వారి ఆశయాలను మొగ్గలోనే త్రుంచివేయడం జరుగుచున్నది కనుక తల్లిదండ్రులు, ప్రభుత్వమువారు వారితో సహకరించి వారి ఆశయాలనే బీజాలకు నీరుపోసి చిగురింపచేసినపుడు అవి ఫలవంతమై దేశాన్ని సుభిక్షం చేయగలవు

కనుక విద్యార్థుల ఆశయాలన్నింటిని, యువకప్రాయమున, వేడిరక్తపు ఆవేశమున సెగలు చిమ్మే పాలపొంగులుగా తీసివేయక వారి ఆశయసిద్ధికి ఏ కొద్ది ఆలంబనను కల్పించినా 'విద్యార్థి లోకం' యొక్క ఆశయాలనే 'తీవెలు' ఉన్నత సౌధాలను చేరకమానవు *

### రచయిత్రి పరిచయం




''మా నాన్నగారు పర్వతనేని శ్రీహరి రావుగారు, జూనియర్ డెప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్సు'గా పనిచేస్తున్నారు స్వస్థలం కృష్ణాజిల్లాలోని లంకపల్లి గ్రామం పెరిగింది మాత్రం (ఆంధ్ర) 'తెలుగు దేశం'లో మా నాన్నగారి ఉద్యోగరీత్యా వివిధ ప్రాంతాలు


మచిలీపట్నంలోని లేడీయాంప్తిల్ మహిళా జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ సెకండియర్ చదువుచున్నాను గ్రూప్ బై పి సి మహాకవి శ్రీశ్రీ గారి కవిత్వం, పుస్తక పఠనం, పాత సినిమాలు చూడటం, ఘంటసాలగారి పాటలు వినడం అత్యంత ఇష్టాలు

ఇది నా తొలి రచన నా తొలి రచనకే బహుమతి రావడం నాకెంతో సంతోషంగా ఉంది నా ఈ వ్యాసానికి బహుమతి నిచ్చి నన్ను ప్రోత్సహించిన ఆంధ్రపత్రిక సచిత్ర వార పత్రిక సంపాదక వర్గానికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను ''

— పర్వతనేని అన్నపూర్ణ


విమల్
మీ ఆటపాటల్లో భాగం పంచుకునే
్తమైన షర్టింగ్ శ్రేణి, విమల్ స్పోర్ట్స్
ర్టింగ్స్. ప్లెయిన్స్, చెక్స్, ప్రింట్స్,
పేనల్స్, స్ట్రైప్స్...1600కు పైగా.
విమల్ రిటైలర్‌ను వీటికోసం అడగండి:
ష్, ఛీఫ్ టెన్, హిట్ మేన్, బెన్‌హర్,
ఎల్విన్, కౌన్‌సిలర్.

# స్పోర్ట్స షర్ట్







## షర్టింగ్‌లు

సరిక్రొత్త శ్రేణి

భారతదేశపు అత్యంత అధునాతనమైన

టెక్స్‌టైల్ ప్లాంట్ సమర్పణ

# ఒక్కొక్క మెట్టు

— పూర్ణిమ



"ఈ ఏడు నా జీవితంలో దసరా పండుగకు ఓ విశేషముంది

ఎందుకో తెలుసాండీ ?

నేను నటించిన ఇంట్లో రామయ్య — వీధిలో కృష్ణయ్య శతదినోత్సవం నవరాత్రుల ప్రారంభంలోనే జరగడం.

చిన్నప్పట్నుంచీ ప్రతి సంవత్సరం బొమ్మల కొలువు ఎప్పుడు పెడదామా! అన్న ఆతురతతో దసరా కోసం ఎదురుచూస్తూండడం మామూలు

ఒకసారి ఎప్పుడమ్మా బొమ్మలు పెట్టడం ? అని గంపెడాశతో అమ్మను అడిగాను

అమావాస్య తరువాత పాడ్యమినాడు ఇంకో రెండురోజుల్లోనే పెడదాంగా ? అంది అమ్మ

అంటే — ఈవేళ తిథి ఏమిటి ? అన్నాను

పౌర్ణమి అంది అమ్మ ముసిముసి నవ్వులతో

అదెలాగమ్మా ? ఇంకో రెండురోజుల్లో బొమ్మల కొలువు పెట్టేటట్లయితే ఈవేళ పౌర్ణమి ఎలా అవుతుందమ్మా ? అన్నాను

మనింట్లో ప్రతిరోజూ పౌర్ణమే అంటే — పూర్ణిమ నీ పేరు అదే కదా ? అంది అమ్మ ఆప్యాయంగా నా తల నిమురుతూ

తల్లిదండ్రుల ఆశీస్సులతోపాటు అందరి చలవ వల్లే ఇంత త్వరలోనే తెలుగు తమిళ కన్నడ మలయాళ చిత్రాలతో బిజీ ఆర్టిస్ట్ కాగలిగాను

సాధారణంగా ప్రతి దసరా ముందు పరీక్షల హడావిడి ఉంటుంది —

ఈ ఏడు దసరా ముందు నాకు షూటింగ్‌ల హడావిడి

నవరాత్రులప్పుడు ప్రతిరోజూ బొమ్మలకు

"కొలువులోని బొమ్మలతో తెరపై కనిపించే బొమ్మ!' (ఫొటోలు శివం ')



## నటిగా ఎన్నో మెట్లెక్కాలి!

రంగులు వేసి — రకరకాల దుస్తుల్తో ఆభరణాలతో అలంకరించడం మామూలు —

ఇప్పుడు నేనూ రకరకాల గెటప్‌లతో విభిన్నమైన పాత్రలు ధరిస్తున్నాను

కాని ఈ షూటింగ్‌ల హడావిడి వల్ల క్రమక్రమంగా దసరా సరదాలకు దూరమైపోతున్నానేమో! అనే బెంగ ఓ వంక లేకపోలేదు

అలాగని బొమ్మల కొలువు పెట్టడం మానగలనా ?

చివరి మూడు ముఖ్యమైన రోజుల్లోనైనా పేరంటాలను పిలిచి తాంబూలాలు అందజేసి తీరాలి

ఆచారమంటే ఆచారమే కదా ?

అదృష్టవశాత్తు ఈ ఏడు దసరా సమయంలో మద్రాసులోనే ఉండగల్గుతున్నాను

ఐతే వచ్చే ఏడు ఈ సమయంలో ఏ కేరళ ప్రాంతంలోనో ఔట్‌డోర్ షూటింగ్ ఉంటే ?

ఈ విషయం తలచుకున్నప్పుడల్లా ఆదోళా అయిపోతూంటాను ఓసారి మా నాన్నగారు ఏమిటమ్మాయ్ దసరా కొలువు బొమ్మలాగా అలా నిలుచుండిపోయావేం ? ఏమిటాలోచిస్తున్నావ్ ? అని అడిగారు కూడా

ఆయనకేమని సమాధానం చెప్పగలను ? అబ్బే! ఏం లేదు నాన్నా! అన్నాను

కొలువులోని బొమ్మలా తెరమీద కనిపించే బొమ్మను నేను

కొలువులో ఎన్నో మెట్లుంటాయి

నటిగా నేను మరికొన్ని మెట్లు ఎక్కాలి

అందుకు మీ అందరి ఆశీస్సులూ ఎప్పుడూ ఉంటాయి కదూ ?

[జి వి జి]



అన్ని పనులు మీరు చేస్తారు మిమ్మల్ని ఎవరు చూస్తారు ?
పిల్లలు బడికి వెళ్ళారు. ఉదయం టిఫిన్ పూర్తవుతుంది. ఇక మీరు ప్రతిరోజూ చేసే పనులు ప్రారంభమవుతాయి.
అవి అలాగే కొనసాగుతాయి. పనులలో మునిగిపోతారు. ఉతకడం. ఇస్త్రీచేయడం. వంటచేయడం. కుట్టడం.
అప్పుడు ఒక కప్పు హార్లిక్స్ త్రాగితే ప్రాణం లేచి వస్తుంది.
ప్రతి రోజూ హార్లిక్స్ త్రాగడం ఆరోగ్యానికి సూచన. అందుకే లక్షలాది మంది 100 సంవత్సరాలకు పైగా హార్లిక్స్ విలువని విశ్వసించారు. ప్రపంచమంతటా డాక్టర్లు హార్లిక్స్ ఆరోగ్యానికి తగినదని సిఫార్సు చేశారు.
ఆశ్చర్యం లేదు. హార్లిక్స్‌లోని విలువైన, స్వచ్ఛమైన మూలపదార్థాలని వాటి విలువని కాపాడుకునేటట్లు, సులభంగా జీర్ణమయేటట్లు కలిపారు.
హార్లిక్స్ త్రాగటం మీ కుటుంబ జీవనంలో ఒక భాగంగా చేయండి. మీ జీవితంలోనూ ఒక భాగంగా చేసుకోండి.
Horlicks
THE IDEAL FOOD DRINK
మంచి పుష్టికరమైనది
HTD-HMM-7537

# సినిమా విశేషాలు

-జి వి జి

## తరంగిణిలో గెద్దముక్కు పంతులు

రాఘవేంద్రరావు (పి ఎల్ నారాయణ) ఇంట్లోకి గెద్దముక్కు పంతులు (గొల్లపూడి) ప్రవేశిస్తూనే మహ మభావా! మార్తాండ తేజా! హుఁ ఎండలేమిటి — ఈ సీజను మరీ మండి పోతూందండీ హండ్రెడ్ అండ్ ట్వెల్ క్రాస్ చేస్తూందండీ మీరు కూర్చోండి సార్! అన్నాడు

లేవబోయిన రాఘవేంద్రరావు తటాలున కూర్చున్నాడు ఇది మా ఇల్లేనండి

మీ ఇల్లు గనకే కూర్చోమంటున్నాను సార్! హాయిగా కూర్చోండి చెప్పొద్దు సార్! ఏమీ చెప్పొద్దు తమ పేరు రాఘవేంద్రరావు రిటైర్డ్ తాసీల్దారు నాగాయలంక పిన్‌కోడ్ 534 445 మీరు తరంగిణీ జనకులు జన్మనిచ్చిన తండ్రి కనుక మరో నమస్కారం చెల్లెమ్మా! చూడమ్మా పెద్ద స్టీల్ లోటాతో చల్లని మజ్జిగ ఇలా పంపించమ్మా ఆఁ మజ్జిగ వచ్చేలోగా మనిద్దరం మాట్లాడుకుందాం సార్!

పంతులి వాగ్ధాటికి సావిత్రమ్మ (కాకినాడ శ్యామల) నోనలు చిట్లిస్తూ ఎవరండీ ఇతను? అని భర్తను ప్రశ్నించింది

రాఘవేంద్రరావు బుర్ర గోక్కుంటూ వైజాగ్ నుంచో కిల్‌పాక్ నుంచో తప్పించు కొచ్చాడని అనుకుంటున్నాను ఇంకా డిసైడ్ కాలేదు అన్నాడు


రెండూ రైటేనండి కిల్‌పాక్‌లో మృత్యోమ అమృతంగ సమాజానికి కోశాధికారినండి వాల్తేరులో



దసరా వేషం కాదండీ! మన ఆఫీసులో గుమాస్తా సినిమాలో హీరో వేషం కోసం ప్రయత్నిస్తున్నాడు!

'పెళ్లి చూపులు'లో విజయశాంతి చంద్రమోహన్





'ప్రేమ పిచ్చోళ్ళు'లో చిరంజీవి

అఖిల భారత వ్యాయామ సంఘానికి కాబోయే కార్యదర్శిని చెల్లమ్మా! మజ్జిగలో నిమ్మకాయ వేయడం మరిచిపోకమ్మా సార్! మజ్జిగొచ్చే లోపున ఒక చిన్న విషయం, సార్! మీ ఇంట్లో పెళ్ళీడుకొచ్చినటువంటి ఒక అమ్మాయుంది ఉంది కదండీ? మా ఇంట్లో పెళ్ళీడుకొచ్చినటువంటి ఒకబ్బాయి ఉన్నాడు ఉన్నాడు కదండీ? వీళ్ళిద్దరికీ పెళ్ళి గురించి మాట్లాడ్డం కోసం తమ దగ్గర కొచ్చానండి," అని పంతులు చెప్పగానే —

"మీరు చెప్పేకుర్రాడికి సంగీత పరిజ్ఞానం ఏమైనా ఉందా? అసలు సంగీతంపై అతని అభిప్రాయం ఏమిటి?" అని రాఘవేంద్రరావు —

"అవునూ — కరాటేలో బ్రౌనా? బ్లాకా?" అంటూ అప్పుడే అక్కడికొచ్చిన పరశురాం(గౌతమ్)—

"వాళ్ళ మాటలకేంగాని, అబ్బాయికి దైవభక్తి, పూజా పునస్కారాలమీద నమ్మకముందా?" అంటూ సావిత్రి —

ప్రశ్నల వర్షం కురిపించారు రాఘవేంద్రరావు మళ్ళీ "ఇదిగో కోడిముక్కు పంతులూ!" అంటూ ఏదో అడగబోయాడు


"పక్షి మారిపోయిందండి గెద్దండీ" అంటూ పంతులు లేచాడు "మీరూ మీరూ మీరూ చెప్పిన మాటలు విన్నానండి తల తిరుగుతూం దండి మజ్జిగక్కర్లేదమ్మా నమస్కారం, అంటూ చక్కా బయలుదేరాడు

కె రాఘవ నిర్మించిన ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్ "తరంగిణి" చిత్రానికి కోడి రామకృష్ణ దర్శకుడు

## రిజిస్టర్ చేయబడిన చిత్రాల పేర్లు

శ్రీ లక్ష్మి పిక్చర్స్ "సమస్యా నీకు నూరేళ్ళు", చంద్రమణి కంబైన్స్ "ఖడ్గ తిక్కన", పద్మావతీ ఫిలిమ్స్ "కూలీ", గీతా ఆర్ట్ క్రియేషన్స్ "శ్రావణ మేఘాలు", బాలబాలాజీ చిత్ర "శ్రీకృష్ణ చరిత్ర", రవి కళామందిర్ "బందిపోటు", లక్ష్మీనారాయణ క్రియేషన్స్ "ముగ్గురు మిత్రులు", తారకప్రభు సినీ ఎక్చర్స్ "పులి నరసింహం", రాఘవేంద్ర ఆర్ట్ పిక్చర్స్ "సిమ్లా చిన్నోడు" లక్ష్మి ప్రొడక్షన్స్ "ఇంద్ర సింహాసనం", శ్రీ కామాక్షి చిత్ర "కళారంజని", యువతరం పిక్చర్స్ "స్వరాజ్యం" శ్రీ విజయరామ పిక్చర్స్ "విధాత", కళాలయా మూవీస్ "మహాదేవి", మిధున చిత్ర "మొగలి పొదలు", రాజనాల ఆర్ట్ థియేటర్స్ "వెంకన్న దయ", శ్రీ కృష్ణా ఎంటర్ ప్రైసెస్ "ఆషాఢ మాసం"

'యువరాజు'లో అక్కినేని, పద్మనాభం, సుజాత



## వారద వాయుడులో పాత్రధారులు

# సినిమా

“అక్టోబర్ నెలలో చిత్తూరు ప్రాంతాలలో ఒకే షెడ్యూల్లో షూటింగ్ పూర్తవుతుంది,” అన్నారు చలం ఈయన నటిస్తూ, రేలంగి నరసింహారావు స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో సమర్పించే శ్రీ రమణ చిత్రవారి పై చిత్రంలో చంద్రమోహన్, సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, రాళ్ళపల్లి, విజయశాంతి, రమాప్రభ, జానకి పాత్రధారులు రాజశ్రీ ఈ చిత్రానికి మాటలు, పాటలతోపాటు సంగీతం కూడా సమకూరుస్తున్నారు బి కోటేశ్వర రావు ఛాయ, సోమనాథ్ శిల్పం, రవి కూర్పు, నృత్యాలు నంబిరాజు నిర్వహిస్తున్నారు





‘నిజం చెబితే నేరమా ?’లో జయప్రద

### బయటపడ్డ జయమాలిని

“పత్రికల సహకారం లేనిదే మా చిత్రానికి విముక్తి లభించేది కాదు చివరికి ఒక్క కట్ అయినా లేకుండా మా చిత్రానికి సెన్సార్ సర్టిఫికేట్ లభించింది,” అన్నారు మాస్ కంబైన్స్ అధినేత పి ఆర్ అణ్ణామలై ఈయన తమిళం నుంచి డబ్ చేసిన “జయమాలిని” చిత్రంలో జయమాలిని, జయచిత్ర, జైగణేష్, శ్రీకాంత్ ప్రభృతులు నటించారు వీటూరి మాటలు, పాటలు రాశారు శంకర్ గణేశ్ సంగీత దర్శకులు ఎ జగన్నాథ్ డైరెక్టరు అక్టోబర్ విడుదల

### “రాజా–రాణి–జాకీ”

తమ ఎనిమిదవ చిత్రానికి పై పేరు పెట్టినట్లు నవత సంస్థ అధినేత ఎన్ కృష్ణంరాజు చెప్పారు “రాజన్–నాగేంద్ర మ్యూజిక్ డైరెక్టర్లు ఇక ఆర్టిస్టులెవరో, డైరెక్టరెవరో త్వరలో తెలియజేస్తాను,” అన్నారాయన


జి.ఎస్.రాజు
సమర్పించు
విశ్వచిత్ర సినీ
ఎంటర్‌ప్రైజస్
ప్రళయ
రుద్రుడు
SAIKRISHNA ADS.
దర్శకత్వం:ఎ.కోదండరామిరెడ్డి నిర్మాత:జి.ఆర్.కె.రాజు
సత్యానంద్ చక్రవర్తి నవకాంత్ కుదరవల్లి డి.వెంకటరత్నం
శ్రీసాయికృష్ణ




డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

### పి వి జి — భిలాయి

నా వయస్సు 19 సం॥లు నేను తల క్రింద చేతులు పెట్టుకొని పడుకొంటేగాని ఎక్కువసేపు కూర్చుంటేగాని అప్పుడప్పుడు తిమ్మిరి పట్టుతున్నది దీనివల్ల ఏమైనా ప్రమాదం ఉన్నదా ? ఏ మందులు వాడాలి ?

★ ఈ లక్షణం మామూలుగా అందరికీ ఉండేదే వత్తిడివల్ల రక్త సరఫరా తగ్గి ఇలా తిమ్మిర్లు ఏర్పడతాయి దీనివల్ల ఏ ప్రమాదమూ లేదు ప్రత్యేకంగా దీనికి మందులు వాడటం అనవసరం

### డి డి — రావాడ

మా నాన్నగారి వయస్సు 50 సం॥లు ఆయన దాదాపు 20 సం॥ల నుంచి రోజుకి ఆరుపెట్టెల చొప్పున సిగరెట్లు కాల్చేస్తారు ఇప్పటికి ఏ తేడా రాలేదు ఇటుపైన ఏ తేడా అయినా వస్తుందంటారా ? ఇవి ఎలా మానేయగలుగుతారు ?

★ ఇంతవరకూ ఏ రోగమూ రానంత మాత్రాన ఇకముందు ఏ రోగము రాదని నిర్ధారణగా చెప్పలేము కదా ! సిగరెట్లు ఎక్కువగా కాల్చటం వల్ల క్రానిక్ బ్రాంకైటిస్ వచ్చే అవకాశం ఉంటుంది కొందరికి కేన్సర్ రావటం జరుగుతుంది

సిగరెట్లు మానటం అనేది వ్యక్తుల మానసిక దృఢత్వంమీద ఆధారపడి ఉంటుంది సిగరెట్లు మానటానికి ప్రత్యేకంగా మందులుగాని, సాధనాలు గాని ఏవీ పెద్దగాలేవు, ఒకవేళ ఉన్నా వ్యక్తిలో పట్టుదల లేకపోతే పనిచేయలేవు

### వి ఎస్ ఆర్ అర్ — విశాఖపట్నం

నా వయస్సు 17 సం॥లు నాకు మర్మాంగంపై గల జుట్టు వద్ద విపరీతంగా దురదగా ఉంది పేను వంటి చిన్న చిన్న పురుగులు ఉన్నాయి ఏమి చెయ్యాలి ?

★ దీనికి, బెంజైల్ బెంజోయేట్ ఎమల్షన్ 20% పై పూతగా వాడటం మంచిది తగ్గకపోతే లొరెక్సేన్ లిక్విడ్ పై పూతగా కనీసం ఒక వారం రోజులైనా వాడాలి

### డి పి — కొడవలూరు

నా పాదం, వేళ్ళక్రింద పగులుతోంది వేళ్ళ సందున వానాకాలం పాచినట్లు ఉన్నది ఇవి తగ్గిపోవాలంటే ఏ మందులు వాడాలి ?

★ దీనిని ఎపిడెర్మోఫైటోసిస్ అని అంటారు దీనికి విట్‌ఫీల్డ్ ఆయింట్‌మెంట్ పైపూతగా వాడటం మంచిది తడిలో కాళ్ళు నాన్చకుండా చూడటం అవసరం లోనికి విటమిన్ 'సి' 500 మి గ్రాముల మాత్రలు రోజుకి ఒకటి వంతున వాడటం అవసరం

### పి అర్ కె ఎం — అంగలూరు

కన్‌జెనిటల్ హార్ట్ బ్లాక్ అంటే ఏమిటి ? ఈ వ్యాధికి శస్త్రచికిత్స అవసరమా ?


★ మామూలుగా హృదయ స్పందన హృదయపు గోడలలో ఉన్న కొన్ని ముఖ్య అమరికలపై ఆధారపడి ఉంటుంది ఈ స్పందన ఎస్–ఎ నోడ్‌లో ప్రారంభం అయి, ఎ–వి నోడ్ ద్వారా బండిల్ అఫ్‌హిస్ నుంచి, హృదయపు గోడలకి వెళ్ళటం జరుగుతుంది


పుట్టినప్పుడే (కన్‌జెనిటల్) ఏర్పడే హార్టు బ్లాక్ బండిల్ అఫ్‌హిస్‌లో ఉన్న అవకతవకల వల్ల ఏర్పడుతుంది హృదయంలోని గోడలలో రంధ్రాలు (వెంట్రికులర్ సెప్టల్ డిఫెక్ట్) ఉన్నప్పుడు ఇలా జరిగే అవకాశం ఉంటుంది ఈ లక్షణం ఉన్నవారికి హృదయ స్పందన నిముషానికి 60 కన్నా తక్కువ ఉండవచ్చును దీనికి శస్త్రచికిత్స లేనేలేదు

### జి బి — ఏలూరు

నా వయస్సు 28 సం॥లు లోగడ నాకు టి బి వచ్చింది 2 సం॥లపాటు మందులు వాడాను మరల రెండవసారి వచ్చింది ఇప్పుడు రెండవ రకం మందుయు వాడచున్నాను ఈ జబ్బు పూర్తిగా నయం అయిన తర్వాత తిరిగి వస్తుందా ? ఎందువలన ? నేను పూర్తిగా తగ్గిన తర్వాత వివాహం చేసుకొన వచ్చునా ?

★ మొదటిసారే నిర్ణీత మందులను క్రమబద్ధంగా వాడివుంటే ఇలా సెకండ్ లైన్ మందులను వాడవలసిన అవకాశం ఉండేదికాదు జబ్బు పూర్తిగా నయమయ్యాక రావటం అరుదనే చెప్పవలసి ఉంది రోగం నయమయ్యాక తప్పకుండా వివాహం చేసుకోవచ్చును ఈ రోగానికిగాను వాడబడ మందులను మూడు, నాలుగు నెలలు వాడగానే ఎంతో గుణం కనబడినట్లవుతుంది అందువల్ల రోగం నయమయిపోయిందనే భ్రమలో రోగులు చికిత్సను మానటం జరుగుతోంది అలా గాకుండా వరుసగా 18 నెలలపాటు చికిత్స చేయించుకోవాలి ★





వి.ధనరెడ్డి అండ్ కో(ఫిలింస్)
సమర్పించు
శ్రీ వీరకాకాని పిక్చర్స్
తెలుగునాడు
నిర్మాత:
బి.నారాయణమూర్తి
కథ-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం:
లక్ష్మీదీపక
సంగీతం: బి.శంకర్
సాయికృష్ణ నవభారత్
లక్ష్మీఫిలింస్
LAKSHMI PUBS.

# దాంపత్య సంగీతం

సీరియల్

## శ్రీమతి కళ్యాణీ సోమరాజ్

ఆ రోజే స్వాతికి నార్మల్‌కి వచ్చింది శారదవచ్చి కబుర్లు చెబుతుంటే తలగడకి ఆనుకొని వింటు పడుకుంది స్వాతి

"అక్కా! నీకో గుడ్ న్యూస్ చెప్పాలని అనుకుంటున్నాను" అంది హఠాత్తుగా శారద

"ఏమిటి" అంది కుతూహలంగా స్వాతి

"మరేం లేదు నేను, డాక్టర్ మోహన్ పెళ్ళి చేసుకుందామనుకున్నాం' అంది సిగ్గుపడుతూ శారద

"నిజంగానా! చాలా సంతోషం శారద నా కళ్ళముందే నీ జీవితం ఒక గాడిలో పడినందుకు నా కెంతో తృప్తిగా వుంది ఇంతకీ ఎప్పుడు చేసుకో దలుచుకున్నారు"

"ముందు నీకు నయం అయి, పూర్తి ఆరోగ్యం చిక్కాలి ఆ తరువాతే అవన్నీను అతను మాత్రం చాలా తొందర పడుతున్నాడనుకో"

ఇంతలో మందు ఇవ్వటానికి కుమార్ రావటం గమనించి అంది స్వాతి — "పెళ్ళి అయ్యేవరకు మగవాళ్ళు మన వెంట పడటం, అయిందగ్గరనుంచి మనం వాళ్ళ వెంట పడటం చాలా సహజం శారద పెళ్ళికి ముందు ప్రపంచం అంతా మనమే కనిపిస్తాం వాళ్ళకు పెళ్ళి అయ్యాక మనం తప్పించి అందరూ కన్పిస్తారు వాళ్ళకంటికి — అది ఈ మగవాళ్ళ నైజం శారద"

స్వాతి మాటలు పూర్తిగా అర్థం కాలేదు శారదకు అయితే ఈ మాటలు ఎవర్ని ఉద్దేశించి అందో ఆ వ్యక్తికి సూటిగా తగిలి మనసును బాధించాయి

చాలాసేపు కబుర్లు చెప్పాక, శారద వెళ్ళిపోయింది రెండు రోజులు టెంపరేచర్ నార్మల్‌లో నిలిచి వుండటం చూసి స్వాతిని అన్నం తినచ్చన్నాడు కుమార్

ఆ రోజు కుమార్ హాస్పిటల్ కెళుతుండగా

(గత సంచిక తరువాయి)

స్వాతి "ఈ రోజు నేను తలకి షాంపు చేద్దామనుకుంటున్నాను" అని అడిగింది

కుమార్ ఒక్కసారి సాలోచనగా ఆమెవంక చూసి "నీ ఇష్టం స్వాతి నువ్వు డాక్టర్‌వే కదా, పదిహేను రోజులు జ్వరం వచ్చి బెడ్‌మీద వున్న పేషెంట్‌కి జ్వరం తగ్గిన వెంటనే షాంపూబాత్ చేయమని నువ్వు సలహా ఇస్తావా!" అని అడిగాడు

స్వాతి మూతి ముడిచి, మొహం మరోవైపుకు తిప్పుకొని పడుకుంది కుమార్ వెళ్ళిపోయాడు

ఆ మధ్యాన్నం చాలాసేపు మాగ్జైన్స్ చూస్తూ గడిపింది బాబు ఆడుకొని ఆడుకొని నిద్రపోతున్నాడు దివ్య స్కూలుకెళ్ళడంతో ఇల్లు నిశ్శబ్దంగా వుంది ఆయ ఏమూలో నిద్రపోతూ వుండాలి పనికుర్రాడు బయట వరండాకి కట్టిన వట్టివేళ్ళ తడికలకి నీళ్ళు చల్లుతున్నాడు

అప్పుడే వేసంకాలం మొదలై చాలా రోజులైనట్లుంది వట్టివేళ్ళనుంచి వచ్చే చల్లటి, కమ్మటి వాసన ముందు వరండా దాటి స్వాతికి చేరుతోంది

ఆమెకేమీ తోచలేదు ఇన్ని రోజులు జ్వరం కారణంవలన కట్టేసినట్లు ఇలా పక్కమీద వుండటం భరించరాని శిక్షలా వుంది ఒక్కసారి లేచి హాల్లోకి వచ్చింది అంతకు ముందు కుమార్ వుంటున్న ఆ ఇంటికి తానెప్పుడూ రాకపోవటంతో, ఇల్లంతా కొత్తగా వుంది స్వాతికి హాల్లోనుంచి మేడమెట్లు కొన్ని పైకి వెళ్ళటం చూసి, స్వాతి మెల్లగా పైకి వెళ్ళింది అక్కడ దివ్యకి, కుమార్‌కి విడివిడిగా చెరో రూమ్స్ వుండటం గమనించింది

దివ్య గదిలో చిన్నకాట్, దానికో చిన్న నెట్, పక్కనే చిన్న షెల్ఫ్ దాని నిండా దివ్య స్కూలు పుస్తకాల నుండి కథల పుస్తకాలు అడ్డదిడ్డంగా పడివున్నాయి మరో షెల్ఫ్‌నిండా బోలెడు రకాల బొమ్మలు స్వాతి చిరునవ్వుతూ కలయచూసి కుమార్ గదిలోకి నడిచింది

హాలు మధ్యగా పెద్ద డబుల్ కాట్, దానిమీద చిన్న చిన్న పూలున్న బాంబే డయింగ్ బెడ్ షీట్స్, పక్కనే చిన్న టీపాయ్‌మీద అతను చదువుకొనే మెడికల్ జర్నల్స్, ఏవో అనేక రకాల మాగ్జైన్స్! ఒక మూల రోజ్‌వుడ్ టేబుల్‌మీద బుద్ధుని విగ్రహం, బ్రౌన్ రంగు అట్టతోవున్న డైరీ

స్వాతి డైరీ చేతిలోకి తీసుకొని లోపల పేజీలు తిరగవేసింది అది క్రమ ప్రకారం రోజు వ్రాసిన డైరీలా లేదు అతని మనసుకు నచ్చినప్పుడు వ్రాసుకున్న అతని 'మానసిక గ్రంథం'లా వుంది

ఫ్యాన్ స్విచ్‌వేసి అతని బెడ్‌మీద పడుకుని పేజీలు తిప్పింది, స్వాతి! తమిద్దరి పెళ్ళి అయిన దగ్గరనుంచి అతను వ్రాసుకున్నదంతా వుంది

'కుమార్‌కిలా డైరీ వ్రాసే అలవాటున్నట్లు తనెప్పుడు గమనించలేదే' అనుకొంది స్వాతి

పెళ్ళి అయిన కొత్తల్లో తామిద్దరి దాంపత్య జీవితాన్ని ఎంతో అందంగా వ్రాసుకున్నాడు తరువాత దివ్య పుట్టాక అతనెంత పొంగిపోయింది, ఆ సంతోషం అంతా చాలా పేజీల్లో వివరించాడు ఒక పేజిలో —

"స్వాతి ఈరోజు ఎందుకో నాతో దెబ్బలాడింది ఆమెకీ మధ్య ఏదో అశాంతి కలుగుతున్నట్లనిపిస్తోంది కాని ఏమిటో నాతో చెప్పదు"

"దివ్య దొరికింది పిచ్చెక్కిపోతుందేమో అనుకున్న నా మనసు స్వస్థత చేకూరింది మా ఇద్దరి నిర్లక్ష్యం వలననే దివ్య తప్పిపోయిందేమో!"

"స్వాతికి నామీద చాలా కోపం వచ్చింది, దివ్యని నేను వదిన దగ్గర వదిలిరావటం దివ్య క్షేమం కోసం ఇలా చేయవలసి వచ్చిందని ఎంత చెప్పినా ఆమె విన్పించుకోలేదు"

"ఈ రోజు దివ్యని చూడటానికి విజయనగరం వెళ్ళాను వదిన స్వాతికి కోపం వచ్చిందని తెలిసి, చాలా నొచ్చుకుంది ముందు దివ్యని తీసుకెళ్ళి ఆమె కప్పగించమని కేకలేసింది దివ్య కూడా 'అమ్మ కావాలంటూ' ఏడుపు మొదలెట్టింది ఈసారి వచ్చి తీసుకెళతానని చెప్పి వచ్చాను స్వాతి, నేను ఇద్దరం కలిసి వచ్చి తీసుకెళ్ళచ్చని, దివ్యని ఆ రోజు నా వెంట తీసుకు వెళ్ళలేదు ఇంటికొచ్చేసరికి స్వాతిలేదు హైద్రాబాద్ వెళ్తున్నానన్న విషయం తప్పించి మరేమి వ్రాసి వెళ్ళలేదు"

"స్వాతి హైద్రాబాద్ వెళ్ళిన కారణం తెలీదు

**జరిగిన కథ — 11** కూతురు పేరు 'దివ్య' అని పెట్టుకుంటాడు కుమార్ దివ్య పుట్టిన తరువాత స్వాతి కుమార్‌ల మధ్య మనస్పర్థలూ, చికాకులూ ఎక్కువవుతాయి స్వాతి పాప పెంపకంలో నిర్లక్ష్యం చేస్తోందన్న అభిప్రాయంతో దివ్యను వదిన దగ్గిర వదిలి వస్తాడు కుమార్ ఒంటరిగా వున్న తండ్రి ఆరోగ్యం క్షీణించటంతో స్వాతి వెళ్ళి ఆయనకు సపర్యలు చేస్తుంటుంది డబ్బుకోసమే వెళ్ళి అక్కడ వుంటోందన్న అపోహతో తనూ డబ్బు సంపాయించడాన్కి ఇరాక్ వెళ్తున్నట్లు ఉత్తరం ద్వారా తెల్పుతాడు ఆమెకి కుమార్ స్వాతి కుమార్‌ని కలుసుకోలేకపోతుంది ఆ తరువాత తండ్రి చనిపోతాడు తన ఆస్తినంతా చెల్లికి రాసేస్తుంది డాక్టరంకుల్ సహాయంతో తన బాబుని తీసుకొని కుమార్ కొత్తగా కట్టిన నర్సింగ్‌హోమ్‌లో చేరుతుంది అతనిదని తెలిసాక రిజిగ్నేషన్ ఇస్తుంది ఈ కథంతా రుక్మిణీదేవికి చెప్తుంది స్వాతి ఆవిడ సలహాపై తన రాజీనామాను ఉపసంహరించుకొంటుంది డాక్టర్ మోహన్‌ను పెళ్ళి చేసుకొనే విషయమై స్వాతి సలహాను తీసుకొంటుంది శారద జ్వరంతో వున్న స్వాతిని తన ఇంటికి జేర్చి సపర్యలు చేస్తుంటాడు కుమార్

---



## దాంపత్య సంగీతం

బహుశ అలిగివెళ్ళిందేమో అనుకుని బ్రతిమలాడుతూ ఉత్తరం వ్రాసాను ''

''స్వాతి ఉత్తరం నాకు తెలియకుండానే, నాలో అహంకారాన్ని తట్టి లేపింది తండ్రి ఆస్తి,పాస్తులు చూసి ఆమెకు వ్యామోహం కలిగినట్లుంది నేను వచ్చి ఆయన దయతలచి ఇచ్చే డబ్బుతో నర్సింగ్ హోం పెట్టాలా !''

''ఈరోజు ఇరాక్ నుంచి ఒక మిత్రుడు ఉత్తరం వ్రాసాడు, అక్కడ తను పనిచేస్తున్న నర్సింగ్ హోంలో ఏవో ఖాళీలున్నట్లు, రమ్మంటూ ఇంతకు ముందు అలాంటి అవకాశాలు రెండుమూడు వచ్చినా, నిరాకరించాను ఇప్పుడు అలా వద్దనాలని లేదు నాకు డబ్బు లేదనేకదా స్వాతి నన్ను వదిలి వెళ్ళింది నర్సింగ్‌హోం పెట్టాలంటే చాలానే డబ్బు చేతిలో వుండాలి అందుకు ఇది ఒక మార్గం అవినీతి మార్గం కాదు అంతేచాలు ''

''ఇంచుమించు ఇరాక్ వెళ్ళటానికి అంతా నిశ్చయమయ్యాక, స్వాతికి ఉత్తరం వ్రాశాను వ్రాసాక, ఆమె మనసు నొచ్చుకుంటుందేమో అనిపించింది కాని దివ్యకోసమైన ఆమె తిరిగి రాక పోవటం నాకు అసంతృప్తిగా వుంది ''

''స్వాతి నుండి నేను చాలా దూరం వచ్చేసాను స్వాతి కనీసం ఎయిర్ పోర్టుకైనా వస్తుందని ఆశించాను కాని నా ఆశ నిరాశైంది 'అమ్మ వస్తుందని చెప్పావ్ రాలేదేం' అంటూ దివ్య నన్ను వేధిస్తూనే వుంది దాన్నెలా సమాధాన పరచాలో అర్థం కాలేదు ''

''కొత్త దేశం, కొత్త ప్రజలు, అర్థంకాని ఏదో భాష ఎప్పుడెప్పుడు ఇండియా వెళ్ళిపోదామా అని వుంది ''

''రుక్మిణీదేవితో పరిచయం కావటం నా భవిష్యత్తుకి ఒక దారి చూపినట్లైంది ఆమె ఇండియాలో పెట్టబోయే నర్సింగ్‌హోమ్‌లో నాకు సగం భాగం షేర్ ఇస్తానన్నారు ''

''ఈ రోజు ఇండియా నుండి రుక్మిణీదేవి ఉత్తరం వ్రాసారు స్వాతిని ఒకపార్టీలో చూసినట్లు, ఆమె కిష్టమైతే మన నర్సింగ్‌హోమ్‌లో ఒక పోస్టు ఆమెకు ఇవ్వాలని వున్నట్లు నిజంగా ~లా ఏళ్ళకి స్వాతి గురించి కబురు వినటం ఎంతో ఆనందం కలిగించింది ''

''స్వాతి నర్సింగ్‌హోమ్‌లో చేరినట్లు వ్రాసారు రుక్మి~దేవి స్వాతిని చూడాలని, ఆమెతో మాట్లాడాలని నా మనసు తహతహ లాడుతోంది ఆమె కోపం ఇన్నేళ్ళ వియోగంతో పోయిందో, ఇంకా పెరిగిందో చూడాలి ఏది ఏమైనా ఇండియా వెళ్ళాలి త్వరగా ''

''ఇండియాలో అడుగుపెట్టాక, పరిచయమైన ఆ గాలి, వాతావరణం, నా ప్రజలు ఇన్నాళ్ళ నా దుఃఖాన్ని పరామర్శించినట్లైంది రుక్మి~దేవికి నేను వస్తున్నట్లు స్వాతికి తెలియచేయొద్దని ముందుగానే వ్రాసాను అన్నయ్య, వదిన నార్త్ ఇండియా టూర్‌లో వున్నారు నన్ను రిసీవ్ చేసుకోటానికి హాస్పటల్ స్టాఫ్ కొంతమంది, రుక్మిణీదేవి మటుకే వచ్చారు నా వాళ్ళు అందులో లేకపోవటం నిరాశే మరి !''

''నా గౌరవార్థం చేసిన పార్టీకి స్వాతి రాలేదు బహుశ నేను ఇండియా వచ్చానని తెలిసి వుండవచ్చు ''

''ఈ రోజు ఆపరేషన్ థియేటర్‌లో మొట్ట మొదటిసారి చూసాను స్వాతిలో ఏ మార్పులేదు నా మీద ఆమెకు ఏర్పడ్డ అపోహలు, చికాకులు ఏమి పోలేదని తెలుసుకున్నాను స్వాతినెలా మార్చను ? ఆమె కోసం ఇన్నాళ్ళు ఎలా తపించానో ఎలా చెప్పి నమ్మించను !''

''స్వాతి రిజైన్ చేయటానికి నిశ్చయించు కున్నట్లు, రుక్మిణీదేవి ద్వారా విని మనసు కృంగి పోయింది ఆమె నా నుండి పారిపోదామని కాబోలు ఈ ప్రయత్నం ''

''స్వాతి వెనక 'అమ్మా' అంటూ చిన్న'బాబు' రావటం చూసాను నా ఆశ్చర్యానికి అంతులేదు మూడేళ్ళ వయసుండవచ్చు వాడికి అంటే స్వాతి, నా నుండి విడిపోయే సమయానికే తల్లి అయిందన్న


"మమ్మీ, ఈ దురద,
మంటను ఎలాగైనా ఆపవూ."
నైసిల్
ఉపయోగించండి
అతి శీఘ్రంగా
ఉపశమనమునిచ్చే
చెమటకాయల పౌడర్.
Glaxo
2 రకాల
డబ్బీలలో
దొరుకుతుంది.
'నీలం' మరియు
'చందనం.'
Glaxo
nycil
PRICKLY HEAT
POWDER
నైసిల్ తెచ్చుకోండి
చెమటకాయల
బాధ మరిచిపోండి.
ప్రత్యేకమైన ఔషధ యుక్త
నైసిల్ చెమటకాయలను ప్రతి
స్థితిలోనూ ఎదుర్కొంటుంది.
1. అధికమైన చెమటను
నిరోధిస్తుంది.
2. చెమటను పీలుస్తుంది.
3. దుర్గంధాన్ని కల్గించే
సూక్ష్మజీవులను
నాశనం చేస్తుంది.
4. చర్మమునకు హాయి
గొల్పుతుంది.

మాట ఈ విషయం నాకు తెలియకుండా ఎందుకు దాచింది ''

''బాబు, దివ్య ఆడుకుంటుంటే, 'విచ్ఛిన్న మైన మా కుటుంబం మళ్ళీ ఎప్పుడు ఏకమౌ తుందా' అన్న భావం నా మనసు నిండి తొణికిస లాడుతోంది నేను ఫీలైనట్లు, స్వాతి ఎందుకు అనుకోలేక పోతోంది— నేను ఆమెకు ఏం ద్రోహం చేసాను ''

''దివ్య పుట్టినరోజు అని స్వాతికి చెప్పినా, రాలేదు వచ్చి పిల్లను ఆశీర్వదిస్తుందనుకున్నాను 'బాబుని పంపింది' అందుకే తృప్తి పడాలి ''

''స్వాతి స్పృహలేని స్థితిలో ఇంటికి వచ్చింది ఆమెకు తెలిస్తే రానని నిరాకరించేదేమో !''

''స్వాతికి జ్వరం తగ్గినా నీరసంగానే వుంది ఆమెకు దగ్గరకు రావాలని నేచేసే ప్రయత్నాలన్నీ ఆమె త్రుంచి వేస్తోంది ఒక్కసారి ఈ మండే గుండెని తడిమి చూస్తే ఆమె అలా ప్రవర్తించ దేమో ! నేనేం తప్పు చేసానో చెప్పదు వేసిన శిక్ష చాలని క్షమించదు మౌనంతో ఆమె నన్ను కాల్చి చంపేస్తోంది ఒక్కసారి అపశృతి చిందిందని వీణనే అవతల పారేస్తామా !'' —

ఆ తరువాత పేజీలు ఖాళీగా వుండటం గమనించి పుస్తకం మళ్ళీ యథాస్థానంలో పెట్టి కిందకు దిగి వచ్చింది

మాటిమాటికి ఆమె మనసు కుమార్ వ్రాసుకున్న విషయాలపైనే కేంద్రీకృత మౌతోంది

ఏం చేయాలి ? భవిష్యత్‌లో తను వేయబోయే ప్రతి అడుగు అయోమయంగా వుంది

## 24

కుమార్ ఆ రోజు మీటింగ్ ఏదో వుందని చాలా ఆలస్యంగా ఇంటికి వచ్చి, భోజనంచేసి అప్పుడే మేడమీదకు వెళ్ళాడు బాబు, దివ్య మంచి నిద్రలో వున్నారు ఆయా డైనింగ్ టేబుల్ తుడిచి, లైట్లు ఆర్పి వరండాలోకి వెళ్ళి పడుకుంది ఇల్లంతా నిశ్శబ్దం ఆక్రమించుకొంది

స్వాతి తన బెడ్‌మీద అశాంతిగా దొర్లింది నిద్రకోసం ఆమె చేసే ప్రయత్నాలేవి ఫలించటం

# దాంపత్య సంగీతం

లేదు తను ఇన్నాళ్ళు పడ్డ మనోవేదనకి, ముగింపు పలుకుదామా లేక మొండిగా ఇలాగే ఒంటరి జీవితాన్ని గడుపుదామా — అన్నది తేలక ఆమె మనసు చిక్కు ప్రశ్నలా అయింది

కుమార్ మాత్రం సూటిగా వచ్చి తనతో మనసు విప్పి ఎందుకు మాట్లాడకూడదు ? అయితే ఆ అవకాశం అతనికి తను ఇవ్వలేదు కదా !

స్వాతి ఒక్కసారి ఒళ్ళు విరుచుకొని, విసుగ్గా లేచి నిలబడింది గడియారం 'పదిన్నర' చూపు తోంది 'బహుశ కుమార్ నిద్రపోతున్నాడేమో, అయినా ఒకసారి ప్రయత్నిద్దాం' అనుకుంటూ అతని బెడ్‌రూమ్‌కి వెళ్ళింది రూమ్‌లో లైట్, ఫ్యాన్ వేసివున్నా పక్క మాత్రం బోసిగా వుంది ఆమె చూపులు బెడ్‌రూమ్‌కి ప్రక్కనే వున్న బాల్కనీ వైపు వెళ్ళాయి కుమార్ పేము కుర్చీలో కూర్చుని మాగ్జైన్ చదువుకుంటున్నాడు

స్వాతి ఒక్క నిముషం ఆలోచించి అక్కడికే వెళ్ళింది

చంద్రుని వెన్నెల బాల్కనీలో నిండుగా ఆక్రమించింది క్రింద నుంచి బాల్కనీ అంచులు తాకిన మాలతీ తీగ నిండుగా తెల్లని పూలతో బరువుగా వూగుతోంది వున్నట్టుండి జివ్వున వీచిన చల్లని గాలికి, స్వాతి చేతిగాజుల చప్పుడుతో కలిసి కుమార్‌ని ఉలిక్కిపడేలా చేసాయి

''స్వాతి ! నువ్వా ! ఎంతసేపైంది వచ్చి ?'' అంటూ లేచి నిలబడ్డాడు

''ఇప్పుడే'' అంది చిన్నగా

''కూర్చో !'' అంటూ అతను బాల్కనీ పిట్టగోడ దగ్గరకు నడిచాడు

''ఫరవాలేదు'' అంది కాని కూర్చోలేదు స్వాతి

''ఒంట్లో బాగుందా !'' కుమారే ప్రశ్నిం చాడు నిశ్శబ్దాన్ని భరించలేక

''ఆ'' అంది ముభావంగా

మళ్ళీ ఇద్దరి మధ్యా మౌనం

''రేపు మేము వెళ్ళిపోతాం'' అంది ఏమనాలో తెలియక

''మేమంటే ''

''బాబు, నేను ''

''సరే'' అన్నాడు అతను నిర్లిప్తంగా

స్వాతి వచ్చిన పని అయిపోయింది, నిజానికి ఆమెకు ఒక్కసారి అతని సమాధానం మళ్ళీ ఆవ్నె పైకి తీసినట్లైంది

సరే అంటే చాలా మరింకేం సమాధానం లేదా ? అంటే తను వెళ్ళినా, వున్నా ఒక్కటేనా ! మరి ఎందుకలాటి రాతలు ఆ పుస్తకం నిండా ! నిజం కావా !

స్వాతి వెనుతిరిగింది కోపంగా !

''స్వాతీ ఒక్క నిముషం ''

''ఏమిటి'' నిర్లక్ష్యంగా అంది

''బాబుతోపాటు, దివ్యను తీసుకెళ్ళు'' అతని గొంతు భారంగా రావటం గమనించింది

''ఆదేం ''

''వాళ్ళిద్దరూ విడివిడిగా పెరగటం నాకిష్టం లేదు వాళ్ళిద్దర్నీ నువ్వే పెంచు,''

''మరి మీరు''

''నా గురించి తెలుసుకోవటంలో నీకు ప్రయో జనం ఏముంది స్వాతి ! ఇన్నాళ్ళు ఎలా ఒంటరిగా గడిపానో— ఇక ముందు అలాగే ''

స్వాతి మాట్లాడలేదు అతనివంక సూటిగా చూసింది!

''ఇదంతా నామీద కోపంతో చేసుకున్న నిర్ణయమా ''

''నిజం చెబుతున్నాను స్వాతీ నీ మీద నాకే విధమైన కోపమూ లేదు కాని ఎప్పటికీ అర్థంకాని దొక్కటే, నేనేం తప్పు చేసాను— నానుంచి ఎందుకు దూరంగా వెళ్ళిపోయావేది? ఇప్పుడైనా నన్ను చెప్పమని నిర్బంధించటంలేదు ''

''మీ అంతట మీరే నన్ను దూరంగా తరిమేసారు దివ్య పుట్టగానే మీ హృదయం నుండి నన్ను క్రిందకు త్రోసారు గుర్తు తెచ్చుకోండి, దివ్య పుట్టాక మనం కలిసిమెలిసి హాపీగా గడిపింది చాలా తక్కువ హాస్పిటల్‌లో, ఆపరేషన్సో లేకపోతే దివ్య మీ ప్రపంచాలయ్యాయి దివ్యను తీసుకెళ్ళి మీరు విజయనగరంలో వదిలేసి రావటంతో నామనసు విరిగిపోయింది అయినా అప్పుడు కూడా మీ నుండి నేను విడిపోవాలని హైద్రాబాద్ వెళ్ళలేదు నాన్న గారికి ఒంట్లో బాగాలేదని తెలిసి వెళ్ళాను ఎలాటి ముహూర్తంలో వెళ్ళానో మరి, అక్కడి పరిస్థితులు నన్ను సంకెళ్ళు వేసి బంధించాయి ఆ విషయాలన్ని మీకు వివరంగా వ్రాద్దామంటే నాకు తీరుబడి వుండేది కదు, ఒకవేళ వ్రాసినా మీరు నాకే విధంగానూ సహాయపడరని నా కనిపించింది కొన్నాళ్ళు మీకు దూరంగా వుంటే నా విలువ మీరు గుర్తిస్తా రనుకున్నాను అంతేకాని డబ్బు వ్యామోహంతో నేను వదిలి పారిపోలేదండి నిజంగా ఆ డబ్బు వ్యామోహం నాకుంటే నాన్నగారిచ్చిన ఆస్తి అంతా పదిలపరుచు కొనేవాన్ని ఆ పరిస్థితుల్లో నేను మరోసారి తల్లి నౌబోతున్నానని తెలుసుకున్నాను ఈ విషయం మీకు కావాలనే తెలియపరచలేదు పిల్లలమీద మీకున్న ఆపేక్షకొద్దీ మీరు నన్ను మళ్ళీ ఆపేక్షగా దగ్గరకు తీయచ్చు, బాబు పుట్టాక నా స్థానం మరింకొంచెం




మీరెవరి మదినైనా కలవర పెట్టాలనుకున్నప్పుడు
అమాయకత్వం చిందించే బొట్టు పెట్టుకోండి.
మీ కనురెప్పలలో తత్తరపాటు,
నడకలో వయ్యారంతోపాటు
నొసట శింగార్ కుమ్‌కుమ్ బొట్టు
పెట్టుకు చూడండి.
శింగార్ రంగులలోని
అత్యుత్తమ పదార్థాలతో
తయారైంది, మీ హావభావాలకు
సరితూగేలా...మీ బట్టల
అందాన్ని మరింత చేసేలా.
శింగార్
కుమ్ కుమ్ బొట్టు
—భారతదేశపు
అత్యంత అందమైన
సౌందర్య తిలకం
Shingar
DELUXE
KUMKUM

## విద్యార్థి లోకం వ్యాస రచన పోటీలో ప్రత్యేక బహుమతి రు. 150/-లు పొందిన వ్యాసం

# మా విద్యార్థిలోకం ఆశయాలు

వికలాంగుల సంవత్సరం వస్తున్నాది వికలాంగుల జీవితంలో వెలుగు, ఆశలను వెదజల్లుతూ వస్తున్నాది అన్నారు నాలాంటి వారికి అమృతభాండము అతి దగ్గరలో ఉన్నదని భ్రమపడినారు కాని అది ఎండమావుల వెంట పరుగు తీయుటయే అని తెలిసిన మరుక్షణం వారి ఆవేదన యిలాంటి కలాలు వర్ణించలేవు తప్పెవరిది ? ఆశలు రేపిన ఐక్యరాజ్య సమితిదా ? కాదు ! ప్రభుత్వము చెప్పే వాటిని గుడ్డిగా నమ్మిన కళ్ళున్న మాలాంటి గుడ్డివారిది తప్పు ! అతి భారంగా చదువు సాగించుచున్నా నాలాంటి వారికి ఉద్యోగాలు వస్తాయా ? రావు ! కడుపు నిండినవారినే విందుకు పిలుస్తున్నది మన ప్రభుత్వం ! వికలాంగులకు స్కాలర్‌షిప్ వస్తున్నది అన్నారు ఏది ? ఎప్పుడు ? ఎంత కాలమీ నిరీక్షణ ? అందరి జాలి, సానుభూతుల మీద పెరగవల్సిన మమ్మల్ని ప్రభుత్వమే నిర్లక్ష్యం చేస్తూ ఉంటే, తల్లి బిడ్డకు పాలు త్రాగించనచో ఆ బిడ్డ గతి ? అలాంటిందే మా పరిస్థితి !

నేను చదువుతున్నది కేవలం ఇంటర్మీడియట్ అయినా చిన్నారి మనసులోని ఆవేదన ఏ ప్రభుత్వము, ఏ ప్రకటన పట్టించుకోదు 10వ తరగతి పాసైన నాకు కాలేజీ సీటు కోసం నిరక్షరాస్యుడయిన మా తండ్రి పడిన బాధ నేను వర్ణించలేను కూటికి జరగని మా కుటుంబానికి ఒక గుదిబండగా తయారయినాను పెండ్లి చేద్దామా అంటే అన్ని ఉన్న అమ్మాయిలకే చేయుటయే కష్టం మరి నాలాంటివారి సంగతి వేరుగా చెప్పనవసరము లేదు ! నాలాంటివారికి ఈ లోకంలో స్థానం ఉందా ? నాలో ఎన్నో ఆశయాలు, ఉన్నత భావాలు ఉన్నవి నాలాంటివారికి భవిష్యత్తులో వెలుగు చూపాలి వికలాంగులుగా హీనంగా చూపబడుతున్నవారికి జీవన జ్యోతిగా కావాలి అంటే నేను బాగా చదవాలి యింకా బాగా చదవాలి అప్పుడే నా జీవితం సార్థకం ! కాని ప్రభుత్వం మాలాంటివారికి ప్రోత్సాహమివ్వాలి నేను నా కాళ్ళమీద నిలబడాలి ఆదర్శంగా ఉండాలి క్రొవ్వొత్తివలె ఇతరులకు సేవచేసి మంచి పేరు తెచ్చుకోవాలి

అందుకు —

ప్రభుత్వము వికలాంగులకు ప్రత్యేక స్థానం యివ్వాలి వారి అర్హతకు తగిన ఉద్యోగావకాశాలు కల్పించాలి పేద విద్యార్థులకు ఉచిత విద్యా సౌకర్యాలు కల్పించాలి కాలేజీ సీట్లు వారికి తప్పక యిచ్చి ప్రోత్సాహమివ్వాలి ముఖ్యంగా స్కాలర్‌షిప్‌లు ఏర్పాటు చేయాలి అందుకు భారత ప్రభుత్వము కంకణం కట్టుకొని క్రొత్త ప్రణాళికలు చేపట్టాలి కాని యిది జరగదు పగటి కల !

దేశమా ఎటు నీ పయనం ? ప్రగతి వైపుకా ?

కాదు "గతి" వైపు ! *

### రచయిత్రి పరిచయం

"1965 సం॥లో మోహన్ సింగ్, జయబాయిగార్ల ముద్దు పుత్రికగా జన్మించి నాను స్వగ్రామములోనే 10వ తరగతి పూర్తిచేసి వాయల్పాడు కళాశాలలో ఇంటర్ (2వ సంవత్సరం) చదువుతున్నాను అక్కగారైన లాల్ బేగంగారి అభిప్రాయాలు నాకు ఆదర్శాలు డ్రాయింగ్‌లో మంచి ప్రావీణ్యం ఉంది గేయాలు, కధలు వ్రాయుట చిన్నతనమునుండి అలవడింది స్నేహితు



లందరు నన్ను "నూరి" అని పిలుస్తారు ఉన్నత చదువులు చదివి ఉన్నత పదవులు అలంకరించుటే నా ధ్యేయం సమాజంలో జరిగే ఆత్మవంచనలు, దురాచారాలు, లంచగొండితనాన్ని రూపుమాపి భారతదేశాన్ని నవజీవన ప్రగతివైపు నడుపుటకే నా ఈ కృషి ఆడది అబల కాదు సబల అని ప్రతి ఒక్క ఆడది నిరూపించాలి అప్పుడే దేశం నడుస్తుంది, ప్రగతి పథంవైపు !"

**— ఎన్. అనసూయాబాయి**

## దాంపత్య సంగీతం

హీనం కావచ్చు ఇవన్నీ ఆలోచించి మీకు తెలియపరచలేదు మీరు దివ్యను తీసుకొని ఇరాక్ వెళ్ళిపోయారు ఆరోజు మిమ్మల్ని ఎయిర్ పోర్ట్‌లో మీటవుదామని నేచేసిన ప్రయత్నం చిత్రంగా విఫలమయింది ఆ తరువాత నాన్నగారు పోవటం, ఒంటరిగా ఈ ప్రపంచంలో మిగిలాను ఎమ్. ఎస్ చేయాలన్న నా ఆశలకి నిప్పంటించి ఉద్యోగంలో చేరాను ఇప్పుడు చెప్పండి నానుంచి మీరు దూరంగా వెళ్ళిపోయారా ? మీ నుండి నేనా ? నా బాధ్యత మీరే విధంగా నిర్వర్తించలేదు కాలికి చుట్టుకున్న తీగలా విదిలించుకొని మీదోవ మీరు చూసుకున్నారు అంటూ ఆమె రెండు చేతుల్లో మొహం దాచుకొని వస్తున్న ఏడుపును నిగ్రహించుకోవాలని ప్రయత్నిస్తోంది

"స్వాతీ ! ప్లీజ్ నన్ను మరీ అంత నిర్దయిగా చిత్రించకు" అంటూ ఆమె రెండు చేతులు తొలగించి ఆమెను బెడ్ దగ్గరకు నడిపించుకెళ్ళాడు

"నన్ను వదిలేయండి నేను వెళ్ళిపోతాను"

"ఊహూ నా ప్రాణం అయినా వదులుతానేమో కాని నిన్ను వదలను మనం ఎలా ప్రేమించి పెళ్ళి చేసుకున్నది ఒక్కసారి గుర్తు తెచ్చుకో !"

"ఇప్పుడు ఆ ప్రేమలు మాసిపోయాయి"

"క్షమించు స్వాతి నాలో ఏదైనా లోపం వుండి నిన్ను తెలియక బాధించితే మనస్ఫూర్తిగా క్షమించు ఇప్పటికి నువ్వు ఇంతకు ముందు విధించిన శిక్ష చాలు ఇక శిక్షించకు నీ వియోగంతో నేనెలా వేగిపోయానో నీ కర్థమయ్యేలా ఎలా చెప్పను "

"వద్దు మరేం చెప్పక్కర్లేదు ఆ డైరీ అంతా చెప్పిందిలేండి"

"అమ్మదొంగ ! ఎప్పుడు చదివావు ?"

"నిన్ననే !"

"అదెప్పటినుంచి ?"

"ఏది ?"

"అలా ఇంకొకళ్ళ డైరీ చదివే అలవాటు"

"మీ మనసు అర్థం కానప్పుడు, డైరీయే మరి నాకు గతి"

"ఇప్పుడర్థం అయిందా !"

"సగం"

"మిగిలిన సగం నాతో జీవిస్తు అర్థం చేసుకుందువుగాని మళ్ళీ నువ్వు నన్ను విడిచి ఎక్కడికి వెళ్ళవుకదూ "

"మీరు చెప్పండి నా జీవితంలో అపశ్రుతి పలికించనని "

"నా జీవితం అంటూ వేరు చేయక, మన జీవితం అను — అయితే ఒక చిన్న మనవి 'నన్ను మీరు అంటూ మన్నించి దూరంగా నెట్టెయ్యక ఇదివరకులా 'కుమార్—నువ్వు' అను"

"ప్రయత్నిస్తాను మరిచిపోయాను మనిద్దరి మధ్య సాన్నిత్యం '

"నేను గుర్తుచేస్తాలే"

వెన్నెలు చిలుకుతున్న చందమామ, కమ్మటి వాసన వెదజల్లుతున్న మాలతీలత వారి ప్రేమకు సాక్షి సంతకాలు చేసాయి

(అయిపోయింది) ●


# మీ స్నానమునందు ఒక క్రొత్తదనము నిచ్చు సబ్బు- ప్రేమ్

క్రొత్త

సుకుమారమైన మీ చర్మ సౌందర్యమునకు ప్రేమ్
దీని పరిమళము స్వచ్ఛమైన నురగ మీ శరీరమును
ఆహ్లాదింపజేయును

మీ శరీరమునకు మృదుత్వమునిచ్చు సబ్బు-ప్రేమ్

Imageads-M-1564




జయలక్ష్మి
గుంటూరు వారి తయారీ

ప్రేమ్ - తాజాతనము నందించు సబ్బు.

## కార్టూనిస్టులకు సూచనలు!

★ కార్టూన్‌లను మంచి డ్రాయింగు కాగితంమీద ఇండియన్ యింకుతో గీసి పంపాలి

★ ప్రతీ కార్టూన్ వెనుక కార్టూనిస్టు పేరు, చిరునామా ఉండాలి

★ వ్యంగ్య చిత్రాలు ప్రస్ఫుటంగా సాధ్యమైనంతవరకూ వాటిపై 'వ్యాఖ్య' చదవటానికి ముందే నవ్వించేవిగా అర్థవంతంగా వుండాలి!

★ వ్యాఖ్య చిన్నదిగా క్లుప్తంగావుండాలి అక్షరాలు కుదురుగా మొదటిసారి చదివినప్పుడే అర్థం అవ్వాలి! కార్టూన్ మీద పేరూ వూరు అన్నీ రాస్తే అవి తిరస్కరింపబడే అవకాశాలుంటాయి

★ సొంత చిరునామా గల తపాలా బిళ్ళలు అంటించిన కవరుగల కార్టూన్‌లను తిప్పిపంపడంజరుగుతుంది దారిలో పోయేవాటికి మా బాధ్యతలేదు

★ ఎన్నుకొన్న కార్టూన్‌లలో అన్నీగాక కొన్ని మాత్రమే ఒక్కోసారి వేసుకోడం జరుగుతుంది పరిశీలనా ఐహారువారాలు పట్టవచ్చు

★ పండుగల కార్టూన్‌లు — బాగా ముందుగా వాటి కవరుమీద ఆ "ప్రత్యేక" సందర్భాన్ని పేర్కొంటూ పంపడం అవసరం

★ రంగుల కార్టూన్‌లు, పెన్సిలు బొమ్మలు, తెల్లకాగితంమీద వేసిన బొమ్మలు పంపవదని మనవి

★ మా కార్యాలయానికి స్వయంగావచ్చి కార్టూన్‌లు అందజేసేవారు కూడా స్వంత చిరునామాగల స్టాంపులతికించిన కవరు జతవేయాలి కాపీ కార్టూన్‌లు పంపరాదు

— సం॥

# వారఫలం

5-11-1982 శుక్రవారం మొదలు
11-11-1982 గురువారం వరకు

**మేషం** మీ రాశికి గ్రహగతిలో చాలా మార్పులు వచ్చాయి అవి అన్నీ అనుకూలమైనవే ఆదాయంలో అభివృద్ధి చేసే వ్యాపారంలో, ఉద్యోగంలో ప్రగతి కనిపిస్తుంది గ్రహించండి స్త్రీలకు నూతన వ్యాసంగం ఏర్పడే అవకాశం, గృహబృందానికి అవకాశం ఉన్నది

**వృషభం** చాల కాలంగా జరుగని కార్యక్రమం బాగా అమలుపరచ గలుగుతారు చేసే వ్యాపార గానీ, వృత్తి గాని విశేషపణగా అభివృద్ధికి రానున్నది సాహితీ రంగానుభవం గలవారికి ఆర్థికంగా అనుకూలత ప్రాప్తింప గలదు. స్త్రీలకు అభివృద్ధి కార్యక్రమం విందు వినోదాలతో కాలక్షేపం

**మిథునం** నూతన విషయాలు తెలిసికొనటం నలుగురిలో పేరుప్రతిష్ఠలు రావటం అన్ని రంగాలలో అనుకూల వాతావరణం ఏర్పడటం, 'ఆర్థికంగా బాగున్నది' అని అనిపించే లాగుంటుంది వారమంతా! స్త్రీలకు క్రొత్త వస్తువులో, వస్త్రాలో కొనుగోలు చేయగల అవకాశా లుంటాయి

**కర్కాటకం** ఆదాయంలో అభివృద్ధి అనుకూలంగా వ్యాపారం సాగిపోవటం, వృత్తిలో అభివృద్ధి, ఉద్యోగంలో చాల కాలంగా అనుకొంటున్న మార్పు ఈ వారం లో చాలమందికి రానున్నది స్త్రీలకు అధికారంలో వృద్ధి, వృత్తి లో అభివృద్ధి, ఆర్థికాభివృద్ధికి ఎలాంటి లోపం రాని వారం

**సింహం** మిత్రుల మూలంగా కొందరకు, బంధు వర్గీయుల మూలంగా చాల మందికి ధన లబ్ధికి పదవియందు అభివృద్ధికి ఈవారం అనుకూలం వ్యాపారాభివృద్ధిలో చాల మందికి ఈవారం అనుకూలం కర్మాగారంలో బ్యాంకుల్లో, వ్యాపార సంస్థలలో ఉద్యోగించే వారికి మేలైన వారం స్త్రీలకు ధనలబ్ధికి అవకాశం, ఉద్యోగ వృద్ధికి దోహదం చేసే వారం

**కన్య** అభివృద్ధి సూచక వారమే ఆర్థికంగా మేలు చేకూరగల దినాలు పొరుగు వారి సహాయం ఏదో రంగాన అపేక్షించారుగదా! అది నెరవేరే మార్గం గాని, మీకు గల సమస్య పరిష్కరింప బడుట గాని జరుగదు అన్ని విధాలా ఆశాభంగానికి దారితీసే వారమే స్త్రీలకు గృహానందం, ఆర్థికంగా మేలు, నూతన వస్త్ర సేకరణకు అనుకూలం గల వరమే గ్రహించండి

**తుల** ఆదాయం పెరుగలేదని, ధనం చాలటం లేదనీ వ్యాపారం సాఫీగా సాగటం లేదనీ, యిటీవల ఆవేదన పడుచున్నారుగా! ఈ వారం అంతా సుముఖంగా సుందరంగా నెరవేరనున్నది మీ సాహితీ విలువలకు రూపకల్పన జరుగుతుంది స్త్రీలకు ఆదాయాభివృద్ధి, పదిమందిలో ప్రతిష్ఠకు లోపంలేదు

**వృశ్చికం** చాల దూరాన్నుండి మీ యింటికి బంధువులు రానున్నారు చాల దూరాన్నుండి సుముఖమైన వార్తలు వింటారు వ్యాపారంలో చెప్పుకో దగిన స్థితి సమకూడుతుంది స్త్రీలకు వృత్తి యందభివృద్ధి, కించిత్తు ఆదాయం నలుగురిలో మన్నన, చేకూరుతుంది

**ధనుస్సు** గ్రహించండి, వ్యాపారంలో ఏవో మార్పులు చేయవలసిన అవసరమున్నది అనేక విధాల ధనం వ్యయం అయ్యే సూచన ఉన్నది వస్త్ర వాహనాలు పోగొట్టు కొంటారేమో జాగరూకత వహించాలి స్త్రీలకు ఆదాయం అభివృద్ధి, కార్యానుకూలతకు అవకాశమున్నది బంధు గోష్ఠికి అనుకూలత చేకూరుతుంది

**మకరం** పదిమందిలో పేరుప్రతిష్ఠలు రాగలవు మాటకు విలువ పెరిగే అవకాశం అందవలసిన ద్రవ్యం సమయానికి అందుబాటు కావటం వ్యాపారంలో కొంచం అభివృద్ధి కనిపించటం గమనిస్తారు స్త్రీలకు విద్యా వైజ్ఞానిక రంగాలలో అభివృద్ధి, పోయిన వస్తువుల భోగట్టా తెలిసికొనుట వాహనం కొనుగోలు చేయాలని యత్నించటం జరుగుతుంది, గమనించండి

**కుంభం** గ్రామ పెద్దరికంలో గాని రాజకీయ రంగాన గాని వ్యాపారాన్ని ఉన్నత స్థాయికి తీసుకొని పోవుటకు గాని, ఈవారం అనుకూలం గ్రహముల మూలాన, కాయకష్టం పైన బ్రతుకు తెరువు గలవారికి అనుకూల వారం అప్రయత్నంగా ఏదో లాభం చేకూరగల అవకాశం ఉన్నది స్త్రీలకు సుఖశాంతులకు, ఆదాయానికి అనుకూల వారం

**మీనం** మీ ప్రయత్నాలన్నీ సుకరంగా సుముఖంగా సాగిపోతాయి రాదని ఆశ వదిలిన సౌఖ్యం చేతికందే మార్గమున్నది సాహితీపరులకు ఆదాయం గలవారం స్త్రీలకు ఆనందోత్సాహాలకు, విందు భోజనాలకు పదిమందిలో ప్రతిష్ఠ యినుమడించుటకు అనుకూల వారం

— విద్వాన్ కోట సత్య రంగయ్య శాస్త్రి *




ప్లాటు దొరకని విక్రమార్కుడు తిరిగి చెట్టెక్కి శవాన్ని దించి భుజాన వేసుకొని మౌనంగా నడవసాగాడు— జేబులో పెన్ను వుందో లేదో చూసుకుంటూ అది చూసిన భేతాళుడు పకపకా నవ్వి 'ఓ రాజా! ఎన్ని కథలు చెప్పినా నువ్వు రోజూ పని కట్టుకుని నన్ను మోస్తున్నావంటే, నువ్వేదో మంచి కథ వ్రాసి బహుమతి పొందాలని ఆశిస్తున్నావని నా కనిపిస్తున్నాది పోనీ ఈమారు ఎన్నికల కథ చెప్తాను శ్రమపడి రాసి ఏ పత్రికకైనా పంపు ప్రైజు రాకపోయినా మామూలు పారితోషికం గ్యారంటీ!' అంటూ గొంతు సవరించు కున్నాడు

*   *   *

రామునాయుడు మంత్రాగారంలో గోద్రేజ్ సోఫాలో సుఖాసీనుడై ఉన్నాడు అయినా అంపశయ్యమీద కూర్చున్నట్లు బాధ పడు తున్నాడు అతని కళ్ళు చింత నిప్పుల్లా మండుతున్నాయి అతని గుండె కమ్మరి కొలిమిలా భగభగ మండుతున్నాది అతని శరీరం కుమ్మరి ఆవంలా కాలిపోతున్నాది

''అయితే ఈ ఎన్నికల్లో నేనూ నా పార్టీ ఓడిపోతాం—అంటావు''

అప్పలనరసయ్య వణికిపోతూ నిల్చున్నాడు అతని ఒళ్ళు చమటలు పోసింది అతనిగుండె గుబగుబలాడింది అతని కళ్లలో నీళ్ళు తిరిగాయి

''అసలు మాట చెప్పక మూగవోయిన పీనుగలా ఏమిటా చూపు? అంత మాటన డానికి నీకు నోరెలాగొచ్చింది?''

''నేను అనడంలేదు దొరా! అది ఊరి వాళ్ళు అంటున్న మాట తమకి తెలియ జేయడం నాధర్మం మీ ఉప్పుతింటున్నాను''

''ఎవరయ్యా ఆ అనేది? ఆ మాటకొస్తే నా ఉప్పు తినంది ఎవరు? రాజకీయాల్లో రామునాయుడు ఓడిపోవడమా? నాకు కోపం తెప్పించకు నీవు పోయి నీ పని చూ, కో' అన్నాడు రామునాయుడు

''అయ్యా! మీకు కోపం తెప్పిస్తే మన్నించాలి విన్న సంగతి మనవి చేసాను, తమరు జాగ్రత్త పడతారని''

''మరి మన ఊరి వారికి నామీద విశ్వాసం లేదంటావా? ఇంత కాలంగా నాకు ఓటు చేస్తున్నారే! ఈనాడు ఎదురు తిరుగుతా రంటావా?''

అప్పలనరసయ్య సెలవు తీసుకున్నాడు.

రామునాయుడు ఆరిపోయిన చుట్టను నేలకేసి కొట్టి మరొకటి వెలిగించాడు.

పంచాయితీ ఎలక్షన్లు వచ్చాయనేసరికి ఊళ్లో పెద్ద సంచలనం మొదలైంది. ఎవరి నోట విన్నా ఎన్నికల చర్చలే. ఇదివరకు ప్రజల్లో ఇంత చైతన్యం లేదు. రాజ కీయాల్లో చేయి తిరిగిన రామునాయుడు గత

మూడు ఎన్నికలలోనూ నెగ్గి పంచాయితీ బోర్డు ప్రెశిడెంటు పదవిని ఒంటిపెట్టుకొని వున్నాడు మొదటి రెండు పర్యాయాలు నిర్విరోధంగానే వచ్చాడు. మూడో మారు బుద్ధిబలం, అంగబలం, అర్ధబలం బాగా వాడవలసి వచ్చింది అందుకు కారణం ఒకనాటి రాజకీయ గురువైన రంగనాధం రంగంలో దూకడమే రంగనాధం బుద్ధికి బృహస్పతి మాయలకు శకుని రామునాయుడి చేత రంగ ప్రవేశం చేయించింది అతనే ఆ విశ్వాసంతో రామునాయుడు అతని చిన్నా పెద్దా కోరికలు తీర్చుతూ వచ్చాడు రంగ నాధానికి అంతకంతకు దాహం ఎక్కువైంది రాముడునాయుడికి రాజకీయ అనుభవం ఎక్కువైంది ఇద్దరు బద్ధవిరోధులయ్యారు ఇద్దరిమధ్యా పోటీ

డబ్బుకి దాసోహం అంటుంది లోకం— రొట్టెముక్క పడేస్తే కుక్క విశ్వాసంతో తోక ఆడిస్తుంది రామునాయుడు డబ్బు విరజిమ్మాడు— ఓట్లు ఏరుకున్నాడు

రంగనాధం నక్కజిత్తులు పనిచేయలేదు చిత్తుగా ఓడిపోయాడు ఫలితాలు తెలియగానే రంగనాధం తారున చచ్చాడు 'ఉన్నదంతా ఎన్నికల క్రింద ఖర్చు చేసాడు— రేపటి నుంచి తిరుపమెత్తుకోవాలి— అదే బెంగతో చచ్చాడు' అనుకున్నారు జనాలు తన నెదిరించినందుకు తగిన శాస్తి జరిగింది అనుకున్నాడు రామునాయుడు

చుట్టను నాలుగు దమ్ములు లాగిన తరువాత ఈ లోకంలో పడ్డాడు రామునాయుడు

# భేతాళుడు చెప్పిన...

రంగనాధం వంటి వాడినే ఓడించగల సమర్థుడు తను— మరి వెంగళరెడ్డి ఒక లెఖ్ఖా??

'పిరికి వెధవ! ప్రజావాఖ్యంట!' అప్పల నరసయ్యమీద కోపం వచ్చింది చుట్ట పూర్తిగా కాలిపోయిన తరువాత శాంత పడ్డాడు తిరిగి ఆలోచనలు..

వెంగళరెడ్డి గెలుస్తాడు అని ప్రజలు అనుకోవడానికి గల కారణం ఏమిటి? తను ఓడిపోతాను అని అనుకోవడానికి గల హేతువు ఏమిటి?

ఊరిలో పది శాతం రెడ్లున్నారు
ఊరిలో నలభై శాతం నాయుళ్లున్నారు
వెంగళరెడ్డికున్న ఆస్తిపాస్తులేపాటి?
రెడీకున్న పలుకుబడి ఏపాటి?
తన వయసులో సగంలేదు వాడి వయసు
వాడికి వున్నదేమిటి? చదువు రాజ కీయాలకు చదువుకు ముడా?

వెంగళరెడ్డి తనకు ప్రత్యర్థిగా నామి— నేషను వేసాడని తెలిసిననాడు రామునాయుడికి ఆశ్చర్యం వేసింది

ఆశ్చర్యం నుంచి తేరుకొని విచారపడ్డాడు
విచారంనుంచి తేరుకొని జాలిపడ్డాడు

పిల్లకాకికేంతెలుసు ఉండేలు దెబ్బ! వీడికి రాజకీయాలా అని ఆశ్చర్యం! పిల్లాపాపలతో సుఖంగా బ్రతకాలని లేదా అని విచారం ఇల్లు గుల్ల ఔతే రంగనాధానికి పట్టిన గతే ఔతుందనే జాలి

నోటిలో చుట్ట రైలింజనులా పొగను వదులుతున్నాది ఆలోచనలు

తన పార్టీ వారు ఉదయం సాయంత్రం బహిరంగసభలు ఏర్పాటు చేస్తున్నారు ప్రజలను ఆకట్టుకోవడానికి సినిమా తారలను తెప్పించారు బుర్రకథలు చెప్పిస్తున్నారు. మంత్రులు ప్రచార రంగంలో దూకారు. నినాదాలతో గోడలు నింపేసారు పిల్లకాయ లను పోగుచేసి రామునాయుడి పార్టీకే ఓటు అంటూ ప్రచారం చేయిస్తున్నారు కాపుసారా పంచుతున్నారు నోట్లుసరేసరి మరింత బహుళ ప్రచారం చేయిస్తున్నారే!

వెంగళరెడ్డి ప్రచారం ఎలాగుంది? అసలు ప్రచారం అంటూ జరుగుతున్నదా? మరి అతను ఎలా గెలుస్తాడు?

అప్పలనరసయ్య ఈ ప్రజా వాఖ్యం ఎలా తెలుసుకున్నాడు? నోటు ఇవ్వని వాడికి ఓటు వేస్తారా ఈ దేశం ప్రజలు? కడుపారా సారా పోయించకపోతే బూతుకి వస్తారా? అప్పల నరసయ్య తాగిన మైకంలో పేలి వుంటాడు.

* * *

అనుమానం పెనుభూతం!

అప్పలనరసయ్య అపశకునం పలుకులతో కలత చెందాడు ఎన్ని గ్లాసుల సారా తాగినా ఆ రాత్రి నిద్ర రాలేదు ఏమో? ఏపుట్టలో ఏ పాముందో? ప్రజలు తనమీద కక్ష కట్టారా? అప్పలనరసయ్య తాగినా నోటికి వచ్చినట్లు వాగడు

తెల్లవారగానే తన పార్టీ పెద్దలను పిలి పించాడు మంత్రాగారంలో మందీ మార్బలం చేరింది చుట్టలు – సిగిరేటు వెలిగాయి గ్లాసులు ఖాళీ అయ్యాయి

"అప్పలనరసయ్య ఏమంటున్నాడో విన్నారా?"


".. . ..."


"ఏం జవాబు చెప్పరేం? వాడన్నదాంట్లో నిజం వుందా?"

సింహాద్రప్పడికి నాయుడి దగ్గర చనువు. అతను రాజైతే ఇతను మంత్రి

"పోలింగు పూర్తయి ఒట్లు లెఖ్ఖింపు అయ్యేవరకు జయాపజయాలు ఎలా తెలుస్తాయి?" అన్నాడు అప్పుడు

"ఆ సంగతి నువ్వే చెప్పాలా? గాలెటు వుందో ఉజ్జాయింపుగా తెలియదా? అసలు వెంగళరెడ్డి గెలుస్తాడు అనుకోవడానికి ఆధారాలు ఏంటి?"





బట్టలన్నీ
ఉతికేందుకు
కీ డిటర్జెంట్ పౌడర్ కన్న
మరింత
మంచిదేది?
కొత్తది! మెఱుగు పరచ బడింది!
కీ
అంతేకాదు,
ఇంకా దీని ధర
యితర ప్రముఖ
డిటర్జెంట్ల కన్న
30% తక్కువే!
New Super Action
KEY
BLUE DETERGENT WASHING POWDER WITH 30% EXTRA POWER
NOW! IMPROVED FORMULATION
ఈ మెఱుగుదలలు చూడండి!
ఇప్పుడు కీ మరింత సమృద్ధిగా నురగ నిస్తుంది.
ఇప్పుడు కీ బట్టలకు మరింత తెల్లదనాన్ని, తళతళను ఇస్తుంది.
గోద్రెజ్
ఉత్పాదన
అందరికీ కనిపించే ఆ అదనపు తెల్లదనం, తళతళ–కొత్త, మెఱుగు పరచబడిన కీ లో
CHAITRA-G-167 TEL

## భేతాళుడు చెప్పిన...

"ప్రజలు! ఎన్నికలంటే ప్రజల కోర్టు తీర్పు."

"అప్పుడూ! ఆ చెప్పేదేంటో తిన్నగా చెప్పు. అసలు నేను ఓడిపోతాననడానికి కారణం ఏంటి?"

"దొరా! ఆమాట నేననడంలేదు. మన వాళ్ళు ప్రజలనోట వింటున్నమాట. అందులో ఎంత నిజం వుందో మీకెంత తెలుసో మాకూ అంతే తెలుసు."

"ఔను దొరా! మన పార్టీ ఓడిపోతుందని చాలామంది అనుకుంటున్న మాట" అంటూ వంత పాడేడు మాదిగి మంగయ్య.

"మీరు చూస్తూ వూరుకున్నారా? చచ్చు సన్నాసుల్లారా అలాంటి వార్ని ఏ చింత చెట్టుకో కట్టి చితకబాదేయలేక పోయారా? లేదా గుట్టుచప్పుడు కాకుండా నాగావళిలో తోసేయలేకపోయారా? ప్రాణాలకు భయపడ్డారా?"

"దొరా! రోజులు మారాయి. అంతపని చేస్తే మనకు ఓట్లు పడతాయా?"

"వెంగళరెడ్డి గెలుస్తాడా? అతడెంత ఖర్చు చేసాడు?"

"అతడా?– రొండి నుంచి రాగి పైసా రాల్చలేదు."

"మరెలా గెలుస్తాడోయ్?"

"దొరా! కోపగించుకోనంటే మనవి చేస్తాను" అన్నాడు సింహాద్రి

"చల్లకొచ్చి ముంత దాచడం దేనికి?"

"దొరా! అతను మీటింగులు పెట్టని మాట; నినాదాలు చేయించనిమాట, సంచుల మూతులు విప్పని మాట నిజం. అయితే అతడు ప్రజా హృదయం దోచుకుందికి ఒక కొత్త ప్రయోగం చేసాడు."

"ఏమిటీ?"

"దొరా! ప్రతీ ఓటరుకి ఒక ఉత్తరం రాసాడు, తనను తన పార్టీని బలపరచమని."

"ఉత్తరమా? మనం అచ్చేయించి పంచిన కాగితాలకంటే గొప్పదా?"

"పంతులూ! చదవయ్యా" అన్నాడు సింహాద్రి.

"ఓటరు మహాశయా! రెడ్డి మీకు కొత్త వాడు, ఎలిక్షన్ల అనుభవం లేదు. నాయుడు గారు పన్నెండేళ్ళుగా మన పంచాయితీకి ప్రెశిడెంటు, ఇంత కాలంగా మీరు అతనికి

ఓటు వేసి ఏం పోగొట్టుకున్నారో చెప్తాను.

పన్నెండేళ్ళలో ఇంటి పన్నులు పెరిగాయి. వృత్తులమీద పన్నులు మొదలయ్యాయి. ఏడాది ఏడాది పన్నులు పెరుగుతున్నాయి పన్నులు వేయడం నేరం కాదు. పంచాయితీ చేయవలసిన పనులున్నాయి. వాటికి వనరులు కావాలి కానీ మీరిచ్చిన పన్నులతో ఏం పనులు జరుగుతున్నాయి? రోడ్లు పడ్డాయా? చెరువులు తవ్వించారా? స్కూలు బిల్డింగు ఉందా? గ్రంథాలయం ఉందా? వీధి దీపా లున్నాయా? ఆసుపత్రిలో మందులున్నాయా? ఈ పన్నెండేళ్ళలోను ఊరు ఏం అభివృద్ధి చెందింది? క్షమించండి. ఊరు అభివృద్ధి చెందింది! ఎక్కడ? కాగితాలమీద మీరిచ్చిన డబ్బుతో నాయుడు కోటికి పడగలెత్తాడు. మీరు, మీ కుటుంబాలు చితికిపోయాయి. గత పన్నెండు సంవత్సరాలలో మీకు మేలు జరిగిందంటే మీరు తప్పక నాయుడినే గెలిపించండి. ఓటు మీపాలిట శాపం కారాదు.''

పంతులు చదివిన ఉత్తరం నాయుడి కిచ్చాడు.

''అయ్యా! ఈ ఉత్తరం ప్రతీ ఒక్కరు అందుకున్నారు. చదువు రానివారు చదువొచ్చినవారిచేత చదివించుకున్నారు. కళ్ళు తెరుచుకున్నారు.''

* * *

ఈ ఎలక్షనులో తను గెలవాలి– రెడ్డి ఓడాలి! అనుకున్నాడు నాయుడు.

ఎలాగ?

ప్రజలందరు తనకు ఎదురు తిరిగితే అది సాధ్యమా?

రాజకీయాల్లో సాధ్యంకానిది ఉంటుందా?

నాయుడా తీవ్రంగా ఆలోచించినందుకు నిదర్శనంగా నాలుగు చుట్టలు కాలి మసి అయ్యాయి.

ఓడిపోతే పదవి పోతుంది. అయినా విచారం లేదు. కాని వెంగళరెడ్డి అధికారం లోకివస్తే...?

గ్రంథాలయం బయట పడుతుంది. ఆసుపత్రి మందుల కొనుగోలు బయట కొస్తుంది. చెరువుల నిర్మాణం బట్టబయలు అవుతుంది! స్కూలు బిల్డింగు విషయం తేలిపోతుంది. రోడ్లూ దీపాలు కళ్ళముందుం టాయి. అంటే రెడ్డి వాటిని వేయిస్తాడని కాదు. ఆ గ్రాంటుల్లో తను చేసిన అవకతవకల ఫైళ్లు బయటకొస్తాయి. ఇటు

## ఆక్సిజను!

పైకి వెళ్ళిన కొద్దీ
క్రిందికి దిగిన కొద్దీ
క్షీణిస్తుంటుంది
ఆక్సిజను!
మనిషిలోనూ
అదేపోలికగా
క్షయిస్తుంటుంది
సౌజన్యం!!

ప్రజల సొమ్ము అటు ప్రభుత్వ గ్రాంటులు స్వాహా చేసినట్టు తేలిపోతుంది. అప్పుడు...?

జైలు... పరువుమాట ఏం కావాలి?

ఆ రాత్రి రాము నాయుడికి నిద్ర దూరమైంది.

మరునాడుదయాన్నే కొడుకు నొక్కడినే మంత్రాగారంలోనికి పిలిపించాడు.

''బాబూ! ఈ ఎన్నికల్లో మనం ఓడిపోవడం ఖాయం.''

''నాన్నా! మీరేమంటున్నారు?'' ఆశ్చర్య పోయాడు సోమునాయుడు.

''వెంగళరెడ్డి మన వూరి వారికి మందు పెట్టి మచ్చిక చేసుకున్నాడు''

''మనం ఇస్తున్న 'మందు' కన్నా మత్తైనదా?''

''వేళాకోళంకాదు. అతడు వాళ్ళ మనసులకు మందు పెట్టాడు. ఈపది పన్నెండేళ్లూ నేను ప్రజా ధనం దోచుకుంటున్నానట ... ప్రభుత్వ ధనం తింటున్నానట. ఇప్పుడు ప్రజలు ఎదురు తిరిగారు''

''నాన్నా! నాయకులు ఈ దేశంలో డబ్బు తినడం కొత్తా? ప్రజలు తెలుసుకున్నా పట్టించుకోరు''

''కాదు బాబు! వెంగళరెడ్డి తెలివిగా ప్రచారం చేశాడు. ఓడిపోతే ఏమౌతుందో తెలుసా?''

''తెలియకేం? ఇంతవరకు లక్ష రూపాయలు ఖర్చు అయ్యాయి. గెలవకుంటే ఆ డబ్బు గోవిందా!''

''బాబూ! లక్ష కాదు మరో రెండు లక్షలు పోయినా బాధ లేదు. ఓడిపోతే మన పరువు పోతుంది. నేను డబ్బు తిన్న కేసులు బయట కొస్తాయి. నేను జైలు కెళ్తాను. మన ఆస్తిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది. మీరు దిక్కులేని వారౌతారు''

''నాన్నా!''

''ఇంతటి అవమానం కన్నా మరణం మేలు.''

''నాన్నా! అలా జరగడానికి వీలు లేదు. మనం గెలవాలి!''

''అది సాధ్యమా?''

''మరో రెండు లక్షలు ఖర్చు చేద్దాం. ప్రతీ ఓటర్ని కొనేద్దాం''


''డబ్బుతో కుదిరేదే అయితే నేను బాధ పడతానా?''

''పోనీ రెడ్డిని చంపివేస్తే?''

''అది మంచి మార్గం కాదు. హత్యా అభియోగం నుంచి బయటపడడం తేలికైనా, ప్రజల దృష్టిలో మనం నిలవలేం.''

''బాగుంది. మరి గెలిచే అవకాశం ఎలా?''

''బాబూ! దీనికి ఒకే ఒక్క మార్గం



# భేతాళుడు చెప్పిన...

ఉంది. ప్రజల హృదయంలో చోటు చేసుకోవాలంటే మనం కొంత త్యాగం చేయాలి''

''త్యాగం !? ఉన్న ఆస్తిని వదులుకొని కాషాయగుడ్డలు కట్టుకోవాలా ? ఆస్తులే అక్కరలేదనుకుంటే ఈ పదవులెందుకు ?''

''మనిషి మనుగడకు పరువు ప్రతిష్టలకు ధనం ప్రధానం ధనాన్ని త్యాగం చెయ్యడం కన్నా ప్రాణాన్ని త్యాగం చేయడం శ్రేయస్కరం''

''ప్రాణమే అక్కరలేదనుకున్నప్పుడు డబ్బు ఎందుకు ? ఇంతకూ చేయవలసిన త్యాగం ఏమిటి ?''

''బాబూ ! విశ్చల మనస్సుతో విను. నన్ను అపార్థం చేసుకోకు. నేను పండిపోయిన పండు లాంటి వాడిని. నేడో రేపో రాలిపోతాను. ఈ ఎన్నికల్లో గెలిచిన తరువాత నువ్వే ప్రెశిడెంటు అవుతావు. అయితే గెలవడమే ఒక్క సమస్య.''

''నాన్నా ! ఉపోద్ఘాతం అక్కరలేదు. నేరుగా చెప్పు.''

రామునాయుడు గది నాలుగు మూలలా చూసాడు బయటకు తన మాటలు వినిపించడం కల్ల. అయినా ముందు జాగ్రత్తకు కొడుకు చెవిలో చెప్పాడు...

''నాన్నా !''

''బాబూ ! నన్ను అపార్థం చేసుకోవద్దని ముందే చెప్పాను. నేను నీ తండ్రిని. నీ మంచి కోరుతాను అది మరిచిపోకు.''

తమ పదవులు నిలవాలంటే తన భార్య రాజ్యలక్ష్మిని చంపి ఆ నేరం రెడ్డి మీద వేయాలా ? ఇదా త్యాగం ! సోమునాయుడి తల తిరిగింది. ఆలోచించాడు. కొడుకు జవాబుకోసం రామునాయుడు ఊపిరి బిగపెట్టి నిలుచున్నాడు. ''నాన్నా ! మీరు సరిగ్గానే యోచించారు. మీ మాట నాకు శిరోధార్యం.''

''శెభాష్ ! నీవు నా కొడుకువనిపించుకున్నావు.''

ఆ సాయంత్రం మునిమాపువేళ రాజ్యలక్ష్మి చీనీ చీనాంబరాలు కట్టుకుంది. అమ్మతల్లి గుడికి బయలుదేరడానికి సిద్ధంగా ఉంది. దేముడూ దయ్యాల మీద నమ్మకం లేని భర్త మామలు తనను గుడికి తీసుకు వెళ్తున్నారంటే ఆశ్చర్యపోయింది.

"బాబూ !" ఆలశ్యం ఎందుకు అన్నట్లు చూసాడు కొడుకు వంక సోమునాయుడు.

"రాజ్యం! ఈ ఎన్నికల్లో మనం ఓడిపోతే వెంగళరెడ్డి మన మీద దెబ్బ తీస్తాడు. మా నాన్న గతంలో ప్రజాధనం ఎలా దోచుకున్నది సాక్షాధారాలతో సహా బయట పెడతాడు అప్పుడు నాన్నకు జైలుశిక్ష, మన ఆస్తిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది. అలా జరగకుండా మన పక్షమే గెలవాలని అమ్మ వారికి మొక్కుకో" సోమునాయుడు భార్యతో అన్నాడు.

"మనం ఎందుకు ఓడిపోతాం. అమ్మతల్లి దయగలది మనమే గెలుస్తాం" అంది రాజ్యలక్ష్మి.

సోమునాయుడికళ్లు చింతనిప్పులయ్యాయి అతనికి మంచి చెడుల విచక్షణ తెలియలేదు. చేతిలో కర్ర మీదకు లేచింది.

"ఏమండీ !" అంది భయంగా రాజ్యలక్ష్మి.

"మనం గెలవాలంటే కొంచెం త్యాగం చెయ్యాలి" సోమునాయుడు మాట పూర్తి కాకుండానే అతని చేతుల్లోని కర్ర తపీమని బుర్ర మీద పడింది.

"అబ్బా !"

ఈ కంఠం రాజ్యలక్ష్మిది కాదు. రామునాయుడు నేల కూలాడు. అదే కర్రతో మరి నాలుగు పోట్లు వేసాడు తండ్రి తల మీద రాజ్యలక్ష్మి బెదిరిపోయింది.

* * *

అమ్మతల్లి గుడికి వెళ్లే దారిలో చింత తోపులో రామునాయుడిని వెంగళరెడ్డి మనుషులు నిర్మమకారంగా హత్య చేసారన్న వార్త వూరంతా ప్రాకింది. రాత్రికి రాత్రే సోమునాయుడు సభలు ఏర్పాటుచేసి ఈ హత్య వెంగళరెడ్డి చేయించిందే అని ఏడుస్తూ చెప్పాడు ఆ తరువాత ఇరవైనాలుగు గంటల తరువాత జరిగిన ఎన్నికల్లో రాము నాయుడు పక్షంవాళ్లు గెలిచారు. వెంగళరెడ్డి పోటీ చేసిన సీటు ఎన్నిక రామునాయుడి చావువల్ల వాయిదా పడింది.

* * *

"రాజా! నాయుడు రాజ్యలక్ష్మిని చంపించాలని పథకం వేస్తాడు. అయితే సోము నాయుడు తండ్రినే ఎందుకు హత్యచేసాడు? కన్న తండ్రిమీద అభిమానం లేదా? ఈ ప్రశ్నలకు జవాబు తెలిసీ చెప్పకపోయావో నీ

## భేతాళుడు చెప్పిన...

తల వెయ్యి వ్రక్కలై పోతుంది" అన్నాడు శవంలోని బేతాళుడు.

"రామునాయుడి అంచనా తప్పకాదు. వెంగళరెడ్డి చేసిన ప్రచారం వలన ఓటమి తప్పనిసరి అవుతుంది. ఓడిపోతే పరువు ప్రతిష్టలు పోవడంతోపాటు జైలు శిక్ష పడడం కూడా సంభవించవచ్చు అలాంటి సమయంలో గెలుపు తన పక్షం చేసుకోవాలంటే వెంగళరెడ్డి పట్ల ప్రజలకు విరక్తి కల్పించాలి. అతడు నీచుడు, కర్కోటకుడు అని పజలు భావించాలి. ఈ పనులు పేరు ప్రతిష్టలతోనూ, డబ్బుతోనూ సాధ్యంకావు. తన కుటుంబ సభ్యులెవరైనా హత్యగావించబడితే ఆ హత్య చేసింది వెంగళరెడ్డి మనుషులేనని లోకులు నమ్ముతారు. అందుకే కోడల్ని చంపి ఆ నేరం వెంగళరెడ్డి మీద మోపి కార్యాన్ని సాధించాలని రామునాయుడు పథకం ఆలోచించాడు. తండ్రి ఊహ సరియైనదేనని సోమునాయుడు కూడా అభిప్రాయపడ్డాడు. అయితే తెలివితేటల్లో తండ్రిని తలదన్నేవాడు తనయుడు. తన భార్యనుచంపి ఆ నేరం రెడ్డిమీద మోపుతే విజయం తమన్ని వరిస్తుంది అయితే పదవిని తన తండ్రి అంత సులభంగా వదులుకుంటాడా? తనే తిరిగి ప్రెశిడెంటు కావాలనుకుంటే అతని ముఠా అతడ్నే సపోర్టు చేస్తారు. తండ్రి బ్రతికి వుండగా ప్రెశిడెంటు పదవి తనకు దొరుకుతుందన్న నమ్మకం లేదు. పైగా తండ్రి బ్రతికి వుంటే అవసరమైతే తన నెత్తినే ఎసరుపెట్టగల సమర్థుడు. ఇంకా ముందుకి ఆలోచిస్తే తండ్రి బ్రతికి ఉన్నంత కాలం గతంలో తిన్న డబ్బు గురించి విచారణ ఎప్పుడైనా జరిగే అవకాశాలున్నాయి. అతడే లేకుంటే... ఆ దర్యాప్తులు జరగవు. తన ఆస్తిపాస్తులకు ఢోకాలేదు. ముదుసలి తండ్రి, అనురాగాల భార్య వీరిద్దరినీ త్రాసులో తూచి; తండ్రి మరణమే అన్నివిధాల మేలని కొడుకు మరో పై ఎత్తు వేసి, యిటు విజయలక్ష్మిని, అటు రాజ్యలక్ష్మిని నిలుపుకున్నాడు" అని వివరించాడు విక్రమార్కుడు.


* * *

ఈ విధంగా మౌన భంగం కాగానే భేతాళుడు అదృశ్యమై చెట్టు ఎక్కాడు.


వేలాది కుటుంబాలు అనాదిగా వాడబడుతున్న
లవంగనూనె ప్రభావాలన్నింటినీ ప్రామిస్‌లో మళ్ళీచూసారు.
లవంగనూనెతో కూడిన
సాటిలేని టూత్‌పేస్ట్
ప్రామిస్
మీరూ ఎందుకు వాడి చూడకూడదు మరి!
అరే, చిత్రం!
ప్రామిస్‌లాంటి
టూత్‌పేస్ట్ ఇంతవరకూ
రాలేదెందుకో
మరి!
ప్రామిస్
దంతక్షయంనుండి రక్షణకు
తోడ్పడుతుంది. నోటినితాజాగా
రూపొందించి
ర్వాసనను అరికడుతుంది.
Monde Selection
Gold Medal Winner
CLOVE OIL
Promise
The unique toothpaste with time-tested
for healthier teeth and gums, fresher breath
బల్సారా ఉత్పాదన
ఆరోగ్యంచిందే పళ్ళు,
చిగుళ్ళు, తాజాశ్వాస-
అదే మరి ప్రామిస్ వాగ్దానం.
CHAITRA-BLS-453R TEL

# సెకెండ్ హ్యాండ్

— సింహం




"ఇంపోర్టెడ్ ఎలక్ట్రానిక్ వాచీ ఒకటి అమ్మకానికుంది కొంటారా!"

నారాయణరావు వెంకట్రావు నడిగేడు.

మూడేళ్ళక్రితం వెంకటరావు నారాయణరావు పని చేస్తున్న ఆఫీసులో అసిస్టెంటుగా చేరేడు. అప్పటినుండి నారాయణరావుకి వెంకటరావు తెలుసు.

"ఎంతేమిటి?" రాస్తున్న ఫైల్లోంచి తలెత్తకుండానే ప్రశ్నించాడు వెంకటరావు.

"నా ఫ్రెండు పన్నెండు వందలకి కొన్నాడు — మీకు వెయ్యికిచ్చేస్తాడు" అన్నాడు నారాయణరావు.

"అంటే! సెకెండ్‌హ్యాండ్ వాచా!!" కంపరంగా అన్నాడు వెంకటరావు.

"సెకెండుహ్యాండంటే మరీ పాతది కాదులెండి. నా ఫ్రెండు కొని పదిరోజులే అయింది. ఇంతలో వాడికి అర్జెంటుగా డబ్బు అవసరమొచ్చింది. అందుకని అమ్మేస్తున్నాడు నన్నే తీసుకోమన్నాడు. కాని ఇప్పటికిప్పుడు నా దగ్గర అంత డబ్బులేదు. అందుకే ఎవరైనా తీసుకుంటారేమోనని ప్రయత్నిస్తున్నాను" నారాయణరావు, వెంకటరావుని నమ్మించడాని కన్నట్లుగా చిన్న లెక్చరిచ్చాడు.

"వద్దండి. సెకెండుహ్యాండయితే నేను తీసుకోనని మీకు తెలుసు గదా! దయచేసి మరోలా అనుకోకండి" రాసిన ఫైల్ చేత్తో పట్టుకుని ఆఫీసరు క్యాబీనులోకి వెళ్ళిపోయాడు వెంకటరావు.

వెంకటరావు ధోరణి నారాయణరావుకేమీ కొత్త గాదు.


ఆ మధ్యనోసారి ఇద్దరూ కలిసి సినిమా కెళ్ళారు.

టైమయిపోయిందనీ బస్సులో అయితే రూపాయతో పోయేదానికి అయిదురూపాయ లిచ్చి ఆటోలో వెళ్ళారు. తీరా వీళ్ళు వెళ్ళేసరికి అక్కడ హౌసుఫుల్లు అయిపోయింది. తిరిగిరావడం ఇష్టంలేక బ్లాకులో టిక్కెట్లు బేరమాడేడు నారాయణరావు. బ్లాకులో టిక్కెట్లు ససేమిరా తీసుకోడానికి వీల్లేదన్నాడు వెంకటరావు. అదేదో పెద్ద ఆదర్శమనుకున్నాడు నారాయణ


మా ఖాతాదారులకు హృదయపూర్వకమైన దసరా శుభాకాంక్షలు


# Housewives' favourite showroom. For Electrical & Domestic appliances.

**WET GRINDER:**
To grind soaked food grains & masalas for homes, hostels, hotel, canteens & commercial purposes. A unique system for grind. Nice in shape smooth running minimum electricity.




**EXPRESSO COFFEE MACHINE:**
Available in different sizes from 60 cups to 200 cups for commercial use in hotels, canteens, commercial purpose etc., Made with Stainless steel body.






**HOT CASE:**
Keeps your food warm or hot useful for homes hotels, hostels,cafetaria etc. Negligible Power consumption Designed for 230 volts AC. Power consumption on 500 watts/600 watts. Decent in looking.






**POP CORN MACHINE**
cute in shape Pop corn machine is available in different sizes for commercial use in Hotels, Canteen's Theaters, and other commercial purposes etc

**COOKING RANGE:**
Multipurpose gas cooking range for convenience in cooking, grilling & baking etc., available in super flame & GEM. Roomy oven, can accommodate four or five items at a time.




**TEA URN:**
Available in different sizes from 35 cups to 175 cups for hotels, canteens, hostels, cafeterias etc., Made with Stainless steel body it keeps same temperature upto 8 to 10 hours. Decent in shape.






**JUICER**
It is made for commercial use only. It is in a big shape with metalic body. Can run on Electricity you can have fresh juice of any fruit at any time at the Touch of your finger for commercial use etc.



**TROLLY:**
The Answer to your Bed room drawing room & lawn service. Made with stainless body and glass. Richest in look easy for serving a unique boon to your home.

**STAINLESS STEEL CHAFING DISH:**
The answer to your buffet & banqueting problems for homes, hotels and commercial purpose. You can serve any were at any time.



# For Quality Variety Service.

**Steel Palace** ®

NAMPALLY
STATION ROAD
HYDERABAD-1
Phone 52808 46150

**Brightways Enterprises**

LEONAR ADS

# సెకెండ్ హ్యాండ్

రావు. కొని కాదుట బ్లాకులో కొన్న టిక్కెట్లు సెకెండుహ్యాండువట. అందుకని వద్దన్నాడట వెంకటరావు 'బాగానేవుంది వెర్రి' అనుకున్నాడు నారాయణరావు.

మధ్యాహ్నం క్యాంటీన్‌లో నారాయణరావు, వెంకటరావు మరో ఇద్దరు కొలీగ్సు కలిసి టీ తాగుతున్నప్పుడు మళ్లీ వాటి ప్రసక్తి వచ్చింది.

"నాకు సెకెండుహ్యాండు వస్తువులంటే అసహ్యం. ఎవడో వాడిన వస్తువును తిరిగి మనం వాడాలంటే నాకు పరమ కంపరంగా వుంటుంది. అందుకే నే నెప్పుడూ కొత్త వస్తువుల్నే ప్రిఫరు చేస్తాను. దొరికితే కొత్తది కొనుక్కోవడం లేదా వాటి విషయమే మరచిపోవడం. చిన్నప్పటినుంచి నా పద్ధతి అంతే నేను చదువుకునే రోజుల్లో కూడా మా నాన్న సెకెండ్‌హ్యాండు పుస్తకాలు కొంటానంటే నేను ఒప్పుకునేవాడిని కాదు నా కోసం తప్పనిసరిగా మా నాన్న కొత్త పుస్తకాలే కొనేవాడు..."

ఎవరో పిలిచేసరికి సెకెండుహ్యాండ్ వస్తువుల మీద ఇస్తున్న ఉపన్యాసం ఆపి అటు వెళ్లాడు వెంకటరావు.

"మరయితే వీడికి డిగ్రీలో ఫస్టుక్లాసు రాకుండా సెకెండుక్లాసు ఎందుకు వచ్చిందో!" ఎకసెక్కెంగా అన్నాడు గోవిందు.

గోవిందు, వెంకట్రావు ఒకే కాలేజిలో చదువుకున్నారు. ఒకే ఆఫీసులో పని చేస్తున్నారు.

గోవిందు ఎత్తిపొడుపుకి మిగిలిన ఇద్దరూ నవ్వారు.

* * *

చాలా ఆందోళనతో హాస్పిటల్‌లో అడుగు పెట్టాడు వెంకటరావు. అదొక ప్రైవేటు నర్సింగుహోం.

తన భార్య సుగుణకు ప్రసవం కష్టమవుతోందని, అవసరమైతే ఆపరేషను కూడా చెయ్యవలసి వుంటుందని మావగారు ఆఫీసుకి ఫోనుచేసి చెప్పగానే హడావుడిగా హాస్పిటల్‌కి వచ్చాడు వెంకటరావు.

వెంకటరావుకి ఏరుడే పెళ్ళయింది. అతని భార్య సుగుణ కిది తొలి కాన్పు.

నవ్వు ముఖంతో ఎదురయ్యారు వెంకటరావు మావగారు.

"అల్లుడూ శుభవార్త! ఆపరేషను అవసరం లేకుండానే అమ్మాయికి ప్రసవమయిపోయింది. మగబిడ్డ పుట్టాడు" అంటూ తొందర తొందరగా బయటకి వెళ్లిపోయారాయన

వెంకటరావులో ఆనందం ఉప్పెనలా పొంగింది ఆ ఆనందంలో ఏం చెయ్యాలో తోచక డాక్టరు గదిలోకి వెళ్లాడు

డాక్టరు వెంకటరావుని చూడగానే "కంగ్రాచ్యులేషన్సు మిస్టర్ వెంకట్రావ్! మీకు మగ కుర్రవాడు పుట్టాడు" అన్నది.

"థాంక్యూ డాక్టర్! నేను సుగుణని చూడొచ్చా!" చాలా ఆత్రుతగా అడిగాడు వెంకటరావు.

"మరో గంట పోయాక తప్పకుండా చూడొచ్చు. అంత దాకా ఇక్కడ వెయిట్ చెయ్యండి" అంటూ డాక్టరు తన స్టెత్ తీసుకుని బైటికి వెళ్లిపోయింది.

చేసేదిలేక అక్కడ కుర్చీలో కూలబడ్డాడు వెంకటరావు.

ఇంతలో ఆ గదిలోకి సుగుణ ప్రసనానికి ఎటెండైన ఆయా వచ్చింది.

"దండాలండి బాబుగోరూ! మగపిల్లోడు పుట్టినాడు. ఈ తడవైనా నాకు ఘనమైన బవుమానం ఇయ్యాల" అంది సంబరంగా.

"అలాగే ఇస్తాను గాని; నాకు పిల్లలు పుట్టడం ఇదే మొదటిసారి తెలుసా!" అన్నాడు వెంకటరావు ఆయ మాటలు సరిగ్గా అర్థం గాక.

"అదేటి బాబూ! అలాగంతారు! పోయిన సారి సుగుణమ్మగోరు ఆడపిల్లని కననేదా! అప్పుడు తమరు అమెరికాలో వుండారు గందా! మీ మావగోర్ని అడుగుతే అల్లుడు అమెరికాలో వుండాడని సెప్పిండ్రు, బవుమానం అడిగితే ఆడపిల్ల పుడితే బవుమానమేటే, ఆడపిల్లంటేనే కరుసు. ఈసారి మగపిల్లాడుడితే తప్పకుండా ఇత్తాన్నే అండారు. అనుకున్న ప్రకారం మగపిల్లాడు పుట్టినాడు. తమరు కూడా సాయంగా వొచ్చేరు. ఈపాలి నా కెట్టాంటి బవుమతి ఇత్తారో! ఏటో!"

స్టేషను తప్పిపోయిన రేడియో లాగ ఆయా వాగుడు సాగిపోతోంది.

వెంకటరావుకి మాత్రం కళ్లముందు ఆ గదిలో గోడలు, వస్తువులు గిరగిరా తిరగసాగాయి.

# వంటలు



## సూజీ పాక్

కావలసిన వస్తువులు :— సూజీ (రవ్వ) పావుకేజి, సగ్గుబియ్యం 50 గా, పంచదార పావుకేజి, జీడిపప్పు 50 గ్రా, కిస్‌మిస్ 25 గ్రా, డాల్డా 100 గ్రా, యాలకపొడి చిటికెడు, నీరు 3 గ్లాసులు, రోజ్ కలర్ చిటికెడు

తయారు చేయు విధానం :— ముందుగా సగ్గుబియ్యం కడిగి కొంచెం నీరు వేసి, ఉడక బెట్టి వేరుగా ఉంచాలి తరువాత బాణలి పొయ్యిమీద పెట్టి కొంచెం డాల్డా వేసి, జీడిపప్పు వేయించి తీయాలి తరువాత ఆ బాణలిలో నూక వేసి దోరగా వేయించి తీయాలి అప్పుడు ఆ బాణలిలో 3 గ్లాసుల నీరు పోసి, ఆ నీటిలో రంగు వేయాలి. నీరు మరుగుచుండగా పంచదార, సూజి, కిసిమిస్ వేసి కలపాలి, అది కొంచెం గట్టిపడుచుండగా ఉడకబెట్టిన సగ్గుబియ్యం డాల్డా వేసి కలపాలి అది గట్టిపడుతుండగా క్రిందికి దించి, డాల్డా పూసిన పళ్లెములో వేసి సమానముగా సర్ది దానిపై జీడిపప్పు నొక్కాలి చల్లారిన తరువాత ముక్కలు కోసుకోవాలి. వారం రోజులు నిలువ ఉంటుంది.

— పి. మాధవీ ప్రసాద్

## జున్నుతో హల్వా

కావలసిన వస్తువులు :—జున్ను 1 లీటరు, పంచదార 200 గ్రా, కొబ్బరిచిప్ప, ఏలకుల పొడి కొంత, జీడిపప్పు 10, నెయ్యి.

తయారుచేయు విధము :— జున్నును గిన్నెలో తీసుకుని ఆవిరి పట్టుకోవాలి(ఇడ్లీలా) జున్ను చల్లారిన తర్వాత కొబ్బరి తురుము పీటలో తురుము కోవాలి. జీడిపప్పును చిన్న చిన్న ముక్కలుగా వేసుకుని నెయ్యిలో వేసి దోరగా వేయించుకోవాలి. కొబ్బరి తురుము కోవాలి. చక్కెరకు కాస్త నీరు చేర్చి స్టౌపై ఉంచాలి. చక్కెర కరిగి పాకం వచ్చి నప్పుడు తురుముకున్న జున్ను, కొబ్బరికోరు, ఏలకులపొడి, వేయించుకున్న జీడిముక్కలు వేసి బాగా వేయించాలి. 5 నిమిషాల తర్వాత కొద్దిగా చాక్‌లెట్ రంగుకు వచ్చినప్పుడు గిన్నెను క్రిందకు దించుకోవాలి. చల్లారిన తర్వాత తింటే చాలా బాగుంటుంది.

— కె జి. హేమలత

## అరటిపండు పాయసం

కావలసిన వస్తువులు : మాగిన అరటి పండ్లు — ఆరు, చక్కెర — 200 గ్రా., కొబ్బరికాయ — ఒకటి, ముంత ఖర్జూర పండ్లు — 100 గ్రా, నెయ్యి — తగినంత, జీడిపప్పు — 50 గ్రా., ఏలక్కాయల పొడి.

తయారుచేయు విధము : అరటి పండ్లు ఒలిచి సన్నని ముక్కలుగాతరగాలి జీడిపప్పును కూడ సన్నని ముక్కలు చేయాలి ఇపుడు బాణలిలో కొద్దిగా నెయ్యి వేసి అరటిపండ్ల ముక్కలు, ముంత ఖర్జూరం ముక్కలు, జీడిపప్పు ముక్కలు వేసి బాగా వేయించి దించాలి తర్వాత కొబ్బరిని కోరుకుని దానికి తగినంత నీటిని చేర్చి బాగా కలిపి పొయ్యిపై పెట్టాలి. ఏలక్కాయలపొడి వేసి కలపాలి. కాస్త వేడి అయ్యాక వేయించిన పండ్ల మిశ్రమాన్ని వేసి బాగా కలపాలి. కాస్త గట్టిగా అవుతుంది. బాగా కలుపుతూ మరీ గట్టిగా కాకముందే దించేసి గ్లాసుల్లో పోసి ఇవ్వాలి. ఇది రుచిగా వుండటమే కాక బలవర్ధకమైనది.


— గార్ల సరస్వతి

## గసగసాలతో పాయసం

కావలసిన వస్తువులు: గసగసాలు 1 కప్పు, కాచిన పాలు 1 కప్పు, పెసరపప్పు పావుకప్పు, యాలకులు 6, జీడిపప్పు10, కొబ్బరి తురిమి వుంచింది అరకప్పు, చక్కెర లేక బెల్లం ఒకటిన్నర కప్పులు, నెయ్యి 2 టీ స్పూనులు.

చేసేవిధానము : గసగసాలను కళాయిలో పోసి కొంచెం దోరగా వేయించుకోవాలి. తరువాత యాలుకులు వల్చుకొని కొబ్బరి, వేయించుకొన్న గసగసాలు, యాలకులు కలిపి బాగా మెత్తగా రుబ్బుకోవాలి. తరువాత పెసరపప్పును అడుగు మందంగా వుండే గిన్నెలో కొంచెం వేయించుకొని బాగా మెత్తగా వుడికించాలి. ఇప్పుడు బెల్లం తరిగి వుడికిన పప్పులో వేయాలి బాగా కలిపిన తరువాత రుబ్బిన గసగసాలుముద్దను ఇందులో వేసి బాగా కలియబెట్టాలి. ఈ మిశ్రమానికి పాలను చేర్చుకోవాలి. ఇప్పుడు జీడిపప్పును నేతిలో వేయించి ఇందులో కలుపుకోవాలి. ఇంక గసగసాలతో పాయసం తయారయినట్లే. కొంచెం వేడిగా తీసుకుంటే చాలా రుచిగా వుంటుంది.

—పూర్ణా కశ్యప




# హైదరాబాద్ నోట్‌బుక్

తిరుమల రామచంద్ర

## కూచిపూడి ఆర్ట్స్ అకాడెమీ తొలి శిష్యురాలు:

పలువురు కళాభిమానుల కృషితో రాష్ట్ర రాజధానిలో ప్రముఖ నాట్యాచార్యులు శ్రీ వెంపటిచిన సత్యం డైరెక్టర్‌గా కుమారి శోభానాయుడు ప్రిన్సిపాలుగా కూచిపూడి ఆర్ట్స్ అకాడెమి నెలకొన్నది. వీరిద్దరూ కూచిపూడి నాట్యంకోసం జీవితాన్నొడ్డిన వారు. శ్రీ చినసత్యం కూచిపూడి నాట్యంలోనికరుడు గట్టిన పాత పద్ధతులను సంస్కరించి జనరంజకం చేసినందుకు తీవ్ర విమర్శకుకూడ గురయ్యారు. కాని కూచిపూడిసంప్రదాయం నవీన, వివిధ ఇతివృత్తాలను గ్రహించి విస్తరించినప్పుడే నిలబడుతుందనే విషయం, కూచిపూడిఅభిమానులు గ్రహించారు. కుమారి శోభానాయుడు కూచిపూడి నాట్య సౌరభాలను దిగ్దిగంతాలకు వ్యాపింపజేసిన కళామూర్తి. నాట్య సరస్వతి అనుగ్రహం సంపూర్ణంగా పొందిన అదృష్టవంతురాలు. కూచిపూడిపై ఆమెకున్న భక్తిశ్రద్ధలు అద్వితీయాలు. సిరిరామోకాలు అడ్డువారు కలరే? అన్నది సామెత. కాని దానికి అపవాదు శోభానాయుడు. చలనచిత్ర రంగం ఆమెను ఎంత ప్రలోభ పెట్టినా, ఆమె సరకుసేయక, కూచిపూడి కోసమే శ్రీ చినసత్యం మార్గదరకత్వంలో కూచిపూడి ఆర్ట్స్ అకాడెమీ నిర్వహణ బాధ్యతను స్వీకరించింది. ఈ సంస్థలో రెండేళ్లపాటు కూచిపూడిని అభ్యసించి, మెలకువలు గ్రహించి చిరంజీవిని కుమారి ఎ. కమల అక్టోబర్ 7 వ తేదీన రవీంద్రభారతిలో రంగాధిరోహణం చేసింది కుమారి కమల కళాభారతి సంస్థాపకులు శ్రీమతి సామ్రాజ్యం, శ్రీ రామారావుల వద్ద భరత నాట్య శిక్షణ పొంది, 8 వ ఏటనే రంగాధిరోహణచేసింది. అప్పటి నుంచి దక్షిణ భారత సాంస్కృతిక సంఘం శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయాలలో పెక్కుసార్లు భరత నాట్యం ప్రదర్శించింది గడచిన రెండు సంవత్సరాలుగా కూచిపూడి ఆర్ట్స్ అకాడెమీలో శిష్యురాలై 'చండాలిక' నృత్య నాటికలో చండాలిక పాత్రను సమర్థంగా నిర్వహించింది. చక్కని శరీర యష్టి, సొబగుమించిన అంగ విన్యాసాలు, మనోజ్ఞమైన భావ ప్రకటన గల కుమారి కమలకు గొప్ప భవిష్యత్తు వుందని రంగాధిరోహణతో స్పష్టమైంది. కుమారి కమల (సామరాగంలో) మానస సంచరరే, తుళువరాజేంద్ర శబ్దం, రాధాహరి మిహ విదితవిలాసం — అష్టపది, బాల గోపాల తరంగం, భామనే సత్యభామనే, కులుకక నడవరో కొమ్మలార- అన్నమయ్య కీర్తన, మగడొచ్చిపిలచెను క్షేత్రయ్య పదం దశావతారం అభినయించింది. తుళువ నరసరాజుకాలంలో సమ్మెట గురవరాజు అనే సామంతుడు జనాన్ని చాలా బాధలు పెట్టేవాడట. దానిని ప్రజలు రాజుచెవిలో వేయడానికి సాహసించకపోతే, కూచిపూడి భాగవతులు తమ నాట్యం ద్వారా తెలియజేశారని గాధ. అందువల్లనే దానికి తుళువ రాజేంద్ర శబ్దమనే పేరువచ్చిందట. శ్రీమతి కనకదుర్గ కిన్నెర కంఠం ప్రదర్శనం శోభను ఇనుమడింప జేసింది. వాద్య సమ్మేళనం బాగ లేకపోతే ఎంత గొప్ప వారి నాట్యమైనా చప్పి పూరుకుంటుంది. ఈ ప్రదర్శనకు నట్టువంగం— కుమారి శోభారాణి, శ్రీ మహంకాళి మోహన్. పాట—శ్రీమతి కనకదుర్గ. వయొలిన్— శ్రీ ఎస్. ఎస్. రావు. వేణువు—శ్రీ దత్త. మృదంగం— శ్రీ ఆంజనేయశర్మ. వీణ—శ్రీ శ్రీనివాస్. ఘటం— శ్రీ నరసింహం. ప్రదర్శనకు ఆంధ్రప్రదేశ్ ప్రధాన న్యాయమూర్తి శ్రీ కొండా మాధవ రెడ్డి అధ్యక్షత వహించి, కూచిపూడి అకాడెమీ లక్ష్యాలు వివరించి, కుమారి కమలను ఆశీర్వదించారు. అకాడెమీ ప్రిన్సిపాల్ కుమారి శోభానాయుడు తమ అకాడెమీ లక్ష్యాలు వివరిస్తూ, "మద్రాసులో నేను 12 సంవత్సరాలు భక్తురాలుగా వున్నాను. భాగ్యనగరంలో నేను పూజారిని. అకాడెమీలో 100 మంది విద్యార్థు లున్నారు. రెండు నృత్య నాటికలు ప్రదర్శించాము. — చండాలిక, కృష్ణపారిజాతం" అన్నారు. తమ శిష్యురాలు కమలకు గొప్ప భవిష్యత్తు వున్నదని ఆశీర్వదించారు. ముఖ్య అతిథి, రెవెన్యూ మంత్రి శ్రీ జనార్ధన రెడ్డి ప్రసంగిస్తూ, కూచిపూడి అకాడెమీ ఉద్దేశాలు కొనసాగాలని 50 లక్షల మూల నిధి సేకరించి, కళ కొనసాగేట్టు చేయాలని సూచించారు. త్వరలో దీనిశాఖ రాష్ట్రంలో రెండవ పెద్ద పట్టణమైన విశాఖ పట్టణంలో స్థాపిస్తున్నా మన్నారు. శిష్యురాలు గురువును మించిపోవాలని అంటూ ఆయన ఒక పల్లెటూరి కథ చెప్పారు. ఒక తల్లికాకి తనపిల్లకు హితవు చెప్పిందట— బిడ్డా నేను చెట్టు కిందికి వచ్చేవాళ్లపైన గురి తప్పకుండా రెట్ట వేసేదాన్ని. నీవు కూడ ఆ విద్య నేర్చుకోవాలి— అని. పిల్లకాకి మరీ గట్టిది. రెట్ట వేయడంలో తల్లిని మించిపోయింది. అది మొదట చెట్టుకింద వుండే వాళ్లపై ఒక పుల్ల విరిచివేసేది. అదేమి అని వారు నోరు తెరిచి పైకి చూడగానే సరిగ్గా నోట్లో పడేట్టు రెట్ట వేసేదట. కవితారస మాధుర్యం వ్యాఖ్యాతా వేత్తి నాపర:— అని ఆర్యోక్తి. వ్యాఖ్యాత వివిధ విషయాల మర్మాలను సహృదయులకు కదళీపాకంగా చెబుతాడు. దానితో సహృదయుడు కలోన్ముఖుడవుతాడు. మిత్రులు శ్రీ వీరుభట్ల శ్రీ రామశర్మ వ్యాఖ్య ఈ ప్రదర్శనానికి బంగారమలామా, ముత్యాల జల్లు, అమృతపు చిలకరింపు, మణిమయ మకుటం — ఇంకేం చెప్పను! శ్రీ శర్మ ప్రతి అంశం పుట్టుపూర్వాలు మొదట్లో వచన కవితలో చెప్పి చివర సమీక్షాప్రాయంగా రెండు మాటలు పలికి వ్యాఖ్యానించారు. ఆయనవచోవైదగ్ధ్యం, ప్రవచన ధోరణి, ప్రేక్షకులను—వారెంత కఠినపాకంవారైనా— గిలిగింతలు పెట్టి రసాస్వాదప్రవణులను చేస్తుంది. (నాక్కూడాఅనిపించింది— నేనూ కనీసం ఏ జానపద నృత్యమో నేర్చుకొని ప్రదర్శిస్తే శ్రీ రామశర్మ వ్యాఖ్యానిస్తే, ఎంత బాగుండునో! అని) అకాడెమీ కార్యదర్శి శ్రీ చలపతిరావు చివరన ధన్యవాదాలర్పించారు.



లలితమైన భంగిమలో కుమారి కమల


## సబ్–వేలు పెట్టండి !


నగరంలో జనసమ్మర్దం ఎక్కువ కాను కాను రాకపోకలలోను ఒత్తిడి ఎక్కువ కావడం సహజం. జనాకీర్ణమైన ఇంద్రప్రస్థాన్ని కణ్వశిష్యుడు జనాకీర్ణం మన్యే హుతవహ పరీతం గృహమివ (జన సమ్మర్దం వున్న ఈ నగరం నిప్పంటుకొన్న ఇల్లులాగ వుంది) అంటాడు. రాకపోకలలో సమ్మర్దం చూస్తే ఎవరికైనా పిచ్చిపడుతుంది. కార్లు రాక్షసి ట్రక్కులు, దయ్యం బస్సులు, అడ్డదిడ్డంగా నడిచే సైకిళ్లు, మధ్యన దున్నపోతులు, గాడిదలు—

ఇంటు నుంచి అటుకు రోడ్డు దాటడమంటే దిన గండం నూరేళ్ళాయుస్సుగా వుంటుంది. గంటల తరబడి వేచి వుండవలసి వస్తున్నది. పసిపిల్లలు ముసలీముతకా దాటడమంటే సరాసరి పరలోక యాత్రే. కనుక సబ్ వేలు, ఫ్లై ఒవర్లు అవసరం. సిటీ ప్లానర్స్ ఈ విషయం పరిశీలించాలి. హైదరాబాద్‌ను తీర్చి దిద్దదలచిన పెద్దలు ఇటీవల బెంగుళూరు మున్నగు నగరాలను చూచి వచ్చారు. మద్రాసును కూడా చూచి వచ్చి వుంటారు. అక్కడ ఒక్క మవుంట్ రోడ్ (అణ్ణాశాలై) లోనే ఎన్ని సబ్ వేలు వున్నాయో చూచే వుంటారు. హైదరాబాద్‌లోను అలాటి ఫ్లైఒవర్లు అవసరం. ఆబిడ్ సర్కిల్ పెద్దకూడలి. దానిలో సబ్‌వే ఆవసరం. చికట్‌పల్లి— అదే క్రాసురోడ్డు కూడలిలో చార్ మినార్ వద్ద, రవీంద్ర భారతి వద్ద, సెక్రటేరియట్ వద్ద, సుల్తాన్ బజార్ చౌరస్తా వద్ద, కాచిగూడ సర్కిల్ వద్ద, కాచిగూడ చౌరస్తా వద్ద, నారాయణగూడ చౌరస్తా వద్ద సబ్ వేలు అవసరం. నాంపల్లి స్టేషన్ ముందు ఒక ఫ్లై ఒవరు వుంటే అందంగా వుంటుంది. సబ్‌వేలు వున్నా, వాటిలో జనం కాపురం చేయకుండా చూడాలి. సబ్‌వేలు సౌకర్యానికే కాక నగరం అందానికి కూడా దోహదం చేస్తాయి. నగరపాలకులు ఈ విషయాన్ని పరిశీలించాలి.

**ఉపశ్రుతి :**

ఏంసార్ కళలవల్ల సంఘం బాగుపడదని మహానటుడు శ్రీ అక్కినేని అంటున్నారు. విన్నారా? అనడిగారు ఒక నటుడు నన్ను రవీంద్ర భారతిలో. అర్ధ శతాబ్ది అనుభవం పండిన మాటలు మరి— అన్నారు సినీ హెరాల్డ్ ఆంజనేయ శాస్త్రి. కళలు పెద్దగా విప్లవం కలిగించకపోవచ్చుగాని, సమాజాన్ని మంచి మార్పునకు అభిముఖంచేస్తుందని నా నమ్మకం— అన్నారు మిత్రులు శ్రీ మాటూరి వెంకట సుబ్బారావు (మాతృశ్రీ సంస్థ). కళలవల్ల విప్లవాలు, మార్పులు ఏమి వస్తాయో నాకు తెలీదు గాని, నాలో మాత్రం మార్పు వచ్చింది. విక్షేపం వంటి పదెకరాల మాగాణి నాటకాలకు పెట్టాను ఇప్పుడు బుక్కాఫకీరు అయ్యాను—అన్నారు మా మాటలు వింటున్న ఒక మాజీనటుడు రాజారావు



## వనితలకు మనవి

కొత్త రకం వంటలు
స్పష్టంగా రాసి పంపితే
త్వరగా పరిశీలించ వీలవుతుంది. —సం.

## కార్టూన్‌లు పంపేవారికి మనవి

కార్టూన్‌లతోపాటు స్వంత చిరునామాగల స్టాంపులు అతికించిన కవరు పెట్టి సంపాదకుడు, ఆంధ్ర సచిత్రవారపత్రిక, గాంధీనగరం, విజయవాడ—3. అన్న చిరునామాకి టపాలో పంపాలి. వీటి పరిశీలనకు కనీసం 6 నుంచి 8 వారాలు పట్ట వచ్చును. ఈలోగా, నేరుగా కాని, టపాలోగాని వీటిపై ఉత్తరప్రత్యుత్తరాలకు తావు ఉండదు. కార్టూన్‌లు 'టపా' లో పోయినా, దారితప్పిపోయినా సంపాదకునిబాధ్యత వుండదు. ప్రత్యేక సంచికలకు కార్టూన్‌లు పంపేవారు కవరుమీద ఆ సంచిక పేరు ఉదహరించాలి. ఈకార్టూన్‌లకి కూడా పై నిబంధనలు వర్తిస్తాయి.

—సం.



## మంచికి పోతే...!

కలకత్తా శ్యాంపూర్‌కు చెందిన 57 ఏళ్ల శ్రీధం నాగ్ అనే అవివాహిత ఉపాధ్యాయుడు తన విద్యార్థిని 13 ఏళ్ల సీమాఘోష్ మానసికంగా తెలివి లేక, పిచ్చిదానిలా ఉండడంవల్ల ఆమెను తాను మెంటల్‌ఆసుపత్రికి తీసుకు వెళ్లి తీసు కొచ్చేవాడట. సెప్టెంబరు 2వ తేదీన సాయంత్రంఆమెను ఆసుపత్రి నుంచితీసుకొస్తూ ఏదోకొంటూవుండగాఆమె తప్పిపోయిందట. దాంతోఆమెతలిదండ్రులాతని మీద పోలీసు రిపోర్టిస్తేవారాతని అరెస్టుచేసి, చావుదెబ్బలు కొట్టిచంపేశారట. పోలీసుల్నడిగితే ఆ పిచ్చిపిల్ల తలిదండ్రులు చావగొట్టి తమకిచ్చారని చెప్తున్నారట. ఇంతకూఆసీమాఘోష్‌ను దారి తప్పించి, కొందరామెద్వారా తమ కామతృష్ణతీర్చుకుని వదిలివేశారట.

### భర్తపై కేసు పెట్టిన పతివ్రత!


తాను ఉద్యోగంలో రాత్రిషిఫ్టు డ్యూటీకి వెళ్లినప్పుడు తన భార్య మంగోహనితోకులుకుతున్నదని తెలుసుకున్న ఓ భర్త ఓరాత్రితాను డ్యూటీకి వెళ్తూ వెళ్తూ ఓ బోదురు కప్పను పరుపుమీద వదిలి, దానిమీదో దుప్పటికప్పి చక్కాపోయాడట. అతని భార్య ఆమె ప్రియుడు కలసి "ప్రియే! చారుసీ" అని తెగఉద్రేకపడబోయేంతలో క్రిక్‌మనరిచి ఆ కప్ప ఆమె ప్రియుణ్ణివీపు మీద తన్నిందట. మన్మథవిల్లులా వున్న నీ కను బొమ్మలను ముద్దు పెట్టుకోనియ్ అని, అంత పనీ చేయబోతున్నాతనీ అనుకోని సంఘటనతో తానను కున్నపని మరింత గట్టిగాచేశాడుట. దాంతో ఆ ప్రియురాలి కనుబొమ్మపద్ద నాలుగు కుట్లు పడేంతకొరికేశాడట. తనయీ స్థితికి కారణమైన తనను అతి క్రూరంగా భయపెట్ట చూసిన తన భర్తమీదా పతివ్రత కేసు పెట్టిందట. పక్కలో కప్పపడేసి తనను అవమానించాడని ఆమె ప్రియుడు కూడా ఆ భర్త మీదో కేసు పెట్టాడట. ఇది జర్మనీలో జరిగింది—

### ఫలించని పథకం!

కేరళ ఆలెప్పీకి చెందిన తాయ్‌కాడ్ అనే గ్రామంలోని ఓ కాలువలో ఓహ సుందరాంగిన స్నానం చేస్తూంటే అది చూసిన ఓ రసికుడు సరికొత్త పథకం వేసి, ఓ బెస్తవానికి సారాబుడ్డి ఆశపెట్టి అతని చేత వల వేయించి, ఆ వలలో ఆమెను పట్టించి, తెప్పించుకున్నాడట. పథకం ఎంచక్కా అమలు జరిగినా ఫలితం చేజిక్కేలోగా అతనే పోలీసులకు చిక్కాడట.

### నర్సులకి నల్లబట్టలు!

ఆసుపత్రిలో చేరి వయస్సులో ఉన్న మగరోగులో వారిని చూడవచ్చిన అయినవారో, వారు పోయేటప్పుడు నర్సులలో అందమయినవారిని ఏరుకు పోవడం చాలా పరిపాటి. ఇది విదేశాలలోనూ ఉన్నదట. ఇలా నర్సులు లేచిపోకుండావుండడానికి ఏం చెయ్యాలి బాబూ అని ఆలోచించికెనడాకు చెందిన టొరెంట్‌లోని ఓ ఆసుపత్రి అధికారులు తమ నర్సులకు తెల్లబట్టలు కాకుండా, నల్లబట్టలు యూనిఫారంగా యిచ్చారట. తెలుపులో కనిపించినంతందంగా నలుపులో కనుపించరని వారి వూహ. వారిపిచ్చిగాక, ఒంపుసొంపులకు తెలుపు నలుపుల పట్టింపులుంటాయా? ●




Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna.